


ESTD: 1999
www.voodayam.com

# వుదయం




వరంగల్ | 07-07-2026 మంగళవారం | సంపుటి : 11 | సంచిక : 217 | SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY | రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM Telugu DAily
Simultaneously Published from Warangal , Hyderabad, Adilabad, Karimnagar, Khammam & Guntur
Follow us on

## రైతులను అరిగోసలు పెడుతున్నారు

**మీరు వడ్ల బస్తాలు మోసి కష్టపడ్డారు..**
**ఢిల్లీలో మూటల కోసం రేవంత్ కష్టపడుతున్నాడు**
**బీఆర్ఎస్ పార్టీని బద్నాం చేయడమే రేవంత్ రెడ్డి లక్ష్యం**
**ఇవాళ నీళ్లు ఉన్నా.. మన పంటలను ఎండబెడుతున్నాడు**
**మరోవైపు లక్ష క్యూసెక్కుల నీళ్లు వృధాగా పోతున్నయి**
**కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల సుభిక్షమైతది,**
**దయచేసి ఆ పని చెయ్ అంటే చేస్తలేడు**
**రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించినం**
**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్**

మా మీద కోపం రైతుల మీద తీయొద్దు

రైతు ఆకాశం దిక్కు చూస్తున్నడు. కానీ అక్కడికి పోతే లక్ష క్యూసెక్కుల నీళ్లు కిందికి పోతున్నయన్నారు. కేసీఆర్ సార్ కాళేశ్వరం ప్రాజెక్టు ఎందుకు కట్టిండంటే మొత్తం ఎక్కడైనా సరే కరువున్నా.. వర్షం లేకపోయినా గోదావరిలో ఏ పాయింట్ దగ్గర నీళ్లుంటయో ఆ పాయింట్ వెతికి అక్కడ ప్రాజెక్టు కట్టిండు. అక్కడ పోయి చూస్తే లక్ష క్యూసెక్కుల నీళ్లు కిందికి ఉత్తగనే పోతున్నయ్. అందుకే నిన్న అక్కడికి పోయి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినం. అయ్యా ముఖ్యమంత్రి మీకు మా మీద కోపముంటే కేసులు పెట్టుకో, ఏమన్నా చేసుకో.. కానీ మా మీద కోపం రైతుల మీద తీయకు. – కెటిఆర్



**మల్లాపూర్, హైదరాబాద్, జులై 6 (వుదయం ప్రతినిధి) :** మీరు వడ్ల బస్తాలు మోసి కష్టపడ్డారు.. కానీ, ఇవాళ రేవంత్ రెడ్డి కూడా కష్టపడుతున్నాడు. అయితే ఆయన ఏ సంచులు మోస్తున్నాడో నాకంటే మీకే బాగా తెలుసు.. మూటలను రేవంత్ రెడ్డి ఎక్కడికి మోస్తున్నాడో కూడా రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. ఢిల్లీలో ఉన్న పెద్దల కోసం డబ్బుల మూటలు మోసి మోసి తను కష్టపడుతున్నాడు అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ ఎద్దేవా చేశారు.కాళేశ్వరంలో అంతర్భాగమైన కన్నెపల్లి పంప్ హౌస్‌లో రెండు పంపులు మిగతా 2లో

## టూరిజంపై సీఎం ఫోకస్

### దుర్గం చెరువును పూర్తి స్థాయి పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలి

**ఫ్యూచర్ సిటీ పరిధిలోని అటవీ భూముల్లో అంతర్జాతీయ స్థాయిలో పర్యాటక ప్రాంతాలు చేయాలి**
**గుర్రంగూడ ఎకో పార్క్ తరహాలో నగరంలో ఎకో పార్కులుగా తీర్చిదిద్దాలి**
**పురానాపూల్ వంటి వారసత్వ సంపదగా నిలిచిన బ్రిడ్జిలను అభివృద్ధి చేయాలి**
**పనులను వేగవంతం చేయడానికి పర్యాటక శాఖపై సిఎం రేవంత్ రెడ్డి ఉన్నతస్థాయి సమావేశం**
**అవసరమైన ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని అధికారులకు ఆదేశం**





అధికారులతో కలిసి సమీక్ష నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, జులై 6 (వుదయం ప్రతినిధి) :** రాష్ట్రంలో తలపెట్టిన పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టులకు సంబంధించి నిర్దేశించుకున్న పనులను వేగవంతం చేయడానికి పర్యాటక శాఖపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు. హైదరాబాద్ కోర్ అర్బన్ ఏరియా పరిధిలో ఉన్న అటవీ శాఖ భూములను పర్యాటక శాఖతో కలిసి ఎకో టూరిజాన్ని అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు. సీఆర్ హెచ్ఆర్డీలోని బోధి పెవిలియన్‌లో జరిగిన ఈ సమావేశంలో సీఎం సలహాదారు కె. రామకృష్ణా రావు గారు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ గారు, పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్ గారితో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రత్ ఫ్యూచర్ సిటీ పరిధిలోని అటవీ భూముల్లో అంతర్జాతీయ స్థాయిలో పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చెప్పారు. గుర్రంగూడ ఎకో పార్క్ తరహాలో నగరంలో ఎకో పార్కులుగా తీర్చిదిద్దాలని సూచించారు. నగరంలోని పర్యాటక ప్రాంతాలను మరింతగా తీర్చిదిద్దాలని, తారామతి బారాదరి మరింత ఆకర్షణీయంగా అభివృద్ధి చేయాలని చెప్పారు. దుర్గం చెరువును పూర్తి స్థాయి పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని తెలిపారు. మంజీరా, దిల్‌కుషా అతిథి గృహాలను అధునికీకరించాలని ఆదేశించారు. టూరిజం హబ్ డెవలప్మెంట్ పథకం కింద వికారాబాద్‌ను అభివృద్ధి చేయాలని, ప్రధానంగా వికారాబాద్‌లోని శ్రీ వీరభద్రస్వామి దేవాలయాన్ని అభివృద్ధి చేయాలని చెప్పారు. యాదగిరిగుట్ట తరహాలో దేవస్థానానికి పాలక మండలిని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మిగతా 2లో



## శ్రీలంక జైలులో అల్లర్ల ఘటనలో 25కు పెరిగిన మృతులు

**సామర్థ్యానికి మించి కారాగారంలో వేలాది**
**మంది ఖైదీలు ఉండడంతోనే అల్లర్లకు కారణం?**
**జైలులో పరిస్థితిని పర్యవేక్షించడానికి డ్రోన్‌లు,**
**హెలికాప్టర్ మోహరింపు : జైలంతా ఘర్షణ వాతవరణం**

**కొలంబో, జులై 6 :** శ్రీలంకలోని నెగోంబో పట్టణంలోని జైలులో చోటుచేసుకున్న అల్లర్ల ఘటనలో మృతులు 25కు పెరిగారు. మృతుల్లో ఖైదీలతో పాటు నలుగురు గార్డులు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. గాయపడిన మరో 100మంది చికిత్స పొందుతున్నారని అన్నారు. గత ఐదేళ్లలో దేశంలోని జైళ్లలో జరిగిన అత్యంత దారుణమైన అల్లర్లు ఇవేనని పేర్కొన్నారు. జైలులో మాదక ద్రవ్యాల వ్యవహారంలో ఆదివారం సాయంత్రం రెండు గ్రూపుల మధ్య ఘర్షణ జరిగినట్లు తెలిపారు. సామర్థ్యానికి మించి కారాగారంలో వేలాది మంది ఖైదీలు ఉండడం వల్ల ఈ ఘటన మరింత తీవ్రమయ్యిందన్నారు. జైలు అంతటా ఘర్షణల వార్తలు వ్యాపించడంతో.. పక్కనే ఉన్న విభాగంలోని మహిళా ఖైదీలు తమను విడుదల చేయాలని ఆదివారం రాత్రి పైకప్పుపైకి ఎక్కి నిరసన చేపట్టారు. అదే సమయంలో పైకప్పులో కొంత భాగం కూలిపోవడంతో పలువురు గాయాలపాలయ్యారు. వెంటనే వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నామని అధికారులు వెల్లడించారు. జైలులో పరిస్థితిని పర్యవేక్షించడానికి డ్రోన్‌లు, ఓ హెలికాప్టర్‌ను మోహరించామన్నారు. ఘటన గురించి తెలుసుకున్న ఖైదీల బంధువులు సోమవారం తెల్లవారుజామున పెద్ద సంఖ్యలో జైలు వెలుపల గుమిగూడి, తమ వారిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## లైఫ్ సైన్సెస్ ఆవిష్కరణల కేంద్రంగా తెలంగాణ

### మోడల్ మ్యానుఫ్యాక్చరింగ్ జోన్ గా జహీరాబాద్ నిమ్జ్

**పారిశ్రామిక ప్రగతిని చూసి ఓర్వలేకే ప్రతిపక్షాల దుష్ప్రచారం**
**ప్రజలను తప్పుదోవ పట్టించేలా అదే పనిగా మాపై బురద చల్లుతున్నారు**
**దేశంలోనే మొదటి ఇంటిగ్రేటెడ్ ఆంకాలజీ**
**మ్యానుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీ ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు**
**తెలంగాణ నుంచే ఒక కొత్త మాలి క్యూల్ ఆవిష్కృతం కావాలి**
**జోన్ గా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాము**
**కొత్తగా 500 మందికి ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలు కల్పిస్తాం**

**హైదరాబాద్, జులై 6 (వుదయం ప్రతినిధి) :** ఆరోగ్య రంగంలో వేగంగా చోటు చేసుకుంటున్న మార్పులను అవకాశాలుగా అందిపుచ్చుకునేలా... తెలంగాణను ప్రపంచ స్థాయి లైఫ్ సైన్సెస్ ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. పరిశోధన, సాంకేతికత, ఏఐ, అధునాతన తయారీ, నైపుణ్యాభివృద్ధిని సమన్వయం చేస్తూ... భవిష్యత్తులో హెల్త్ కేర్ రంగంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించేలా సమగ్ర ఎకో సిస్టమ్ ను అభివృద్ధి చేస్తున్నామన్నారు. సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం కరకపట్లలోని బయోటెక్ పార్క్ ఫేజ్ – 3 లో రూ.800 కోట్ల పెట్టుబడితో సిరో ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ ఏర్పాటు చేసిన దేశంలోనే మొదటి ఇంటిగ్రేటెడ్ ఆంకాలజీ మ్యానుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీని ఆయన సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ పారిశ్రామిక ప్రగతిలో తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా మార్చేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. జహీరాబాద్ నిమ్జ్ ను మోడల్ మ్యానుఫ్యాక్చరింగ్ జోన్ గా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కార్యాచరణను రూపొందించామన్నారు. రాష్ట్రంలో 'గ్రీన్ ఫార్మా' అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకుని... పర్యావరణహిత పద్ధతుల్లో ఔషధాలను ఉత్పత్తి చేసేలా పరిశ్రమలను ప్రత్యేకంగా ప్రోత్సహిస్తున్నామన్నారు. ప్రపంచవ్యాప్తంగా వాడుకలోకి వచ్చేలా... తెలంగాణ నుంచే ఒక కొత్త మాలి క్యూల్ ఆవిష్కృతం కావాలని ఆకాంక్షించారు. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందన్నారు. తెలంగాణ రైజింగ్–2047, నెక్స్ట్ జనరేషన్ లైఫ్ సైన్సెస్ పాలసీ ద్వారా పరిశోధన నుంచి ఉత్పత్తి వరకు అన్ని దశలను అనుసంధానించేలా మిగతా 2లో



## రాజకీయంగా ఎదిగేందుకు రాముని పేరు

**బీజేపీ నాయకుల అవినీతిని గుర్తించి**
**అయోధ్య ప్రజలే ఆ పార్టీ ఎంపీని ఓడించారు**
**బీజేపీ దేశ ప్రజలందరికి క్షమాపణ చెప్పాలి**
**రాజకీయం వేరు.. భక్తి వేరు**
**బీజేపీపై పొన్నం ప్రభాకర్ ఆగ్రహం**



**సిద్దిపేట, జులై 6 (ఎఎంస్) :** శ్రీరామునికి రామ జన్మభూమిలో రామ మందిరం నిర్మాణానికి ప్రజలు ఎవరి స్థితికి తగ్గట్టు వారు విరాళాలు ఇచ్చారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సోమవారం విలేకరులతో మాట్లాడారు. విరాళాల్లో కోట్ల రూపాయలు అవినీతి జరిగిందని ఆరోపించారు. బీజేపీ నాయకులు.. రాముని పేరుతో, అక్షింతలపై విరాళాలు అడుక్కున్నారని విమర్శించారు. బీజేపీ నాయకుల అవినీతిని గుర్తించి అయోధ్య ప్రజలే ఆ పార్టీ ఎంపీని ఓడించారన్నారు. ఈ విషయంలో బీజేపీ స్పందించి.. దేశ ప్రజలందరికీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాజకీయంగా ఎదగడానికి రాముని పేరును కమలం పార్టీ వాడుకుందని ఆరోపించారు. రాజకీయం వేరు, భక్తి వేరని మంత్రి తెలిపారు. ఈ విషయంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అమిత్ షా, యూపీ ముఖ్యమంత్రిదే బాధ్యత అని అన్నారు. రాముడి హుండీలోని విరాళాలను ఎత్తుకెళ్లడం దేశ ప్రజలకు అవమానకరమన్నారు. భక్తి పేరుతో, రాముని పేరుతో రాజకీయం చేసే వారి రంగును ప్రజలు గుర్తించాలని తెలిపారు. దేవుడి పేరుపై బీజేపీ స్కాం చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు.

## కేటీఆర్‌కు అధికార దాహమే తప్ప.. ప్రజలపై ప్రేమ లేదు

**కేటీఆర్‌కు అధికార దాహమే తప్ప.. ప్రజలపై ప్రేమ లేదు**
**కాళేశ్వరం కట్టింది.. కూలిపోయింది బీఆర్ఎస్ హయాంలోనే**
**కాళేశ్వరం పేరుతో ఇంకా**
**డ్రామాలు : మంత్రి సీతక్క ధ్వజం**
**లక్షన్నర కోట్లను వృథా చేశారు**



2



## కేంద్రం, ఏఎస్ఐకు అలహాబాద్ హైకోర్టు కీలక ఆదేశాలు

**తాజ్ మహల్ ప్రాంగణంలో శివాలయం ఉందని**
**పేర్కొంటూ అలహాబాద్ హైకోర్టులో రిట్ పిటిషన్**
**తాజ్ మహల్ లోపల సర్వే నిర్వహించేందుకు,**
**ఫొటోగ్రఫీకి అనుమతి ఇవ్వాలని కోర్టును కోరిన పిటిషనర్లు**
**ఈ కేసులో సర్వే నిర్వహించాలన్న**
**విజ్ఞప్తిని తోసిపుచ్చిన ఆగ్రా కోర్టు**

2

## రాష్ట్రంలో మావోయిస్టులను పూర్తిగా అదుపు చేశాం

- గంజాయి రవాణా అరికట్టేందుకు కార్యాచరణ: డీజీపీ సీవీ ఆనంద్
- ప్రజలకు ఆటంకం కలగకుండా శాంతి భద్రతలు కాపాడాలి
- ఏఐ టెక్నాలజీతో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి
- మణుగూరులో నూతన పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించిన డిజిపి

**మణుగూరు, జులై 6 (వుదయం ప్రతినిధి) :** రాష్ట్రంలో గంజాయి రవాణాను అరికట్టేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నాం అని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మణుగూరులో నూతన పోలీస్ స్టేషన్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. ప్రతి పోలీస్ అధికారి డ్రగ్స్‌పై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. మిగతా 2లో



## రక్షణ, అంతరిక్షల్లో యువత సత్తా చాటాలి

**ఇది వ్యక్తిగత విజయం మాత్రమే కాదు..**
**యువత సామర్థ్యానికి నిదర్శనం**
**దేశభక్తి యువతను అత్యున్నత శిఖరాలకు తీసుకెళ్తాయి**
**యాదయ్య వంటి యువతే దేశ భవిష్యత్తుకు**
**బలమైన పునాది : మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**హైదరాబాద్, జులై 6 (ఎఎంస్) :** రక్షణ, అంతరిక్ష పరిశోధనలు, అత్యాధునిక శాస్త్ర సాంకేతిక రంగాల్లో తెలంగాణ యువత మరింత ముందుకు రావాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. శ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి యువతలోనే ఉందని, ప్రతిభ, క్రమశిక్షణ, అంకితభావం ఉంటే ప్రపంచ స్థాయి అవకాశాలను కూడా అందిపుచ్చుకోవచ్చని ఆయన ఉద్బోధించారు. మహబూబ్‌నగర్‌కు చెందిన జయప్రకాశ్ నారాయణ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థి, ఎన్‌సీసీ క్యాడెట్ కె. యాదయ్య భారత వాయుసేనకు చెందిన బెంగళూరులోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఏరోస్పేస్ మెడిసిన్ లో నిర్వహించిన ప్రతిష్టాత్మక "సతత శయనాను సంధానం" కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా వేలాది మంది యువతలో అత్యంత కఠినమైన ఎంపిక ప్రక్రియ ద్వారా ఎంపికైన కొద్దిమంది అభ్యర్థుల్లో యాదయ్య ఒకరిగా నిలవడం తెలంగాణకు గర్వకారణమన్నారు. ఇది వ్యక్తిగత విజయం మాత్రమే కాదని, రాష్ట్ర యువత సామర్థ్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. స్త్రీయ పరిశోధనలు, రక్షణ వ్యవస్థ, అంతరిక్ష విజ్ఞానం వంటి వ్యూహాత్మక రంగాల్లో భారతదేశం ప్రపంచ నాయకత్వం వైపు అడుగులు వేస్తున్న ఈ తరుణంలో యువత తమ ప్రతిభను నిరూపించుకునే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు. మిగతా 2లో

# రైతులను అరిగోసలు పెడుతున్నారు

మొదటి పేజీ తరువాయి

స్టార్ట్ చేస్తే... తెలంగాణ మొత్తం సుభిక్షం అవుతుందని మేము చెప్పాము. కానీ రేవంత్ రెడ్డి మాత్రం ఆ పని చేయడం లేదన్నారు. ఎందుకంటే బీఆర్ఎస్ పార్టీని బద్నాం చేయడమే రేవంత్ రెడ్డి లక్ష్యం. ఇక ఈ గొడవ అంతా ఎందుకని... నీళ్లే ఇవ్వకపోతే ఏ గొడవ ఉండదని, ఇవాళ నీళ్లు ఉన్నా.. మన పంటలను ఎండబెడుతున్నాడు, రైతులను అరిగోసలు పెడుతున్నాడని విమర్శించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. నిన్ననే అందుబాటులో ఉన్న గౌరవ శాసనసభ్యులమందరం కూడా కన్నెపల్లి పంప్‌హౌజ్ దగ్గరకి పోయినం. కాళేశ్వరం ప్రాజెక్టు ఎక్కడనైతే మేడిగడ్డ బ్యారేజ్ ఉందో 10 కిలోమీటర్ల ఇవతలి వైపు కన్నెపల్లి పంప్‌హౌస్ ఉన్నది. నిన్న అక్కడికి పోయి చూసినం.. దేశమంతా, రాష్ట్రమంతటానేమో వర్షాల్లేవు. 33 జిల్లాల్లో 26 జిల్లాల్లో వర్షాభావ పరిస్థితులున్నయ్. వర్షం తక్కువ పడ్డది. రైతు ఆకాశం దిక్కు చూస్తున్నడు. కానీ అక్కడికి పోతే లక్ష క్యూసెక్కుల నీళ్లు కిందికి పోతున్నయన్నారు. కేసీఆర్ సార్ కాళేశ్వరం ప్రాజెక్టు ఎందుకు కట్టిండంటే మొత్తం ఎక్కడైనా సరే కరువున్నా.. వర్షం లేకపోయినా గోదావరిలో ఏ పాయింట్ దగ్గర నీళ్లుంటయో ఆ పాయింట్ వెతికి అక్కడ ప్రాజెక్టు కట్టిండు. అక్కడ పోయి చూస్తే లక్ష క్యూసెక్కుల నీళ్లు కిందికి ఉత్తగనే పోతున్నయ్. అందుకే నిన్న అక్కడికి పోయి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినం. అయ్యా ముఖ్యమంత్రి మీకు మా మీద కోపముంటే కేసులు పెట్టుకో, ఏమన్నా చేసుకో.. కానీ మా మీద కోపం రైతుల మీద తీయకు. కన్నెపల్లి పంప్ దగ్గర లక్ష క్యూసెక్కుల నీళ్లు కిందికి పోతున్నయ్. అక్కడ నువ్వు చేయాల్సిందల్లా రెండు పంపులు ఆన్ చేస్తే చాలు. మొత్తం రాష్ట్రమంతా కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల సుభిక్షమైతది. దయచేసి ఆ పని చెయ్ అంటే చేస్తలేడన్నారు. ముఖ్యమంత్రికి తెలుసు.. నీళ్లిచ్చినం అనుకో.. యూరియా ఇయ్యాలి.. మరి యూరియాఇస్తే పంట పండుతది. పంట పండితే మళ్లీ పంటలు కొనాలే. పంటలు కొంటే మద్దతు ధర ఇయ్యాలే. మద్దతు ధర ఇస్తే మళ్లీ బోనస్ ఇయ్యాలి.. ఈ లొల్లంతా ఎందుకు..? నీళ్లు ఇయ్యకపోతే ఏ లొల్లీ లేదన్నట్టు ఇయ్యాళ్ల నీళ్లుండి కూడా పంటలను ఎండపెడుతున్నడని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు క్యామ మల్లేష్, హమాలీ సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. రైతులను తొక్కుతున్నడని కేటీఆర్ ఫైర్ అయ్యారు. హైదరాబాద్‌లోని మల్లాపూర్‌లో జరిగిన 18వ హమాలీ యూనియన్ మహాసభకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

## రాష్ట్రంలో మావోయిస్టులను పూర్తిగా అదుపు చేశాం

మొదటి పేజీ తరువాయి

గంజాయి పెంచే వారిని తీవ్రవాదుల కంటే ఎక్కువగా పరిగణిస్తామని హెచ్చరించారు. ప్రజలకు మంచి సేవలు అందించాలని ఈ సందర్భంగా పోలీసులకు ఆయన సూచించారు. ప్రజలకు ఆటంకం కలగకుండా శాంతి భద్రతలు కాపాడాలని పోలీసులకు తెలంగాణ డీజీపీ స్పష్టం చేశారు. ఏఐ టెక్నాలజీతో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని పోలీసులకు వివరించారు. యువత డ్రగ్స్‌కి అలవాటు కాకుండా ఉండేందుకు కఠినమైన చర్యలు చేపట్టాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో మావోయిస్టులను పూర్తిగా అదుపు చేశామని గుర్తు చేశారు. ప్రస్తుతం కొత్తగా మాదక ద్రవ్యా లు, సైబర్ క్రైమ్స్, రోడ్డు ప్రమాదాలపై దృష్టి సారించాలని పోలీసులకు స్పష్టం చేశారు.

## రక్షణ, అంతరిక్ష రంగాల్లో తెలంగాణ యువత సత్తా చాటాలి

మొదటి పేజీ తరువాయి

ఎన్‌సీసీ ద్వారా అలవడే క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, దేశభక్తి యువతను అత్యున్నత శిఖరాలకు తీసుకెళ్తాయని అన్నారు. యాదయ్యలాంటి యువకులు మరెందరికో స్ఫూర్తిగా నిలుస్తారని, భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ విజయాలు సాధించి తెలంగాణకూ, దేశానికీ మరింత కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జేపీఎన్‌సీఈ చైర్మన్ శ్రీ కె.ఎస్. రవికుమార్, ప్రిన్సిపాల్ డా. పి. కృష్ణమూర్తి, శ్రీ సాయి తేజ, ఈఈఈ విభాగాధిపతి వెంకటేష్, జగదీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి


**జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా**



**మహబూబ్ నగర్ జూలై 6 (వుదయం ప్రతినిధి) :** ప్రజావాణిలో అర్జిదారుల నుండి వచ్చిన దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, స్థానిక సంస్థల అదనపు కలెక్టో మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ తో కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జిదారుల సమస్యలను సావధానంగా విన్నారు. ప్రతి సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని అర్జిదారులకు ఆమె వారికి భరోసా ఇచ్చారు.ఈ ప్రజావాణిలో మున్సిపల్, పంచాయతీరాజ్, జిల్లా సంక్షేమం, వ్యవసాయం, పౌరసరఫరాల శాఖ, భూ సర్వే రికార్డులు, గృహ నిర్మాణం, రోడ్డు రవాణా, పోలీస్, గిరిజన అభివృద్ధి శాఖ, ప్రణాళిక శాఖ, విద్యుత్ శాఖ, విద్య, వైద్య ఆరోగ్యం , అటవీ, గ్రామీణ అభివృద్ధి, తదితర శాఖలకు సంబంధించిన మొత్తం 132 వినతులను అధికారులు స్వీకరించారు.

### ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో సభ్యత్వ నమోదు చేసుకోవాలి

వివిధ శాఖలలో పనిచేస్తున్న జిల్లా అధికారులు, సిబ్బంది ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో సభ్యత్వం నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా పిలుపునిచ్చారు. సోమవారం, ప్రజావాణి అనంతరం నిర్వహించిన జిల్లా అధికారుల సమావేశంలో మాట్లాడుతూ అధికారులందరూ తప్పనిసరిగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ లో లైఫ్ మెంబర్ రూ.1000 చెల్లించి సభ్యత్వం నమోదు చేసుకోవాలని సూచించారు. సభ్యత్వ నమోదు ప్రక్రియను సులభతరం చేసేందుకు జిల్లా కలెక్టరేట్లలో ఒక ప్రత్యేక నమోదు కేంద్రం, అలాగే ఒక కంప్యూటర్ ఆపరేటర్ ను కూడా నియమించినట్టు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది ఈ కేంద్రం ద్వారా సులభంగా సభ్యత్వం పొందవచ్చని పేర్కొన్నారు. సభ్యత్వం కోసం ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫొటో సమర్పిస్తే సరిపోతుందని, నమోదు పూర్తయిన మూడు రోజుల్లోనే డిజిటల్ సభ్యత్వ గుర్తింపు కార్డును అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో సభ్యత్వ సంఖ్యను పెంచడంతో పాటు రెడ్ క్రాస్ నిర్వహిస్తున్న రక్త బ్యాంకులు, పేద విద్యార్థులకు ఉన్నత విద్యా కోసం ఆర్థిక సహాయం వంటి మానవతా సేవా కార్యక్రమాలను మరింత బలోపేతం చేయడం లక్ష్యమని ఆయన వివరించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. ఎల్. బి. హరిప్రియ, భూసేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ రామ్ రెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనీ సాయి శివాని, జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ నటరాజ్, డి.ఆర్.ఓ ఎ .నిర్మల, జడ్.పి.సి.ఈ.ఓ, ఇన్.ఛార్జ్ డి. పి.ఓ, వెంకట రెడ్డి, డి.ఆర్.డి.ఓ నరసింహులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



భారతదేశ దివాంగత ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి పురస్కరించుకొని అరుంధతి సేవ మండలి లో బాబు జగ్జీవన్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు మిద్దె కృష్ణ ఎన్నికల కమిటీ చైర్మన్ ఎద్దుల రవీందర్,వైస్ చైర్మన్ పాలెం వెంకటేష్,సభ్యులు యాదగిరి, జన్ను శ్యామ్, మిట్టకడప లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో సమస్యలు తేల్చండి

## కలెక్టరేట్‌లో మంత్రి జూపల్లి సమీక్ష

**కొల్లాపూర్ పెండింగ్ సమస్యలపై ఫోకస్**

**ఆర్డీఓలు, తహసీల్దార్లతో కలిసి**

**కలెక్టర్, అటవీ అధికారులకు ఆదేశం**



**నాగర్ కర్నూల్, జూలై 6 (వుదయం బ్యూరో):** కొల్లాపూర్ నియోజకవర్గంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మంత్రి జూపల్లి కృష్ణారావు సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్‌కు చేరుకున్నారు. సంబంధిత ఆర్డీఓలు, తహసీల్దార్లను వెంటబెట్టుకొని కలెక్టరేట్‌కు వెళ్లిన మంత్రి, జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, అటవీ శాఖ అధికారులు, ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఇతర సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా ప్రస్తావిస్తూ వాటి పరిష్కారంలో జాప్యానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. శాఖల మధ్య సమన్వయ లోపంతో ప్రజా సమస్యలు పెండింగ్‌లో ఉండకూడదని స్పష్టం చేశారు. రెవెన్యూ, అటవీ శాఖలకు సంబంధించిన సమస్యలపై సమన్వయంతో పనిచేసి, నిబంధనల మేరకు సత్వర పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రాకుండా చూ డాలని, ప్రతి ఫైల్‌ను బాధ్యతతో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.''జిల్లా స్థాయి నుంచి మండల స్థాయి వరకు అధికారులందరూ సమన్వయంతో పనిచేసి కొల్లా పూర్ ప్రజల దీర్ఘకాలిక సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి'' అని మంత్రి పేర్కొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్, అదనపు కలెక్టర్లు దేవసహాయం, అరుణారెడ్డి, జిల్లా అటవీ శాఖ అధికారి, కొల్లాపూర్ ఆర్డీఓ, సంబంధిత మండలాల తహసీల్దార్లు, సర్వే, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చిన్నారుల ప్రాణాలతో చెలగాటం!

**బడి చెంతనే 'విష' వలయం..**


**నిమ్మకు నీరెత్తిన ఆహార భద్రతా విభాగం**

**గ్రామాల్లో యథేచ్ఛగా కాలం**

**చెల్లిన ఆహార పదార్థాల విక్రయాలు**

**ఆహార విషబాధ ముంగిట చిన్నారులు**

**కేటిదొడ్డి మండలం గంగన్‌పల్లిలో కలకలం**



**కేటిదొడ్డి, జూలై 6 (వుదయం బ్యూరో) :** పల్లెల్లో పర్యవేక్షణ లోపాన్ని ఆసరాగా చేసుకుని కొందరు వ్యాపారులు కాసుల కక్కుర్తి కోసం చిన్నారుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. గడువు ముగిసిన (ఎక్స్‌పైరీ) ఆహార పదార్థాలను యథేచ్ఛగా విక్రయిస్తూ పసివాళ్ల పొట్ట గొడుతున్నారు. ఉన్నతాధికారుల తనిఖీలు కరువవ్వడం, అమాయక గ్రామీణ వినియోగదారుల్లో అవగాహన లేకపోవడాన్ని పెట్టుబడిగా మార్చుకుని కాలం చెల్లిన, నాణ్యత లేని ఉత్పత్తులను మార్కెట్లోకి వదులుతున్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల పరిసరాలే లక్ష్యంగా ఈ దందా సాగుతుండటం తీవ్ర ఆందోళన రేకెత్తిస్తోంది. లాభాల వేటలో.. పసిప్రాణాలు బలి! ఇటీవల కేటిదొడ్డి మండలం గంగన్‌పల్లి గ్రామంలోని ఓ కిరాణా దుకాణంలో బహిరంగంగానే కాలం చెల్లిన ఆహార పదార్థాలను విక్రయిస్తున్న వైనం ఒక వినియోగదారుడి చొరవతో వెలుగులోకి వచ్చింది. ఈ దుకాణం ప్రభుత్వ పాఠశాలకు కూతవేటు దూరంలోనే ఉండటం గమనార్హం. ప్రతిరోజూ పాఠశాల విద్యార్థులు ఇక్కడే చిప్స్, బిస్కెట్లు, మసాలా రింగ్స్ వంటి రంగురంగుల ఆకర్షణీయమైన ప్యాకేజ్డ్ ఆహార పదార్థాలను కొనుగోలు చేస్తుంటారు. గడువు ముగిసిన ఇలాంటి విషపూరిత ఉత్పత్తులను తిని పిల్లలు రోగాల బారిన పడుతున్నారని, పెద్ద ప్రమాదం జరిగి ప్రాణాంతక పరిస్థితి తలెత్తక ముందే మేల్కోవాలని తల్లిదండ్రులు గుండెలు బాదుకుంటున్నారు. కాగితాలకే పరిమితమైన నిఘా.. నిద్రాణంలో యంత్రాంగం! గ్రామాల్లో ఇంతటి దారుణం జరుగుతున్నా.. నిరోధించాల్సిన ఫుడ్ సేఫ్టీ (ఆహార భద్రత) విభాగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఫుడ్ సేఫ్టీ అధికారులు, రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ యంత్రాంగం సమన్వయంతో క్రమం తప్పకుండా ఆకస్మిక తనిఖీలు చేపట్టాల్సి ఉన్నా, క్షేత్రస్థాయిలో ఆ దాఖలాలు ఎక్కడా కనిపించడం లేదు. అధికారుల ఈ ఉదాసీనత, మామూళ్ల మత్తు, నిర్లక్ష్య వైఖరే నిబంధనలను బేఖాతరు చేసేలా అక్రమ వ్యాపారులకు లైసెన్స్ ఇచ్చినట్లవుతోందని ప్రజాసంఘాలు మండిపడుతున్నాయి. ఇప్పటికైనా కళ్లు తెరవండి! గ్రామీణ ప్రజల, ముఖ్యంగా చిన్నారుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగం తక్షణమే స్పందించాల్సిన అవసరం ఉంది. ఆకస్మిక దాడులు: జిల్లావ్యాప్తంగా అన్ని గ్రామీణ ప్రాంతాల్లోని కిరాణా షాపులు, బేకర్లపై ఫుడ్ సేఫ్టీ అధికారులు తక్షణమే సుడిగాలి పర్యటనలు చేయాలి. క్రిమినల్ కేసులు: గడువు ముగిసిన నిల్వలను విక్రయించే వ్యాపారులపై కేవలం జరిమానాలతో సరిపెట్టకుండా క్రిమినల్ కేసులు నమోదు చేసి, దుకాణాల లైసెన్సులను రద్దు చేయాలి. పాఠశాలల వద్ద ప్రత్యేక నిఘా: బడుల సమీపంలో ఉండే దుకాణాలపై నిరంతర నిఘా ఉంచేలా స్థానిక పంచాయతీలు, ఉపాధ్యాయ కమిటీలకు ప్రత్యేక బాధ్యతలు అప్పగించాలి. ప్రభు త్వాలు, అధికారులు ఇప్పటికైనా నిద్ర మత్తు వదిలి, క్షేత్రస్థాయిలో తనిఖీలు ముమ్మరం చేసి పసిప్రాణాలను కాపాడాలని పల్లె జనం ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

**అదనపు కలెక్టర్ మధుమోహన్**



**గద్వాల జూలై 6 (వుదయం బ్యూరో) :** కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియను జిల్లాలో సజావుగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) మధు మోహన్ అన్నారు. ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియపై సోమవారం రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ నుంచి సంబంధిత అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో సమీక్షించారు. ఈ సందర్భంగా సీఈవో మాట్లాడుతూ ఎన్యుమరేషన్ పత్రాలను ప్రతి ఇంటికి అందజేయడమే కాక పూరించిన పత్రాల వివరాలను నిర్దేశిత యాప్ లో ఎప్పటికప్పుడు బిఎల్వోలు నమోదు చేసేలా మండలాల అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. పత్రాలను పూరించడంలో ఇబ్బందులు పడుతున్న ఓటర్లకు బిఎల్ఎలు, వాలంటీర్లు సహకరించేలా చూడాలన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఐఆర్ పై ప్రతి బుధవారం సమావేశం నిర్వహించాలన్నారు. గద్వాల ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత జిల్లా అధికారులతో కలిసి వీసీ లో పాల్గొన్న అదనపు కలెక్టర్ మధుమోహన్ మాట్లాడుతూ జిల్లాలో దాదాపుగా ప్రతి ఇంటికి ఎన్యుమరేషన్ పత్రాలను ఇవ్వడం జరిగిందని, వాలంటీర్ల సహకారంతో ఓటర్లు ఆ పత్రాలను ఫిలప్ చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ నిబంధనల ప్రకారం చేయడం జరుగుతుందని తెలిపారు. వీసీ అనంతరం వివిధ మండలాల తహసిల్దార్లతో అదనపు కలెక్టర్ మా డారు. బిఎల్ఓ లకు ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు వచ్చినా సూపర్వైజర్లు, ఏఈఆర్వోలు వాటిని పరిష్కరించాలన్నారు. ఒకే కుటుంబంలోని ఓటర్లందరూ ఒకే పోలింగ్ స్టేషన్లో నమోదయ్యేలా చూడాలన్నారు. ఓటరు జాబితాలో తప్పులు లేకుండా పారదర్శకంగా రూపొందించేందుకు నిర్వహిస్తున్న ఓటరు జాబితా సమగ్ర సవరణను జిల్లాలో పచ్చడ బందీగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులందరూ చిత్తశుద్ధి తో పనిచేయాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టరు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో శ్రీనివాసరావు, ఎన్నికల విభాగం అధికారి మంజుల, వివిధ మండలాల తహసిల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ రియల్ ఎస్టేట్ అప్పీలేట్ ట్రిబ్యునల్ సభ్యుడిగా

# వేముల శ్రీకర్ ప్రమాణ స్వీకారం


**1995 ఐఆర్ఎస్ బ్యాచ్‌కు చెందిన శ్రీకర్**

**26 ఏళ్లపాటు ఆదాయపు పన్ను**

**శాఖలో వివిధ కీలక హోదాల్లో సేవలు**

**దర్యాప్తు రంగాల్లో విశిష్ట సేవలకు కేంద్ర ఆర్థిక**

**మంత్రి నుంచి రెండు ప్రత్యేక పురస్కారాలు**



**హైదరాబాద్, జూన్ 24 (వుదయం ప్రతినిధి) :** తెలంగాణ రియల్ ఎస్టేట్ అప్పీలేట్ ట్రిబ్యునల్ సాంకేతిక, పరిపాలనా సభ్యుడిగా ఐఆర్ఎస్ మాజీ అధికారి వేముల శ్రీకర్‌ను సోమవారం ప్రమాణ స్వీకారం చేశాడు. రియల్ ఎస్టేట్ (రెగ్యులేషన్ అండ్ డెవలప్‌మెంట్) చట్టం–2016 నిబంధనల మేరకు చేపట్టిన ఈ నియామకానికి సంబంధించిన ఉత్తర్వులను మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ శనివారమే జారీ చేసింది. రియల్ ఎస్టేట్ రంగానికి సంబంధించిన అప్పీలు, నియంత్రణ అంశాలు, చట్టపరమైన వివాదాల పరిష్కారంలో ట్రిబ్యునల్ కీలక పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో అనుభవజ్ఞుడైన మాజీ ఐఆర్ఎస్ఉన్నతాధికారిని నియమించడం ప్రాధాన్యత ఏర్పడింది. 1995 ఐఆర్ఎస్ బ్యాచ్‌కు చెందిన శ్రీకర్ సుమారు 26 ఏళ్లపాటు ఆదాయపు పన్ను శాఖలో వివిధ కీలక హోదాల్లో సేవలందించారు. ఇంజినీరింగ్ డిగ్రీ తర్వా త ఎంబీఏ, ఎంఏతో పాటు న్యాయశాస్త్రంలో (ఎల్ఎల్‌బీ) ప్రథమ శ్రేణిలో పట్టా పొందారు. ట్రిబ్యు నల్ కార్యకలాపాల్లో చట్టపరమైన అంశాలకు అధిక ప్రాధాన్యం ఉండటంతో ఆయన న్యాయ విద్య, అప్పి లేట్ వ్యవహారాల్లోని అనుభవం ఉపయోగపడనుంది.పన్ను ఎగవేత కేసుల దర్యాప్తులో విశేష ప్రతిభ కనబరిచిన శ్రీకర్ దేశవ్యాప్తంగా గుర్తింపు పొందారు. ఆదాయ సమీకరణ, దర్యాప్తు రంగాల్లో విశిష్ట సేవలకు గాను కేంద్ర ఆర్థిక మంత్రి నుంచి రెండు ప్రత్యేక పురస్కారాలు అందుకున్నారు. ఆయన పర్యవేక్షించిన కీల క దర్యాప్తు కేసులు ఆదాయపు పన్ను శాఖ ప్రచురించిన 'లెట్ అస్ షేర్' ఉత్తమ విధానాల సంకలనంలో చోటు దక్కించుకున్నాయి. హైదరాబాద్‌లోని ఇన్‌కమ్ ట్యాక్స్ టవర్స్ నిర్మాణం, బంజారాహిల్స్‌లో ఆదాయ పు పన్ను శాఖ నివాస సముదాయాల అభివృద్ధి, తిరుపతిలో అతిథి గృహం ఏర్పాటు, నాగ్‌పూర్‌లో సిబ్బంది నివాస గృహాల నిర్మాణం వంటి పలు మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లో ఆయన కీలక పాత్ర పోషించారు.

# టూరిజం పై సిఎం ఫోకస్

మొదటి పేజీ తరువాయి

క్యూర్ పరిధిలో అర్బన్ ఫారెస్ట్ తరహాలో ఎకో టూరిజం ప్రాజెక్టులను అభివృద్ధి చేయాలని, అందుకోసం ప్రత్యేక అధికారులను నియమించి పనులను ముమ్మరం చేయాలని చెప్పారు. గరంలో పురానాపూల్ వంటి వారసత్వ సంపదగా నిలిచిన బ్రిడ్జిలను అభివృద్ధి చేసి పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దాలని, అందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు. అభివృద్ధి చేసిన తర్వాత అవసరమైతే ట్రాఫిక్‌ను మరో మార్గం నుంచి మళ్లించి పర్యాటకులకు అవకాశం కల్పించాలని సూచించారు. పర్యాటక రంగంలో పెట్టుబడులకు సంబంధించి అధికారులను ఆరా తీసిన ముఖ్యమంత్రి గారు వచ్చే డిసెంబర్‌లో నిర్వహించే గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌పై కసరత్తును ప్రారంభించాలని చెప్పారు. ఈ సమ్మిట్ కోసం వివిధ శాఖల మధ్య సమన్వయం కోసం ఉన్నతస్థాయి కమిటీలను ఏర్పాటు చేయాలని అధికారులకు తెలిపారు.

## కేటీఆర్‌కు అధికార దాహమే తప్ప.. ప్రజలపై ప్రేమ లేదు

**మహబూబాబాద్, జూలై 6 (వుదయం ప్రతినిధి) :** మాజీ మంత్రి కేటీఆర్‌పై మంత్రి సీతక్క తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం పేరుతో ఆయన డ్రామాలు చేస్తున్నారని విమర్శించారు. సోమవారం మహబూబాబాద్‌లో పర్యటించి, పలు కార్యక్రమాల్లో మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. కేటీఆర్‌కు అధికార దాహమే తప్ప.. ప్రజలపై ప్రేమ లేదని విమర్శించారు. పదేళ్లు అధికారంలో ఉండి ఆయన ఏం చేశారని మంత్రి ప్రశ్నించారు. కాళేశ్వరం కట్టింది.. కూలిపోయింది బీఆర్ఎస్ హయాంలోనే అని ప్రస్తావించారు. కాళేశ్వరం పేరుతో లక్షన్నర కోట్లను వృథా చేశారని ఆరోపించారు. మళ్లీ అధికారం కావాలంటున్నారని.. ఆ ప్రాజెక్టులో నీటిని నిల్వచేస్తే పరివాహక గ్రామాలన్నీ కొట్టుకుపోవాలని కేటీఆర్ చూస్తున్నారా..? అని మంత్రి సీతక్క ప్రశ్నించారు.

## కేంద్రం, ఏఎస్ఐకు అలహాబాద్ హైకోర్టు కీలక ఆదేశాలు

**అలహాబాద్, జూలై 6 :** తాజ్ మహల్ వివాదానికి సంబంధించి అలహాబాద్ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. 'తేజో మహాలయ' పిటిషన్‌పై కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని కేంద్ర ప్రభుత్వం, ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా కు నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో నాలుగో ప్రతివాది పంకజ్ కుమార్ వర్మాకు కూడా నోటీసులు పంపింది. తాజ్ మహల్ ప్రాంగణంలో శివాలయం ఉందని పేర్కొంటూ అలహాబాద్ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలైంది. 'అగ్రేశ్వర్ మహాదేవ్ నాగనాథేశ్వర్ తేజో మహాలయ' ఆలయానికి సంబంధించిన అంశంపై హిందూ పక్షం కోర్టును ఆశ్రయించింది. ఈ నేపథ్యంలో తాజ్ మహల్ లోపల సర్వే నిర్వహించేందుకు, ఫొటోగ్రఫీకి అనుమతి ఇవ్వాలని పిటిషనర్లు కోర్టును కోరారు. ఇంతకుముందు ఇదే కేసులో సర్వే నిర్వహించాలన్న విజ్ఞప్తిని ఆగ్రా జిల్లా కోర్టు తిరస్కరించింది. దీంతో ఆ తీర్పును సవాల్ చేస్తూ న్యాయవాది హరి శంకర్ జైన్.. అలహాబాద్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన జస్టిస్ రోహిత్ రంజన్ అగర్వాల్ ధర్మాసనం కేంద్ర ప్రభుత్వం, ఏఎస్ఐ నుంచి వివరణ కోరింది. కేంద్ర ప్రభుత్వం, ఏఎస్ఐ దాఖలు చేసే కౌంటర్ అఫిడవిట్ల ఆధారంగా తాజ్ మహల్‌లో సర్వేకు అనుమతి ఇవ్వాలా? లేదా? అనే అంశంపై అలహాబాద్ హైకోర్టు నిర్ణయం తీసుకోనుంది.

## లైఫ్ సైన్సెస్ ఆవిష్కరణల కేంద్రంగా తెలంగాణ

మొదటి పేజీ తరువాయి

ఒక ప్రత్యేక వ్యవస్థను నిర్మిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా బయోలాజిక్స్, బయోసిమిలర్స్, సెల్ అండ్ జీన్ థెరపీలు, ఏఐ, డిజిటల్ హెల్త్ తదితర అత్యాధునిక రంగాలకు ప్రాధాన్యమిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భారత్ ఫ్యూచర్ సిటీ, హిల్ట్ పాలసీలపై ప్రతిపక్షాలు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు. రెండున్నరేళ్లలో పారిశ్రామికంగా రాష్ట్రం సాధించిన ప్రగతిని చూసి ఓర్వలేకే ప్రజలను తప్పుదోవ పట్టించేలా అదే పనిగా మాపై బురద చల్లుతున్నాయన్నారు. తాజాగా ప్రారంభించిన ఈ ప్లాంట్ లో అత్యాధునిక కంటైన్‌మెంట్ టెక్నాలజీని ఉపయోగించి... క్యాన్సర్ నివారణకు సంబంధించిన ఓరల్ ఆంకాలజీ ఔషధాలు, స్టెరిలైజ్డ్ ఇంజెక్టబుల్స్, లైయోఫిలైజ్డ్ పౌడర్ ఇంజెక్షన్లు, సాఫ్ట్ జెల్ క్యాప్సూల్స్ ను ఉత్పత్తి చేస్తారన్నారు. ఇక్కడ కొత్తగా 500 మందికి ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. రాబోయే రోజుల్లో ఈ సంఖ్య రెట్టింపు అవుతుందన్నారు. దేశీయ ఫార్మా రంగ సామర్థ్యాన్ని పెంచడంతో పాటు గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్‌గా తెలంగాణ స్థానాన్ని ఇది మరింత బలోపేతం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కంపెనీ ప్రతినిధులు డా.గోవింద రెడ్డి, డా.మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పీసీ, పీఎన్‌డీటీ చట్టంపై సమీక్ష



**సంగారెడ్డి, జూలై 6. వుదయం :** గర్భస్థ శిశువు లింగ నిర్ధారణను అరికట్టడంతో పాటు పీసీ, పీఎన్‌డీటీ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడంపై జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వైద్య నిపుణులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లోని స్కానింగ్ కేంద్రాల పనితీరు, పీసీ, పీఎన్‌డీటీ చట్టం అమలు, రికార్డుల నిర్వహణ, గర్భిణులకు అందిస్తున్న వైద్య సేవలు, లింగ నిర్ధారణ నిషేధానికి సంబంధించిన నిబంధనల అమలుపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ, గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ చేయడం లేదా అలాంటి చర్యలను ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. ప్రతి స్కానింగ్ కేంద్రం పీసీ , పీఎన్‌డీటీ చట్టంలోని నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహిళా, శిశు సంరక్షణతో పాటు బాలికల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.

## చుడి బజార్ అరుంధతి సేవ మండలి కేంద్ర కమిటీ అధ్యక్షుడిగా మిద్దె కృష



చుడి బజార్ అరుంధతి సేవ మండలి కేంద్ర కమిటీ అధ్యక్షులుగా రెండవసారి మిద్దె కృష్ణ తన సమీప ప్రత్యర్థి జనార్దన్ పై విజయం సాధించారు. అధ్యక్షులుగా ఎన్నికైన మిద్దె కృష్ణకు నియామక పత్రాన్ని అందజేస్తున్న ఎన్నికల కమిటీ చైర్మన్ ఎద్దుల రవీందర్, వైస్ చైర్మన్ పాలెం వెంకటేష్ తో పాటు కమిటీ సభ్యులు డి యాదగిరి జున్ను శ్యామ్ దేవేందర్ లక్ష్మీనారాయణలు



# గ్రేటర్ హైదరాబాద్



## ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను వేగవంతం చేయాలి




రంగారెడ్డి జిల్లా.

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి, ఐఏఎస్ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (Special Intensive Revision - SIR) కార్యక్రమం పురోగతిపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి, ఐఏఎస్ సోమవారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల నమోదు అధికారులు (EROs), సూపర్వైజర్లు ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ అర్హులైన ప్రతి ఓటరికి ఎన్యూమరేషన్ ఫారాలను సకాలంలో పంపిణీ చేయాలని సూచించారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులను ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేస్తూ, క్షేత్రస్థాయిలో పూర్తి వివరాలను సేకరించి ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి చేవెళ్ల రెవెన్యూ డివిజనల్ అధికారి (RDO) కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ ఇప్పటికే 88.58 శాతం పూర్తయిందని, మిగిలిన పంపిణీని మరింత వేగవంతం చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ప్రాంతాల్లో ప్రత్యేక సహాయ కేంద్రాలు (Help Desks) ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వచ్చే వారం రోజుల్లోనే ఫారాల పంపిణీ, ఫారాల స్వీకరణ, డిజిటైజేషన్ ప్రక్రియలను పూర్తి చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు.ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడంలో అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కందుకూరు ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, జిల్లా ఎన్నికల విభాగం అధికారులు, ఎన్నికల నమోదు అధికారులు (EROs) మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీల సుందరీకరణకు ప్రభుత్వం పెద్దపీట.....

### - ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు..

శంకర్ పల్లి:
జూలై 06(ఉదయం)



మున్సిపాలిటీల సుందరీకరణకు ప్రభుత్వం పెద్దపీట వేయడం జరుగుతుందని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జ్ మంత్రి డి.శ్రీధర్ బాబు పేర్కొన్నారు. సోమవారం శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని బీడీఎల్ చౌరస్తా వద్ద మున్సిపల్ సుందరీకరణలో భాగంగా రూ. 75 లక్షలతో నూతనంగా నిర్మించిన అభివృద్ధి పనులను, రూ. 55 లక్షలతో కొనుగోలు చేసిన సక్షన్ జెట్టింగ్ మిషన్ ను చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమంతో పాటు మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి మున్సిపాలిటీలో సుందరీకరణ కోసం ప్రత్యేక నిధులను కేటాయించడం జరిగిందని తెలిపారు. రైతులకు అందించాల్సిన రైతుబంధు డబ్బులను కూడా వారి ఖాతాలలో జమ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం జరుగుతుందని, ఇప్పటికే ఎంతోమంది పేద ప్రజలు లబ్ధి పొంది తమ తమ ఇళ్లల్లోకి వెళ్లడం జరిగిందని చెప్పారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఎంతో మేలును చేకూరుస్తున్నాయని వివరించారు. గత బిఆర్ఎస్ పాలనలో చేపట్టని ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడం జరుగుతుందని వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్, కమిషనర్ యోగేష్, వైస్ చైర్మన్ శ్వేతా పాండురంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు గోపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చేకూర్త గోవిందమ్మ, వైస్ చైర్మన్ కాశెట్టి చంద్రమోహన్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 112 ఫిర్యాదులు



రంగారెడ్డి జిల్లా.

సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 112 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు ప్రాధాన్యతతో పరిశీలించి, వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా నిరంతరం సమీక్షిస్తూ నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ప్రజావాణిలో రెవెన్యూ శాఖకు 36, ఇతర శాఖలకు 76, మొత్తం 112 దరఖాస్తులు అందాయి.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శారద, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

ప్రగతి నగర్,
జూలై 6,(ఉదయం ప్రతినిధి ),



భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, గొప్ప దేశభక్తులు, మేధావి డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను ప్రగతి నగర్ డివిజన్ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బిజెపి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి బిజెపి నాయకులు, కార్యకర్తలు ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రగతి నగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు నరేంద్ర చౌదరి మాట్లాడుతూ ఒకే దేశంలో రెండు రాజ్యాంగాలు, ఇద్దరు ప్రధానులు, రెండు జెండాలు చెల్లవంటూ కాశ్మీర్ సంపూర్ణ విలీనం కోసం ప్రాణాలర్పించిన అమరజీవి శ్యామా ప్రసాద్ ముఖర్జీ అని, ఆయన కన్న కలలను ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఆర్టికల్ 370 రద్దు ద్వారా నిజం చేసిందని తెలిపారు. దేశ సమగ్రత, అఖండత కోసం ముఖర్జీ చేసిన త్యాగాలు ఆయన ఆశయాలు నేటి యువతకు, ప్రతి బిజెపి కార్యకర్తకు స్ఫూర్తిదాయకమని ఆయన అడుగు జాడల్లో నడుస్తూ దేశ సేవకు, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ మీడియా సెల్ కన్వీనర్ సుమన్ రావు, మందపాటి శ్రీధర్ రెడ్డి, ప్రగతినగర్ డివిజన్ కార్యదర్శి వేణు మాధవ్, శనిగళ్ళ లక్ష్మి, మహిళా మోర్చా అధ్యక్షురాలు మోక్ష శ్రీ రామ్, సోషల్ మీడియా కన్వీనర్ వెంకట్ నల్లమల సీనియర్ నాయకులు సిరికొండ శ్రీనివాస్, రామ్ రెడ్డి, పవన్, రామరాజు, రూపాలి, రాధిక, విమల, ఉమామహేశ్వరి, కార్యవర్గ సభ్యులు శుభధీర్ తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేట్ లో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

బాచుపల్లి,
జులై 6,(ఉదయం ప్రతినిధి )



,కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 273వ డివిజన్ నిజాంపేట్ పరిధిలోని కొలన్ నారాయణ రెడ్డి కాలనీలో సీసీ రోడ్లు పూర్తిగా దెబ్బతినడంతో ఈ సమస్యను కాలనీ వాసులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకురాగా వారు వెంటనే స్పందించి సిఎంసీ కార్పొరేషన్ నిధుల ద్వారా రూ.65 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి మంజూరు చేయించి, వాటి శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.అనంతరం కాలనీలోని పలు రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలను స్వయంగా పరిశీలించారు.

ప్రజలు సూచించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించి అవసరమైన అభివృద్ధి పనులను త్వరలోనే చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, సర్కిల్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు కోట మురళి, బాచుపల్లి అధ్యక్షులు కొలన్ జీవన్ రెడ్డి, మౌళేశ్వర్ రావు, ఇందిరా కడియాల, అసోసియేషన్ సభ్యులు రమణ రెడ్డి, చిర్ర శ్రీనివాస్ రెడ్డి, జె. నాగి రెడ్డి, కొలన్ మాణిక్ రెడ్డి, కొలన్ వెంకట్ రెడ్డి, నాగేశ్వర్ రావు, శ్రీకాంత్ రెడ్డి, సత్యనారాయణ, వర్మ రాజు, మామిడ్ల శ్రీనివాస్, గిరిధార్, సత్య ప్రసాద్, విజయ్, జైపాల్ రెడ్డి, కోటి రెడ్డి, ఉపేందర్, కొలన్ క్రిష్ణ రెడ్డి, కైలాష్, అంజి రెడ్డి, పి.శ్రీనివాస్ రెడ్డి, ప్రసాద్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## పెంపుడు జంతువులకు టీకాలు తప్పనిసరి



### శంకర్‌పల్లి మండల పశు వైద్యాధికారి డాక్టర్ ఎల్ మానస రెడ్డి..

శంకర్ పల్లి:
జూలై 06(ఉదయం)

ఇంటి యజమానులు పెంపుడు జంతువులకు ఎప్పటికప్పుడు టీకాలు తప్పనిసరిగా తీసుకోవాలని శంకర్‌పల్లి మండల పశు వైద్యాధికారి డాక్టర్ ఎల్. మానస రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ప్రపంచ జూనోసిస్ డే సందర్భంగా పశు వైద్యశాల ఆవరణలో 24 కుక్కలకి, ఆరు పిల్లులకు యాంటీ రేబిస్ వ్యాక్సిన్ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. టీకాల కోసం రాలేనివారు మంగళవారం పశు వైద్యశాలకు వచ్చి వ్యాక్సిన్ ఉచితంగా తీసుకోవాల్సిందిగా డాక్టర్ కోరారు. తమ పెంపుడు జంతువుల వల్ల ఈ వ్యాధి మనుషులకు సోకుతుందని చెప్పారు. మున్సిపల్ తో, పాటు అన్ని గ్రామాల్లో టీకాలు తీసుకోవాలని తెలియజేశారు.

## మిరియాల ప్రీతం ఆధ్వర్యంలో ఉచిత గొడుగుల పంపిణీ

శేర్లింగంపల్లి:
జూలై 6(ఉదయం ప్రతినిధి)

శేర్లింగంపల్లి నియోజకవర్గ పలు ప్రాంతాలలో వర్షాకాలన్నీ దృష్టిలో పెట్టుకొని మహిళలకు, వృద్ధులకు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మిరియాల ప్రీతం గొడుగులకు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పిఎసి చైర్మన్ అరిగిపూడి గాంధీ ముఖ్య అతిథిగా విచ్చేసి ఆయన చేతుల మీదగా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిరియాల ప్రీతం చేస్తున్న ఈ మంచి పనిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆయన అన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని చేస్తున్న ఈ సేవా కార్యక్రమాన్ని ఆయన ప్రసశించారు. ఈ సందర్భంగా మిరియాల ప్రీతం మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మరియు అరికెపూడి గాంధీ గారి పిలుపుమేరకు శేర్లింగంపల్లి నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అంతేకాకుండా నియోజకవర్గంలో బడుగు, బలహీన వర్గాలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు తీర్చడానికి నిరంతరం ప్రయత్నిస్తానని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు



మిరియాల రాఘవరావు, రజిని, కవిత, సంగీత, ఆశ, త్రిలోచ తదితరులు పాల్గొన్నారు.

## యువత సాంకేతిక విద్యాతో ఉన్నత లక్ష్యాన్ని సాధించాలి

### : ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్

కుత్బుల్లాపూర్,
జులై 6,(ఉదయం ప్రతినిధి ),

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బహదూర్‌పల్లి లో ఉన్న "కేఎం. పాండు మెమోరియల్ వోకేషనల్ జూనియర్ కళాశాల" వేదికగా ఇంటర్మీడియట్ వోకేషనల్ బోర్డు ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేద మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో స్థాపించబడిన కేఎం. పాండు మెమోరియల్ వోకేషనల్ జూనియర్ కళాశాల ప్రతి సంవత్సరం వందలాది మంది విద్యార్థులకు విద్యను అందిస్తూ జాబ్ మేళాల ద్వారా వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం ఎంతో ప్రశంసనీయమని అన్నారు. ప్రభుత్వ వోకేషనల్ విద్యాభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తున్న జేఈటీఎల్, ఏవీ రావు పవనపుత్ర ఎంటర్‌ప్రైజెస్ తో పాటు ఈ కార్యక్రమానికి సహకరించిన అన్ని సంస్థలు, దాతలను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ జాబ్ మేళా ద్వారా ఉద్యోగాలకు ఎంపికైన యువత పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా తమ నైపుణ్యాలను మరింత మెరుగుపరుచుకుని, ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఇలాంటి కార్యక్రమాలు యువత భవిష్యత్తుకు బలమైన పునాదిని, మనోధైర్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాలో దాదాపు 30 కంపెనీలు పాల్గొని విద్యార్థులకు ఇంటర్వ్యూలను నిర్వహించి అర్హులైన వారిని ఎంపిక చేయడం జరిగింది. అనంతరం ఎం.ఎస్.ఎన్ ల్యాబోరేటరీస్ లో నియామకం అయిన నలుగురు విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఐఈఓ కుషాన్, ఇంటర్మీడియట్ ఒకేషనల్ ఎడ్యుకేషనల్ డిపార్ట్మెంట్ జాయింట్ సెక్రటరీ జోష్నా, ఆర్డిఎస్ఐఈ ఏడి ఉషేంద్ర, కుత్బుల్లాపూర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నాగేంద్ర, మల్కాజ్గిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఉమా, కూకట్పల్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటయ్య, దాతలు బి. సాయి కుమార్, ఏవి.రావు, వెలుగు ట్రస్ట్ ఫౌండర్ నారాయణ రావు, మాజీ కౌన్సిలర్లు ఎలుగారి సత్యనారాయణ, భరత్ కుమార్, మాజీ సర్పంచ్ కొమురయ్య యాదవ్, సగ్గడి పద్మారావు, సగ్గిడి శ్రీనివాస్, నాయి కోటి శ్యామ్, అధ్యాపకులు, వివిధ కంపెనీల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.






**IN THE COURT OF THE HONBLE XXIV ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURT AT: HYDERABAD**
**M.V.O.P.No. 143 OF 2026**

***Between:***
Pallepagu Mahindra **...Plaintiffs**
**AND**
E Madhavi & others **....Respondents**

To,
E. Madhavi W/o not known, Aged: Major, Occ: Owner of the vehicle- Br.No. AP-22-T-5692, R/o.H.No. 1-19, Village: Duggepally, Mandal: Thripuram, District: Nalgonda, Telangana, Pincode: 508207 **.....Respondent No. 1**

Whereas the petitioner herein has instituted MVOP against you for seeking compensation on the account of injuries sustained to the petitioner I.e., namely Pallepagu Mahindra in a road accident. You are hereby summoned to appear before this Hon'ble court, in person or through Advocate duly instructed, on 13-07-2026 at 10:30 A.M., failing which the matter will be heard and decided Ex-parte.

***(BY ORDER OF THE COURT)***
Sd/-
**P.NARASIMHA**
**ADVOCATE**
**#13-68/A/1, Plot NO.68, Road No.6, CMR Colony, Alamasguda, Balapur, Ranga Reddy District Telangana State, Cell: 9849645959**

**IN THE COURT OF THE HONBLE XXIV ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURT AT: HYDERABAD**
**M.V.O.P.No. 282 OF 2026**

***Between:***
G.Immaniyelu **...Plaintiffs**
**AND**
E Madhavi & others **... Respondents.**

To,
E. Madhavi W/o not known, Aged: Major, Occ: Owner of the vehicle- Br.No. AP-22-T-5692, R/o.H.No. 1-19, Village: Duggepally, Mandal: Thripuram, District: Nalgonda, Telangana, Pincode: 508207 **.....Respondent No. 1**

Whereas the petitioner herein has instituted MVOP against you for seeking compensation on the account of injuries sustained to the petitioner I.e., namely G.IMMANIYELU in a road accident. You are hereby summoned to appear before this Hon'ble court, in person or through Advocate duly instructed, on 17-07-2026 at 10:30 A.M., failing which the matter will be heard and decided Ex-parte.

***(BY ORDER OF THE COURT)***
Sd/-
**P.NARASIMHA**
**ADVOCATE**
**#13-68/A/1, Plot NO.68, Road No.6, CMR Colony, Alamasguda, Balapur, Ranga Reddy District Telangana State, Cell No: 9849645959**

**IN THE COURT OF 24 th ADDL.CHIEF JUDGE -CUM- MACT, CITY CIVIL COURTS. At: Chatta Bazar, Hyderabad.**
**MVOP No. 1897 of2025**

***Between:***
Ramesh Gadekadi, **Petitioner/s.**
**AND**
**Sattar Abdul,** & Anothers. **.Respondent/s.**

**To,**
**Sattar Abdul, S/o:Gaffar Abdul, Age:Major,Occ: Business, R/o:2-1-99/98, Bokkalguda, Adilabad-504001**

Take this Notice that the petitioner herein has filed the above M.V.O.P. against you and another respondent by claiming compensation before the above mentioned Court. Hence the above M.V.O.P. is posted for your appearance and counter. If you fail to appear before the above mentioned Court on 14-07-2026 by 10.30 a.m., the matter will be decided in your absence.

***(BY ORDER OF THE COURT)***
Sd/-
**PUTTA THIRUPATHI REDDY (AP/52/1996) MA (Eco), LLM (Con)**
**VOODAYAM Newspaper ADVOCATE**
**Flat No:1, Ravi Residency Apartment, H.No:13-4-48/F/1, Opp:Central Bank of India, left side to Rajadhani Theater, Vikas Nagar, Dilsukh Nagar, Hydrabad (Town & Dist.) Telangana (State), PIN:500060. Phone: 9440687160. Mail id: putta.thirupathireddy@gmail.com**




"తారామతి బారాదరి, దుర్గం చెరువులను పూర్తిస్థాయి పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయాలి. మంజీరా, దిల్‌కుషా గెస్ట్ హౌస్‌లను ఆధునికీకరించాలి, టూరిజం హబ్ డెవలప్‌మెంట్ పథకం కింద వికారాబాద్ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలి. అక్కడ వీరభద్ర స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేయడంతో పాటు యాదగిరిగుట్ట తరహాలో కమిటీ ఏర్పాటు చేయాలి. క్యూర్ పరిధిలోని అటవీశాఖ భూములను ఎకో టూరిజంగా అభివృద్ధి చేయాలి. గుర్రంగూడ ఎకో పార్కు తరహాలో నగరంలో మరిన్ని పార్కులను తీర్చిదిద్దాలి. ఫ్యూచర్ సిటీలోని అటవీ భూములను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయాలి. అర్బన్ ఫారెస్ట్ ప్రాజెక్టుల కోసం ప్రత్యేకాధికారులను నియమించాలి. పురానాపూల్, హెరిటేజ్ బ్రిడ్జిలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దాలి. ట్రాఫిక్‌ను మళ్లించి బ్రిడ్జిపై పర్యాటకుల కోసం ఏర్పాట్లు చేయాలి."

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## వే'మన'పద్యం

అల్పుడెప్పుడు పల్కు నాడంబరముగాను
సజ్జనుండు బల్కు జల్లగాను
కంచుమ్రోగునట్లు కనకంబుమ్రోగునా
విశ్వదాభిరామ వినురవేమ.



# సవాళ్లు - సంక్షోభాలు!

* బీఆర్ఎస్ రెండున్నరేళ్ల ప్రతిపక్ష పాత్రను గమనిస్తే, ఆ పార్టీ శైలిలో ఇంకా అధికార గర్వపు అవశేషాలు కనిపిస్తాయి తప్ప, పూర్తిగా ప్రజల్లో కలిసిపోయే ప్రతిపక్ష వినయం ఇంకా అలవడలేదనే అభిప్రాయం రాజకీయ విశ్లేషకుల్లో వ్యక్తమవుతోంది. రెండున్నరేళ్లు గడిచినా తెలంగాణ రాజకీయాలు ఇప్పుడు కాంగ్రెస్—బీజేపీ మధ్య ద్విధ్రువ పోటీ వైపు మళ్లుతున్నాయి. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ తన ఉనికిని కాపాడుకోవాలంటే.. కేసీఆర్ ఫార్మ్‌హౌస్‌ను వీడి నిరంతరం ప్రజల్లో ఉండేలా పాదయాత్ర లేదా ప్రజా చైతన్య యాత్ర వంటి క్షేత్రస్థాయి కార్యక్రమాలు చేపట్టాలి. కవిత చీలికతో ఏర్పడిన నష్టాన్ని పూడ్చడానికి అంతర్గత ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలి. కేవలం సామాజిక మాధ్యమాలు, విలేకరుల సమావేశాలకు పరిమితం కాకుండా ఉద్యమ కాలం నాటి నిరంతర ప్రజా పోరాటాలను పునరుద్ధరించాలి.



కాలగిరి శ్రీనివాస్ రెడ్డి,
సీనియర్ జర్నలిస్ట్, 9010128884

**2023 డిసెంబర్ నాటి అసెంబ్లీ ఎన్నికల్లో 88 స్థానాల నుంచి 39 స్థానాలకు పడిపోవడం బీఆర్ఎస్‌కు తొలి పెద్ద ఎదురుదెబ్బ. అయితే, అసలు సంక్షోభం 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఓటు బ్యాంకు క్షీణతతో స్పష్టమైంది. ఒక్క పార్లమెంట్ స్థానాన్ని కూడా గెలుచుకోలేకపోవడం, మూడో స్థానానికి పడిపోవడం పార్టీ శ్రేణుల్లో తీవ్ర నిరాశను నింపింది. ఈ పతనానికి తోడు అధికారం కోల్పోయిన కొద్ది నెలల్లోనే బీఆర్ఎస్ కోటలో వలసల పర్వం మొదలైంది, ఇది పార్టీ ప్రతిపక్ష హోదాకే ముప్పుగా పరిణమించింది. ప్రభుత్వ విప్‌లు, మాజీ మంత్రులు సహా డజనుకు పైగా ఎమ్మెల్యేలు, పలువురు ఎమ్మెల్సీలు కాంగ్రెస్‌లో చేరారు. వీటికి తోడు జీహెచ్ఎంసీ మేయర్, పలు మున్సిపల్ చైర్మన్లు, జెడ్పీటీసీలు పార్టీని వీడటంతో క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులు దిక్కుతోచని స్థితిలో పడ్డాయి. పదేళ్ల పాటు కేంద్రీకృత అధికార వ్యవస్థకు అలవాటు పడిన నాయకత్వం, ప్రతిపక్షంలో ఉంటూ అధికార పక్ష ఒత్తిళ్లను తట్టుకోలేక అధికార పార్టీ వైపు మొగ్గు చూపడం ఇందుకు ప్రధాన కారణంగా నిలిచింది.**

తెలంగాణ రాజకీయ యవనికపై దశాబ్ద కాలం పాటు ఎదురులేని శక్తిగా వెలిగిన భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్), 2023 అసెంబ్లీ ఎన్నికల పరాజయం తర్వాత ఒక సరికొత్త, అత్యంత సంక్లిష్టమైన పాత్రలోకి ప్రవేశించింది. స్వరాష్ట్ర ఉద్యమాన్ని నడిపి, పదేళ్ల పాటు అధికార పీఠాన్ని అధిష్టించిన ఒక ప్రాంతీయ పార్టీ... ప్రధాన ప్రతిపక్షంగా మారిన ఈ రెండున్నరేళ్ల కాలం (2023-2026) కేవలం ఒక అధికార మార్పిడి మాత్రమే కాదు; అది ఆ పార్టీ మనుగడకు, విశ్వసనీయతకు ఎదురైన అగ్నిపరీక్ష. ఎన్నికల ఓటములు, అంతర్గత తిరుగుబాట్లు, కుటుంబ చీలికలు, మరియు అధినేత వ్యూహాత్మక మౌనం వంటి భిన్న కోణాలు నేడు రాష్ట్ర రాజకీయాల్లో ప్రధాన చర్చనీయాంశాలుగా మారాయి.

### ఎన్నికల పతనం, సంస్థాగత సంక్షోభం

2023 డిసెంబర్ నాటి అసెంబ్లీ ఎన్నికల్లో 88 స్థానాల నుంచి 39 స్థానాలకు పడిపోవడం బీఆర్ఎస్‌కు తొలి పెద్ద ఎదురుదెబ్బ. అయితే, అసలు సంక్షోభం 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఓటు బ్యాంకు క్షీణతతో స్పష్టమైంది. ఒక్క పార్లమెంట్ స్థానాన్ని కూడా గెలుచుకోలేకపోవడం, మూడో స్థానానికి పడిపోవడం పార్టీ శ్రేణుల్లో తీవ్ర నిరాశను నింపింది. ఈ పతనానికి తోడు అధికారం కోల్పోయిన కొద్ది నెలల్లోనే బీఆర్ఎస్ కోటలో వలసల పర్వం మొదలైంది, ఇది పార్టీ ప్రతిపక్ష హోదాకే ముప్పుగా పరిణమించింది. ప్రభుత్వ విప్‌లు, మాజీ మంత్రులు సహా డజనుకు పైగా ఎమ్మెల్యేలు, పలువురు ఎమ్మెల్సీలు కాంగ్రెస్‌లో చేరారు. వీటికి తోడు జీహెచ్ఎంసీ మేయర్, పలు మున్సిపల్ చైర్మన్లు, జెడ్పీటీసీలు పార్టీని వీడటంతో క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులు దిక్కుతోచని స్థితిలో పడ్డాయి. పదేళ్ల పాటు కేంద్రీకృత అధికార వ్యవస్థకు అలవాటు పడిన నాయకత్వం, ప్రతిపక్షంలో ఉంటూ అధికార పక్ష ఒత్తిళ్లను తట్టుకోలేక అధికార పార్టీ వైపు మొగ్గు చూపడం ఇందుకు ప్రధాన కారణంగా నిలిచింది.

### కేసీఆర్ వ్యూహాత్మక మౌనం: ఫార్మ్‌హౌస్ రాజకీయమా? క్షేత్రస్థాయికి దూరమా?

బీఆర్ఎస్ ప్రతిపక్ష పాత్రను అంచనా వేసేటప్పుడు అత్యంత చర్చనీయాంశమైన అంశం.. పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల మధ్యకు పెద్దగా రాకపోవడం. ప్రతిపక్ష నేతగా ఉండి కూడా ఆయన ఎక్కువ కాలం తన ఎర్రవెల్లి ఫార్మ్‌హౌస్‌కే పరిమితం కావడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఇందుకు ప్రధానంగా మూడు కారణాలు కనిపిస్తున్నాయి. మొదటిది, ఆరోగ్య రీత్యా పరిమితులు. ఎన్నికల ఫలితాలు వచ్చిన వెంటనే కేసీఆర్ ప్రమాదవశాత్తు కింద పడిపోవడం, హిప్ మార్పిడి శస్త్రచికిత్స జరగడం వల్ల ఆయన శారీరకంగా చాలా కాలం



విశ్రాంతి తీసుకోవాల్సి వచ్చింది. ఇది పార్టీ కార్యకలాపాలపై తీవ్ర ప్రభావం చూపింది. రెండోది, వ్యూహాత్మక మౌనం. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చిన ప్రారంభ అవకాశ కాలం ముగిసే వరకు వేచి చూడాలనేది కేసీఆర్ వ్యూహంగా కనిపించింది. తొందరపడి విమర్శిస్తే ప్రజల్లో ప్రతికూల అభిప్రాయం ఏర్పడుతుందని, ప్రభుత్వం తన హామీల అమలులో విఫలమైన తర్వాతే ప్రజల ముందుకు వెళ్లాలని ఆయన భావించినట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మూడోది, తదుపరి తరం ప్రోత్సాహంలో భాగంగా కేటీఆర్, హరీష్ రావులకు పూర్తి బాధ్యతలు అప్పగించడం. అయితే, ఈ ఫార్మ్‌హౌస్ పరిమితి పార్టీపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపింది. ఒక శ్రేణుల ఆధారిత ప్రాంతీయ పార్టీకి సుదీర్ఘకాలం అధినేత అందుబాటులో లేకపోవడం పెద్ద నష్టాన్ని చేకూర్చింది. "కేసీఆర్ తెలంగాణను వదిలేశారు", "ఆయనకు అధికారమే ముఖ్యం" అనే కాంగ్రెస్, బీజేపీల ప్రచారాన్ని బీఆర్ఎస్ సమర్థంగా తిప్పికొట్టలేకపోయింది. ప్రజా సమస్యలపై పోరాటంలో సైన్యాధ్యక్షుడు లేని సైన్యంలా బీఆర్ఎస్ చాలా సందర్భాల్లో కనిపించింది.

### కవిత చీలిక: కుటుంబ పాలన ఆరోపణలకు పరాకాష్ట

బీఆర్ఎస్ చరిత్రలోనే 2025-2026 కాలం అత్యంత విషాదకరమైన అంతర్గత సంక్షోభాన్ని చూసింది. లిక్కర్ స్కామ్ వివాదాలు, జైలు జీవితం తర్వాత బయటకు వచ్చిన కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవితను, పార్టీ వ్యతిరేక కార్యకలాపాల నెపంతో 2025 సెప్టెంబర్‌లో సస్పెండ్ చేయడం సంచలనం సృష్టించింది. తదనంతరం ఆమె 2026 ఏప్రిల్‌లో తెలంగాణ రాష్ట్ర సేన అనే పాత పేరును తలపించేలా కొత్త పార్టీని స్థాపించడం బీఆర్ఎస్‌ను నైతికంగా దెబ్బతీసింది. కవిత తిరుగుబాటు తీవ్ర రాజకీయ పరిణామాలకు దారితీసింది. కుటుంబంలో ఆధిపత్య పోరు నడుస్తోందని, కేటీఆర్, హరీష్ రావులకే పార్టీలో ప్రాధానం ఇస్తున్నారని, కష్టకాలంలో తనను ఒంటరిగా చేశారనే భావన కవిత విమర్శల్లో స్పష్టమైంది. "పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం చచ్చిపోయింది" అని ఆమె చేసిన ఆరోపణ బీఆర్ఎస్ ప్రధాన బలహీనతను వెలుగులోకి తెచ్చింది. కవిత స్థాపించిన కొత్త పార్టీ బీఆర్ఎస్ సంప్రదాయ సామాజిక వర్గాలు, మహిళా ఓటర్లలో కొంత ప్రభావం చూపే అవకాశం ఉండటంతో, ఇది చివరకు ఓట్లను చీల్చి కాంగ్రెస్ లేదా బీజేపీలకు రాజకీయంగా లాభం చేకూర్చే ప్రమాదం పొంచివుంది.

### ప్రతిపక్షంగా అసెంబ్లీ, వీధుల పోరాటం

అగ్ర నాయకత్వంలో లోపాలు ఉన్నప్పటికీ, కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావులు అసెంబ్లీ లోపలా, వెలుపలా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయడంలో అత్యంత దూకుడైన పాత్ర పోషించారు. రూ. 2,000 కోట్ల గురుకుల స్కామ్ అంశాన్ని లేవనెత్తి, గురుకుల పాఠశాలల్లో నిత్యావసరాల కొనుగోళ్లు, నాణ్యత లేని ఆహారం వల్ల విద్యార్థుల మరణాలపై బీఆర్ఎస్ తీవ్రంగా పోరాడింది. ప్రభుత్వ అవినీతిని ఎండగడుతూ కేటీఆర్ విలేకరుల సమావేశాలు, నిరసన కార్యక్రమాలు చేపట్టారు. రైతు సమస్యలు, ఎరువుల కొరతపై స్పందిస్తూ... కాంగ్రెస్ హామీ ఇచ్చిన రూ. 2 లక్షల రుణమాఫీ పూర్తిగా అమలు కాలేదని, రైతుభరోసా నిలిచిపోయిందని ఆరోపిస్తూ ఖాళీ ఎరువుల సంచులతో బీఆర్ఎస్ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు చేపట్టాయి. అలాగే మూసి నది ప్రక్షాళన పేరుతో పేదల ఇళ్లను కూల్చివేయడాన్ని హరీష్ రావు క్షేత్రస్థాయికి వెళ్లి అడ్డుకున్నారు. బాధితులకు అండగా నిలవడం ద్వారా పార్టీకి కొంత ప్రజాదరణ తిరిగి వచ్చింది. రాజకీయ వ్యూహాల పరంగా చూస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలు అమలు కాలేదని బీఆర్ఎస్ అభియోగ పత్రాలు, నిరసనలు చేస్తుంటే, కాంగ్రెస్ మాత్రం పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఏర్పడిన సమస్యలను తాము పరిష్కరిస్తున్నామని సమర్థించుకుంటోంది. రాష్ట్ర రుణాలపై శ్వేతపత్రాలు విడుదల చేసి అసెంబ్లీలో ప్రత్యేక చర్చకు బీఆర్ఎస్ డిమాండ్ చేయగా, కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం, ఇతర ప్రాజెక్టుల్లో బీఆర్ఎస్ అవినీతిపై విచారణలతో ఎదురుదాడి చేస్తోంది. ఇక వలసల అంశంలో స్పీకర్ పక్షపాత వైఖరిపై బీఆర్ఎస్ న్యాయస్థానాన్ని ఆశ్రయించగా, గతంలో బీఆర్ఎస్ హయాంలో చేసిన ఫిరాయింపులను కాంగ్రెస్ గుర్తుచేస్తూ డిఫెన్స్‌లోకి నెట్టే ప్రయత్నం చేస్తోంది.

### సవాళ్లు, లోపాలు: నిర్మాణాత్మకత ఎక్కడ?

బీఆర్ఎస్ ప్రతిపక్ష పాత్రలో ప్రధాన లోపం అది కేవలం ప్రతిఘటన వరకే పరిమితమవుతోందే తప్ప, నిర్మాణాత్మక ప్రత్యామ్నాయంగా పూర్తిస్థాయిలో కనిపించడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. పార్టీ ప్రస్తుతం తీవ్ర విశ్వసనీయత సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. కాంగ్రెస్ వైఫల్యాలను బీఆర్ఎస్ ఎత్తిచూపుతున్నప్పుడు, ప్రజలు వెంటనే బీఆర్ఎస్ పదేళ్ల పాలనలోని లోపాలను (ధరణి సమస్యలు, నిరుద్యోగ నిరసనలు, కాళేశ్వరం పిల్లర్ల కుంగుబాటు) గుర్తుచేసుకుంటున్నారు. గత పాలనపై ఉన్న విమర్శలు ప్రస్తుత పోరాటాల విశ్వసనీయతను తగ్గిస్తున్నాయి.

దీనికి తోడు జాతీయ విస్తరణ ప్రభావం కూడా పార్టీని దెబ్బతీసింది. తెలంగాణ సెంటిమెంట్‌ను వదిలి 'భారత్ రాష్ట్ర సమితి'గా మారడం వ్యూహాత్మకంగా తప్పిదమని పార్టీ శ్రేణుల్లోనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. జాతీయ స్థాయిలో ఆశించిన ప్రభావం చూపలేక, రాష్ట్రంలోనూ పూర్వపు రాజకీయ ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

### 2028 వైపు బీఆర్ఎస్ ప్రయాణం

బీఆర్ఎస్ రెండున్నరేళ్ల ప్రతిపక్ష పాత్రను గమనిస్తే, ఆ పార్టీ శైలిలో ఇంకా అధికార గర్వపు అవశేషాలు కనిపిస్తాయి తప్ప, పూర్తిగా ప్రజల్లో కలిసిపోయే ప్రతిపక్ష వినయం ఇంకా అలవడలేదనే అభిప్రాయం రాజకీయ విశ్లేషకుల్లో వ్యక్తమవుతోంది. రెండున్నరేళ్లు గడిచినా తెలంగాణ రాజకీయాలు ఇప్పుడు కాంగ్రెస్—బీజేపీ మధ్య ద్విధ్రువ పోటీ వైపు మళ్లుతున్నాయి. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ తన ఉనికిని కాపాడుకోవాలంటే.. కేసీఆర్ ఫార్మ్‌హౌస్‌ను వీడి నిరంతరం ప్రజల్లో ఉండేలా పాదయాత్ర లేదా ప్రజా చైతన్య యాత్ర వంటి క్షేత్రస్థాయి కార్యక్రమాలు చేపట్టాలి. కవిత చీలికతో ఏర్పడిన నష్టాన్ని పూడ్చడానికి అంతర్గత ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలి. కేవలం సామాజిక మాధ్యమాలు, విలేకరుల సమావేశాలకు పరిమితం కాకుండా ఉద్యమ కాలం నాటి నిరంతర ప్రజా పోరాటాలను పునరుద్ధరించాలి. ప్రజాస్వామ్యంలో బలమైన ప్రతిపక్షం ఎంత అవసరమో, ఆ ప్రతిపక్షానికి ప్రజామోదం కూడా అంతే ముఖ్యం. బీఆర్ఎస్ కేవలం అధికార పక్ష వైఫల్యాలపై ఆధారపడకుండా, తాము మారామని ప్రజల్లో నిజాయితీతో కూడిన విశ్వాసం కలిగించగలిగితేనే 2028లో తిరిగి పుంజుకునే అవకాశం ఉంటుంది.


## పిడికిలి

నీ కన్నులు అగరవత్తులు కాదు
సువాసన జల్లి
సుమధుర గీతాలు వినిపించి
మత్తెక్కించె మల్లెల వల విసరడానికి...

నీ కన్నులు కాకర వత్తులు కాదు
కాలుతూ....
వెలుగు వర్షాన్ని కురిపించడానికి
క్షణికానందగీతాలు ఇస్తారాకులో
వడ్డించటానికి....


నీ కన్నులు చేతన నిశ్శబ్ద కెరటాలు...
పదినెక్కిన ప్రశ్నాస్త్రాలు..
రుధిర కెరటాలు..,
గాయాన్ని గొంతులోనే దాచిన
భీంకార శబ్దాలు....
నెత్తుటి గోళాలు..,
తిరుగుబాటు నేర్పించిన
తిరస్కార బాణాలు.,..
పురి విప్పిన
చెమట చుక్కలు....
నిజంగా చెప్పాలంటే
నీ కన్నులు
అభ్యుదయ సముద్రాలు...
పుష్పించిన
మందార జ్వాలా జ్వాలలు...
పిరికితనాన్ని మూట కట్టి
శూన్యంలోకి విసిరిన
పిడికిలి లాంటి పిడుగులు
పిడుగు లాంటి పిడికిళ్ళు.

సాదె. సురేష్
9441692519



## రచనలు పంపండి

వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాలను, సంపాదక లేఖలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.
voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020




# మూసీ ప్రక్షాళన.. పునర్జీవం

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఏడాది కాలంగా మూసి నది పునరుజ్జీవనాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యాల్లో ఒకటిగా పేర్కొన్నారు. మూసిని కేవలం మురుగు కాలువగా కాకుండా, ప్రపంచ స్థాయి నదీ తీర అభివృద్ధి నమూనాగా తీర్చిదిద్దాలనే సంకల్పాన్ని ఆయన అనేక బహిరంగ సభలు, మీడియా సమావేశాలు, శాసనసభ ప్రసంగాల్లో పునరుద్ఘాటించారు. "మూసి ప్రక్షాళనను ఎట్టి పరిస్థితుల్లోనూ ఆపం. అభివృద్ధికి అడ్డొచ్చే వారిని ప్రజలే ప్రశ్నిస్తారు" అని ఆయన పలుమార్లు వ్యాఖ్యానించారు. ఈ ప్రకటనలు రాజకీయంగానే కాకుండా, పరిపాలనా వర్గాల్లో కూడా చర్చనీయాంశమయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ప్రాథమిక ప్రణాళిక ప్రకారం మూసి నదిలోకి చేరుతున్న మురుగునీటిని పూర్తిగా శుద్ధి చేసి, కొత్త ఎస్‌టీపీలు (సేవజ్ ట్రీట్మెంట్ ప్లాంట్స్) ఏర్పాటు చేయడం, నది ఒడ్డున గ్రీన్ బెల్టులు, వాకింగ్ ట్రాక్‌లు, సైక్లింగ్ ట్రాక్‌లు, వినోద కేంద్రాలు, సాంస్కృతిక వేదికలు అభివృద్ధి చేయడం వంటి అంశాలు ప్రతిపాదనలో ఉన్నాయి. ఈ భారీ ప్రాజెక్టుకు వేల కోట్ల రూపాయల వ్యయం అవసరమవుతుందని రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేస్తోంది. అందుకే కేంద్ర ప్రభుత్వ సహకారం, ఆర్థిక సంస్థల రుణాలు, అవసరమైతే అంతర్జాతీయ సంస్థల సహకారాన్ని కూడా కోరే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. అయితే ఈ ప్రాజెక్టు అమలు అంత సులభం కాదని నిపుణులు చెబుతున్నారు. నది పరీవాహక ప్రాంతాల్లో ఆక్రమణలు, భూసేకరణ, పునరావాసం, పర్యావరణ అనుమతులు, భారీ నిధుల సమీకరణ వంటి అనేక సవాళ్లు ముందున్నాయి. మరోవైపు

*కేంద్రం నుంచి ఆశించిన స్థాయిలో నిధులు లభిస్తాయా? ప్రభుత్వం ప్రకటించిన లక్ష్యాలు ఎప్పుడు కార్యరూపం దాల్చుతాయి? అనే ప్రశ్నలకు రానున్న నెలల్లో సమాధానం దొరికే అవకాశం ఉంది. మూసి నది పునరుజ్జీవన ప్రాజెక్టు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అత్యంత భారీ పట్టణాభివృద్ధి కార్యక్రమాల్లో ఒకటిగా పరిగణించబడుతోంది. మురుగునీటి శుద్ధి కేంద్రాల నిర్మాణం, నది లోతు పెంపు, వరద నియంత్రణ, నది తీరాల అభివృద్ధి, గ్రీన్ కారిడార్లు, రహదారులు, వాకింగ్ ట్రాక్‌లు, పర్యాటక వసతులు, పునరావాస కార్యక్రమాలు వంటి అనేక పనులు ఇందులో భాగంగా ఉన్నాయి. అందువల్ల దీనికి భారీ స్థాయిలో నిధులు అవసరమవుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు.*

పర్యావరణ నిపుణులు మాత్రం శాస్త్రీయ విధానాలతో ముందుకు వెళితే మూసి నదిని తిరిగి జీవంతో నింపడం సాధ్యమేనని అభిప్రాయపడుతున్నారు. పారదర్శకత, ప్రజల భాగస్వామ్యం, నిరంతర పర్యవేక్షణ ఉంటే ఈ ప్రాజెక్టు హైదరాబాద్ రూపురేఖలను మార్చగలదని వారు విశ్లేషిస్తున్నారు. తెలంగాణ రాజకీయాల్లో గత ఏడాది కాలంగా ఎక్కువగా చర్చకు వచ్చిన అంశాల్లో మూసి నది ప్రక్షాళన ఒకటి. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసి పునరుజ్జీవనాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంగా పేర్కొంటూ వస్తున్నారు. మురుగునీటి కాలువగా మారిన మూసిని శుభ్రపరచి, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆయన అనేక సందర్భాల్లో ప్రకటించారు. "మూసి ప్రక్షాళన నా ప్రభుత్వ లక్ష్యం. ఎంతటి అడ్డంకులు వచ్చినా వెనక్కి తగ్గేది లేదు" అని ముఖ్యమంత్రి పలు బహిరంగ సభలు, మీడియా సమావేశాలు, అధికారిక కార్యక్రమాల్లో స్పష్టం చేశారు. హైదరాబాద్ అభివృద్ధికి మూసి పునరుజ్జీవనం కీలకమని, ప్రపంచ నగరాలతో పోటీ పడాలంటే నదీ తీరాల అభివృద్ధి తప్పనిసరి అని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం రూపొందించిన ప్రాథమిక ప్రణాళికలో మూసిలోకి చేరుతున్న మురుగునీటిని పూర్తిగా అడ్డుకోవడం, శుద్ధి కేంద్రాల సామర్థ్యాన్ని పెంచడం, నది ఒడ్డున గ్రీన్ కారిడార్లు, వాకింగ్ ట్రాక్‌లు, వినోద కేంద్రాలు, పర్యాటక ప్రదేశాలు, ప్రజలకు విశ్రాంతి కల్పించే పార్కులు ఏర్పాటు చేయడం వంటి అంశాలు ఉన్నాయి. దీనిని హైదరాబాద్ నగర భవిష్యత్ అభివృద్ధికి కీలక ప్రాజెక్టుగా ప్రభుత్వం వివరిస్తోంది. అయితే ఈ ప్రాజెక్టు అమలుకు భారీ నిధులు, భూసేకరణ, ఆక్రమణల తొలగింపు, పర్యావరణ పరిరక్షణ వంటి అనేక సవాళ్లు ఉన్నాయని నిపుణులు సూచిస్తున్నారు. ప్రభుత్వం ప్రకటించిన లక్ష్యాలు ఎంత వేగంగా కార్యరూపం దాల్చుతాయన్నది ఇప్పుడు ప్రజల్లో ఆసక్తికర చర్చగా మారింది. మూసి నది ప్రక్షాళనను తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుగా ప్రకటించిన నేపథ్యంలో, దానికి అవసరమైన భారీ ఆర్థిక వనరుల సమీకరణపై దృష్టి సారించింది. వేల కోట్ల రూపాయల వ్యయం అంచనా వేస్తున్న ఈ ప్రాజెక్టుకు రాష్ట్ర నిధులు మాత్రమే సరిపోవని భావిస్తున్న ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వ సహకారం, ఆర్థిక సంస్థల మద్దతు కోసం ప్రయత్నాలు ప్రారంభించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలుమార్లు మాట్లాడుతూ, "హైదరాబాద్ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని మూసి నదిని శుభ్రపరచడం తప్పనిసరి. ఇది ఒక్క ప్రభుత్వ ప్రాజెక్టు కాదు... భావితరాలకు అందించే ఆస్తి" అని పేర్కొన్నారు. అభివృద్ధి పనులకు రాజకీయాలకు అతీతంగా అందరూ సహకరించాలని కూడా ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంలోని పట్టణాభివృద్ధి, జలవనరులు, పర్యావరణ శాఖల సహకారాన్ని కోరుతున్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. అంతేకాకుండా, మౌలిక వసతుల అభివృద్ధికి రుణాలు అందించే జాతీయ, అంతర్జాతీయ ఆర్థిక సంస్థల సహకారం పొందే అవకాశాలపైనా ప్రభుత్వం దృష్టి పెట్టింది. అయితే, నిధులు సమీకరించడం మాత్రమే కాకుండా వాటి వినియోగంలో పారదర్శకత, పనుల వేగం, పర్యావరణ పరిరక్షణ, ప్రజల పునరావాసం వంటి అంశాలు కూడా కీలకంగా మారనున్నాయి. నది పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజల ప్రయోజనాలను కాపాడుతూ అభివృద్ధి చేపట్టాలనే అభిప్రాయాన్ని పర్యావరణ నిపుణులు వ్యక్తం చేస్తున్నారు. రాజకీయంగా కూడా మూసి ప్రక్షాళన చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వం దీనిని అభివృద్ధి కార్యక్రమంగా ప్రచారం చేస్తుండగా, ప్రతిపక్షాలు ఖర్చు, అమలు విధానం, పునరావాస అంశాలపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్రం నుంచి ఆశించిన స్థాయిలో నిధులు లభిస్తాయా? ప్రభుత్వం ప్రకటించిన లక్ష్యాలు ఎప్పుడు కార్యరూపం దాల్చుతాయి? అనే ప్రశ్నలకు రానున్న నెలల్లో సమాధానం దొరికే అవకాశం ఉంది. మూసి నది పునరుజ్జీవన ప్రాజెక్టు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అత్యంత భారీ పట్టణాభివృద్ధి కార్యక్రమాల్లో ఒకటిగా పరిగణించబడుతోంది. మురుగునీటి శుద్ధి కేంద్రాల నిర్మాణం, నది లోతు పెంపు, వరద నియంత్రణ, నది తీరాల అభివృద్ధి, గ్రీన్ కారిడార్లు, రహదారులు, వాకింగ్ ట్రాక్‌లు, పర్యాటక వసతులు, పునరావాస కార్యక్రమాలు వంటి అనేక పనులు ఇందులో భాగంగా ఉన్నాయి. అందువల్ల దీనికి భారీ స్థాయిలో నిధులు అవసరమవుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ సహకారం కోసం ప్రయత్నాలు ప్రారంభించింది. పట్టణాభివృద్ధి, జలశక్తి, పర్యావరణం, గృహనిర్మాణ శాఖలతో పాటు కేంద్ర ఆర్థిక సంస్థల సహకారాన్ని పొందే దిశగా చర్యలు కొనసాగుతున్నాయి. అంతేకాకుండా, అంతర్జాతీయ అభివృద్ధి ఆర్థిక సంస్థల నుంచి కూడా రుణాలు లేదా సాంకేతిక సహకారం పొందే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు సందర్భాల్లో మాట్లాడుతూ, "మూసి ప్రక్షాళన తెలంగాణ అభివృద్ధికి అవసరమైన పెట్టుబడి. ఇది ఖర్చు కాదు... భవిష్యత్తు తరాలకు చేస్తున్న పెట్టుబడి" అని వ్యాఖ్యానించారు. రాజకీయాలకు అతీతంగా కేంద్ర ప్రభుత్వం సహకరించాలని, హైదరాబాద్ దేశ ఆర్థికాభివృద్ధికి కీలక నగరమని ఆయన పేర్కొన్నారు. అయితే కేంద్రం పూర్తి స్థాయిలో నిధులు మంజూరు చేస్తుందా? లేక రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రం, ఆర్థిక సంస్థలు కలిసి వ్యయాన్ని భరిస్తాయా? అనే అంశంపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. కేంద్రం సాధారణంగా ఇలాంటి భారీ పట్టణాభివృద్ధి ప్రాజెక్టులను సాంకేతిక ప్రమాణాలు, ఆర్థిక సాధ్యత, పర్యావరణ అనుమతులు, సామాజిక ప్రభావాల ఆధారంగా పరిశీలిస్తుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, మూసి ప్రక్షాళన విజయవంతం కావాలంటే నిధులు సమీకరించడం ఒక్కటే కాదు; పారదర్శక పరిపాలన, శాస్త్రీయ ప్రణాళిక, ప్రజల విశ్వాసం, సమయానికి పనుల పూర్తి కూడా అంతే కీలకం. గతంలో దేశంలోని కొన్ని నదుల పునరుద్ధరణ ప్రాజెక్టులు ఆలస్యమైన అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, ఈ ప్రాజెక్టును దశలవారీగా అమలు చేస్తే మంచి ఫలితాలు వచ్చే అవకాశముందని వారు సూచిస్తున్నారు. మూసి నది పునరుజ్జీవనం విజయవంతమైతే హైదరాబాద్‌కు పర్యావరణ పరంగా, పర్యాటక పరంగా, ఆర్థిక పరంగా కొత్త గుర్తింపు వచ్చే అవకాశం ఉంది. అయితే అదే సమయంలో ప్రాజెక్టు అమలులో ప్రజల ప్రయోజనాలు, పునరావాసం, పర్యావరణ సమతుల్యతకు ప్రభుత్వం ఎంత ప్రాధాన్యం ఇస్తుందన్నది కూడా అంతే ముఖ్యమైన అంశంగా మారింది.



శ్రీశైలం దూడం
9133947176

# వృత్తి ఉద్యోగాలు మాత్రమే జీవితం కాదు

కొందరు వృత్తి సంబంధ పనుల్లో తనమునకలై, తమ వ్యక్తిగత పనులనే కాదు తమ కుటుంబాలను కూడా నిర్లక్ష్యం చేస్తూ పని రాక్షసులుగా పిలువబడుతూనే అనేక ఇతర సమస్యలను కూడా ఎదుర్కొంటారు. ఇలాంటి అతిగా పని చేసే వారిని మనం సాధారణంగా పని రాక్షసులుగా పిలుస్తాం. అధిక సమయం వృత్తి లేదా ఉద్యోగ ఉపాధులకే కేటాయిస్తూ, తమను తాము మరిచిపోయి పలు అనారోగ్య సమస్యలకు కూడా లోనవుతున్నారు. వీరిని 'వర్క్‌హాలిక్స్' అని పిలవడం పరిపాటిగా మారింది. 'వర్క్', 'ఆల్కహాల్' అను పదాల కలయికతో ఏర్పడిన 'వర్క్‌హాలిక్స్' గుణం కలిగి ఉన్న వ్యక్తులు వృత్తి ఉద్యోగ ఉపాధుల పనిల్లో మాత్రమే మునిగిపోయి తనను తాను మరిచి పోయి, కుటుంబాన్ని నిర్లక్ష్యం చేసి, తమ వ్యక్తిగత జీవితాలకు సహితం దూరమై తమ తమ జీవితాలను దుర్భరంగా మార్చుకుంటూ, అనారోగ్యాల బారిన పడడం చూస్తున్నాం. వృత్తికి సంబంధించిన పనులను చేయాలి కాని వ్యక్తిగత జీవితానికి, కుటుంబ సభ్యులకు కూడా తగిన సమయం కూడా కేటాయిస్తూ సమతుల్యతలను సాధించడమే అసలైన జీవన మాధుర్యమని తెలుసుకోవాలి. పనికి అనవసర అధిక సమయాలను కేటాయించడం, పని గంటలను మరిచి పనిలో మునిగి పోవడం లాంటి గుణాలు తమ జీవితాలను దుఃఖముతో చేస్తాయని అవగాహన పర్చడానికి ప్రతి ఏట 05 జూలైన ప్రపంచ దేశాలు "జాతీయ వర్క్‌హాలిక్స్ దినం" లేదా "జాతీయ అతిగా పని చేసే వారి దినం"గా పాటిస్తారు. 2026 జాతీయ వర్క్‌హాలిక్ దినోత్సవం ఇతివృత్తంగా "పనితో పాటు వ్యక్తిగత జీవితం సమతుల్యత అవగాహన" అనబడే అంశం తీసుకుని ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇలాంటి లక్షణాలు కలిగిన వ్యక్తులు తమకు కేటాయించిన సమయంలో మాత్రమే పని చేస్తూ, వ్యక్తిగత జీవితాలతో పాటు కుటుంబాలకు తగు సమయాన్ని కేటాయిస్తూ జీవితంలో పనికి, ఇతర అంశాలకు సమతుల్యత సాధిస్తూ, సంతోష ఆరోగ్యకర జీవితాలను గడపడానికి ప్రయత్నాలు మొదలు పెట్టాలి. మన పనులను ప్రాధాన్యతాక్రమంలో నిర్ణయించుకొని అన్నింటికీ తగిన సమయం కేటాయించాలి. మనం వృత్తి పనులు చేయడానికి మాత్రమే కాదని గమనించాలి. మనకంటూ ఒక వ్యక్తిగత జీవితం ఉంది. మనకు కూడా అభిరుచులు ఉంటాయి. మనకు కూడా అందరితో కలిసి ఆనందంగా జీవించాలని ఉంటుంది. అభిరుచులను తీర్చుకోవాలని ఉంటుంది. మన కుటుంబాన్ని, సంతానాన్ని ఉన్నత స్థాయికి చేర్చాలని కూడా ఉంటుంది. జీవనోపాధికి ఏదో ఒక వృత్తిని ఎంచుకుంటాం. దాని నుంచి లభించే జీతంతో మనదైన జీవితాలను గడుపుతాం. జీతం మాత్రమే జీవితం కాదని తెలుసుకోవాలి. వృత్తి పనుల్లో అధిక సమయం కేటాయించడం ఉత్తమం కాదు. మనకు కేటాయించిన దాదాపు 8 గంటల సమయంలో మాత్రమే ఏకాగ్రతతో పని చేయాలి, ఉత్తమ ఫలితాలను సాధించాలి. అధిక సమయం పని చేస్తే ఏకాగ్రత లోపించి తక్కువ ఫలితాలు లేదా ఎక్కువ తప్పులు జరుగుతాయి. దీనితో మానసిక ఒత్తిడి, ఆందోళన, నిరాశ, నిద్రలేమి, అలసట, తలనొప్పి లాంటివి ఆవహిస్తాయి. అనారోగ్యం మనల్ని ఆక్రమిస్తుంది. ఓవర్ వర్క్ మనశ్శాంతిని హరిస్తుంది. సంస్థలో చెడ్డ పేరు తెస్తుంది. మనం వృత్తిలో పని గంటలను పాటిద్దాం. సహచర ఉద్యోగులతో సరదాగా కలిసి పని చేద్దాం, పనితో ఏకాగ్రతను పెంచుకుంటూ సాఫల్యత సాదిద్దాం. సమయానుకూలంగా కుటుంబంతో కలిసి వినోదాలు, విందులు, యాత్రలకు ప్రణాళికలు వేద్దాం.

బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700047



# జాతీయం-అంతర్జాతీయం





## ఆరు రోజులు.. మూడు దేశాలు..

- మరోసారి ప్రధాని మోడీ ఫారిన్ టూర్

**న్యూఢిల్లీ, జులై 6 (ఎ.ఎం.ఎస్) :**
ప్రధానమంత్రి మోడీ సోమవారం నుంచి ఆరు రోజుల పాటు మూడు దేశాల్లో పర్యటించనున్నారు. జూలై 6 నుంచి 11 వరకు ఇండోనేషియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాల్లో జరిగే ఈ పర్యటనలో ద్వైపాక్షిక సంబంధాలు, వాణిజ్యం, రక్షణ, పెట్టుబడులు, ఇండోపసిఫిక్ ప్రాంతీయ సహకారం వంటి కీలక అంశాలపై చర్చలు జరగనున్నాయి. ప్రధాని మోడీ జూలై 6 నుంచి 8 వరకు ఇండోనేషియాలో పర్యటించనున్నారు. ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో ఆహ్వానం మేరకు పీఎం మోడీ వెళ్లనున్నారు.

ఈ పర్యటన భారతదేశ యాక్ట్ ఈస్ట్ పాలసీ, మహాసముద్రాల దృష్టికోణం, అలాగే స్వేచ్ఛాయుత, బహిరంగ ఇండోపసిఫిక్ లక్ష్యాలను మరింత బలోపేతం చేయనుంది ప్రధానమంత్రి కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది.

# భారత్‌కు ధన్యవాదాలు..

- ఇండియాను అభినందిస్తూ ఇరాన్ లేఖ
- ఖమేనీ అంత్యక్రియల్లో పాల్గొన్నందుకు కృతజ్ఞతలు

**న్యూఢిల్లీ, జులై 6 (ఎ.ఎం.ఎస్) :**
తమ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ అంత్యక్రియల్లో పాల్గొన్నందుకు భారత్‌కు ఇరాన్ ధన్యవాదాలు తెలిపింది. భారత్‌ను అభినందిస్తూ లేఖ రాసిన ఇరాన్. ఇది ఇరు దేశాల మధ్య ఉన్న 'పరస్పర గౌరవానికి శక్తివంతమైన నిదర్శనం' అని పేర్కొంది. ఇది భారత్ఇరాన్ మధ్య గల చారిత్రక, సాంస్కృతిక బంధాలను ప్రతిబింబిస్తోందని ఈ మేరకు న్యూఢిల్లీలోని ఇరాన్ రాయబార కార్యాలయం ఓ ప్రకటనలో పేర్కొంది.

ఫిబ్రవరి 28 అమెరికా ఇజ్రాయెల్ సంయుక్త దాడిలో మరణించిన ఖమేనీ అంత్యక్రియల కోసం బిహార్ గవర్నర్ సయ్యద్ అతా హస్నైన్, కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి పబిత్ర మార్గెరిటాలతో కూడిన ఉన్నత స్థాయి భారత బృందం శుక్రవారం ఇరాన్ చేరుకుంది.



వీరితో పాటు కాంగ్రెస్ నేత సల్మాన్ ఖుర్షీద్, జమ్మూ కశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి, పీపుల్స్ డెమొక్రాటిక్ పార్టీ అధినేత్రి మొహబూబా ముఫ్తీతో పాటు పలువురు సిక్కు,
ముస్లిం, సిక్కు, క్రైస్తవ మత పెద్దలు భారత్ నుంచి హాజరై.. ఖమేనీకి నివాళులర్పించారు. ఎక్స్ (ట్విట్టర్)లో సుదీర్ఘ పోస్ట్ పెట్టిన భారత్‌లో ఇరాన్ రాయబార కార్యాలయం.. ఖమేనీ అంత్యక్రియల్లో పాల్గొన్నందుకు భారతీయ సమాజానికి ధన్యవాదాలు తెలిపింది.

''స్నేహం, కరుణ, హృదయపూర్వక గౌరవాన్ని ఇస్లామిక్ రిపబ్లిక్ ఎన్నటికీ మరచిపోదు'' అని పేర్కొంది. ''భారత్‌లోని ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ అమరవీరుడైన తమ సుప్రీం లీడర్, హిస్ ఎమినెన్స్ అయతుల్లా సయ్యద్ అలీ ఖమేనీ అంత్యక్రియల పాల్గొని నివాళులర్పించినందుకు స్నేహపూర్వక భారతదేశ ప్రభుత్వానికి, ప్రజలకు, ముఖ్యంగా భారత ప్రభుత్వం తరపున హాజరైన అధికారిక ప్రతినిధి బృందానికి, హృదయపూర్వక కృతజ్ఞతలు,అభినందనలు తెలియజేస్తోంది'' అని ఆ పోస్ట్‌లో పేర్కొన్నారు.

ఈ పవిత్రమైన కార్యక్రమాలకు భారత రాజకీయ నాయకులు, పార్లమెంట్ సభ్యులు, ప్రముఖ పండితులు, మేధావులు, విభిన్న విశ్వాసాలు, మత వర్గాల నాయకులు హాజరు కావడం ఇరు దేశాల మధ్య ఉన్న 'లోతైన చారిత్రక, సాంస్కృతిక, మానవ బంధాలను' ప్రతిబింబించిందని అది పేర్కొంది. ''ఈ విషాద సమయంలో ఇరాన్ ప్రజలకు హృదయపూర్వక సంఘీభావం తెలపడం ఒక శక్తివంతమైన సంకేతం. ఈ స్నేహం, కరుణ, హృదయపూర్వక గౌరవాన్ని ఇరాన్ ప్రజలు ఎన్నటికీ మరచిపోరు.. ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్, భారత గణతంత్రం మధ్య శాశ్వత సంబంధాలకు ఇది ఒక నిదర్శనం.. మన రెండు దేశాల మధ్య ఉన్న చిరకాల స్నేహాన్ని మరింత బలోపేతం చేయడానికి ఒక విలువైన పునాదిగా దీనిని భావిస్తున్నాం'' అని ఆ పోస్ట్ పేర్కొంది. జులై 4 మొదలైన ఖమేనీ అంత్యక్రియల కార్యక్రమాలు జులై 9తో ఆయన స్వస్థలం మషద్‌లో జరిగే ఖననంతో ముగియనున్నాయి.



## 50 వేల మంది గల్లంతు
## వెనిజులాలో అంతులేని విషాదం

**కారకాస్, జులై 6:**
వెనిజులాలో ఎటు చూసినా అంతులేని విషాదమే కనిపిస్తోంది. దేశాన్ని తాకిన వినాశకరమైన జంట భూకంపాల తర్వాత భూకంప మృతుల సంఖ్య మూడువేలకు చేరింది. ఇప్పటికీ సుమారు 50,000 మంది వరకు ఆచూకీ తెలియకుండా పోయారు. లక్షలాది మంది మంది నిరాశ్రయులయ్యారని ఐక్యరాజ్యసమితి చెబుతోంది. అంతర్జాతీయ గాలింపు బృందాలు వెనుదిరగడం ప్రారంభించాయి. దీంతో సహాయక చర్యల నుంచి శిథిలాలను తొలగించే పనులకు పునరుద్ధరణ ప్రయత్నాలు సంక్లిష్టంగా మారాయి. మానవతా సంక్షోభం, లా గువైరాలోని నష్టంతో దేశమంతా కోలుకోలేని సంక్షోభం కూరుకుపోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**మానవతా సంక్షోభం, లా గువైరాలోని నష్టంతో దేశమంతా కోలుకోలేని సంక్షోభం కూరుకుపోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దేశాన్ని తాకిన వినాశకరమైన జంట భూకంపాల తర్వాత భూకంప మృతుల సంఖ్య మూడువేలకు చేరింది. తెలియకుండా పోయారు.**

# అమెరికా ఒక్కటే కాదు..



- భారత్ కూడా మాకు అండగా ఉంది...
- ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహూ

**జెరూసలెం, జులై 6:**
మిడిల్ ఈస్ట్‌లో నెలకొన్న పరిస్థితుల్లో ఇజ్రాయెల్ ఒంటరి పోరాటం చేస్తోంది. ఇరాన్, లిబియా, సిరియా ఇలా మధ్యప్రాచ్య దేశాలతో పోరాడేందుకు ఇజ్రాయెల్‌కు అమెరికా ఒక్కటే అండగా ఉన్న ఏకైక శక్తివంతమైన దేశం అంటూ అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ వ్యాఖ్యలు చేసిన సమయంలో.. ఇజ్రాయెల్ ప్రధాని తమకు భారత్ కూడా అండగా ఉందంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ నుంచి తమకు అపారమైన మద్దతు లభిస్తోందని నెతన్యాహు అనడం ఆసక్తికరంగా మారింది. అమెరికా మీడియా సంస్థ ఫాక్స్ న్యూస్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో నెతన్యాహు మాట్లాడుతూ తమకు కేవలం అమెరికా ఒక్కటే మిత్రదేశం కాదని, ఇంకొన్ని దేశాలు కూడా ఉన్నాయని చెప్పారు. 140 కోట్ల జనాభా ఉన్న భారత్ నుంచి తమకు అద్భుతమైన మద్దతు లభిస్తోందని నెతన్యాహు గర్వంగా చెప్పుకొన్నారు. సోషల్ మీడియా వేదిక ఫేస్‌బుక్‌లో కూడా భారతీయుల నుంచి ఇజ్రాయెల్‌కు విపరీతమైన మద్దతు వస్తోందని చెప్పారు.భారత్ ఇజ్రాయెల్ దేశాల మధ్య ఎన్నో ఏళ్లుగా మంచి సంబంధాలే కొనసాగుతున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ, నెతన్యాహు మధ్య కూడా మంచి వ్యక్తిగత సంబంధమే ఉంది. ఈ ఏడాది ప్రారంభంలో మోదీ తన వ్యక్తిగత మిత్రుడు అంటూ నెతన్యాహు అనడం, భారత్‌ను ప్రపంచ శక్తిగా కొనియాడిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో మోదీ ఇజ్రాయెల్ పర్యటన సందర్భంగా భారత్ ఇజ్రాయెల్‌కు అండగా నిలుస్తుందని ప్రకటించడం విశేషం. అయితే, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ఇప్పుడు భారత్‌పై ఇలాంటి ఆసక్తికర వ్యాఖ్యలు చేయడానికి ప్రధాన కారణం.. ఇటీవల అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ చేసిన వ్యాఖ్యలే. ఇజ్రాయెల్‌కు ప్రస్తుతం ఉన్న ఏకైక శక్తివంతమైన మిత్రదేశం అమెరికానే అని,
అలాంటి దేశాన్ని విమర్శించడం సరైంది కాదూ అని జేడీ వాన్స్ అనడంతో.. తమకు అమెరికాతో పాటు భారత్ కూడా శక్తివంతమైన మిత్రదేశమే అంటూ నెతన్యాహు అనడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. అమెరికా తయారు చేసిన ఆయుధాలే గత కొన్ని నెలలుగా ఇజ్రాయెల్‌ను రక్షిస్తున్నాయని, వాటికి అమెరికా పన్ను చెల్లింపుదారుల డబ్బే ఖర్చవుతోందని కూడా ఆయన అన్నారు. వాన్స్‌పై గౌరవం ఉన్నప్పటికీ, ఆయన చెప్పే ప్రతి విషయంతో తాను ఏకీభవించనని నెతన్యాహు స్పష్టం చేశారు. ప్రపంచంలోని అనేక దేశాలు తమ సైనిక వ్యూహాలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ భద్రత రంగాల్లో ఇజ్రాయెల్ సహకారం కోరుతున్నాయని ఆయన తెలిపారు. ఇరాన్‌తో శాంతి ఒప్పందం దగ్గర నుంచి అమెరికా ఇజ్రాయెల్ మధ్య సత్సంబంధాలు దెబ్బతిన్నాయి అనిపిస్తోంది.



## చీనాబ్ నదికి పోటెత్తిన వరద

- దెబ్బతిన్న మౌలిక సదుపాయాలు
- జమ్మూలో వర్ష బీభత్సం

**శ్రీనగర్, జులై 6(ఎ.ఎం.ఎస్) :**
జమ్మూలో కురుస్తున్న భారీ వర్షాలకు చీనాట్ నదికి వరద పొటెత్తింది. దోడా జిల్లాలో రహదారి అనుసంధానానికి అంతరాయం కలగడంతో పాటు, కిష్త్వార్ జిల్లాలోని 540 మెగావాట్ల క్వార్ జలవిద్యుత్ ప్రాజెక్టు వద్ద మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయి.

భారీ వరదలతో ప్రేమ్‌నగర్ వద్ద జాతీయ రహదారి 244ను మూసివేశారు. దీంతో ట్రాఫిక్ పూర్తిగా నిలిచిపోయింది. హదారికి ఇరువైపులా అనేక వాహనాలు చిక్కుకుపోయాయి. అధికారులు సంఘటన స్థలంలో సహాయక చర్యలు పునరుద్ధరించేందుకు శ్రమిస్తున్నారు. రటెయిల్‌రేస్ టన్నెల్ ప్రదేశంలో, భారీగా నీరు, బురద ప్రవహించి ఆ ప్రాంతాన్ని ముంచెత్తడంతో, అనేక వాహనాలు శిథిలాల కింద కూరుకుపోయాయి.

ప్రాజెక్ట్ మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయి. సహాయక, తొలగింపు చర్యలు కొనసాగుతున్నాయి.

## హర్మ్యూజ్‌లో ఎవరి జోక్యాన్ని ఒప్పుకోం..

- స్పష్టం చేసిన ఇరాన్

**టెహ్రాన్, జులై 6:**
హార్మూజ్ జలసంధిలో వాణిజ్య నౌకలు సురక్షితంగా ప్రయాణించేలా చూసేందుకు ఒమన్‌తో కలిసి పనిచేస్తామని ఫ్రాన్స్, బ్రిటన్ ప్రకటించడాన్ని ఇరాన్ వ్యతిరేకించింది. జలసంధి లో సైనిక కార్యకలాపాలను నిశితంగా పరిశీలిస్తున్నామని ఇరాన్ విదేశాంగ శాఖ సహాయ మంత్రి కజమ్ ఘరీబబాడీ చెప్పారు. హార్మూజ్‌లో విదేశీ జోక్యాన్ని అనుమతించబోమని హెచ్చరించారు. 'ప్రాంతీయేతర శక్తుల సైనిక ప్రదర్శనకు హార్మూజ్ జలసంధి థియేటర్ కాదు' అని చురక వేశారు. హార్మూజ్ భద్రతకు ఇరాన్ హామీ ఇస్తుందని, బాధ్యతాయుతంగా వ్యవహరిస్తుందని తెలిపారు. జలమార్గంలో సైనిక కదలికలను అంగీకరించబోమని స్పష్టం చేశారు.



## ఇండిపెండెన్స్ డే వేళ కాల్పులు



- అమెరికాలో కలకలం

**న్యూయార్క్, జులై 6:**
అమెరికాలో 250వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల వేళ.. న్యూయార్క్ లో కాల్పులు కలకలం రేపాయి. అక్కడ ఫేమస్ అయిన కానో ఐలాండ్ బీచ్ సమీపంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన కుకౌట్ కార్యక్రమాల్లో ఈ కాల్పులు చోటుచేసుకున్నాయి. దుండగుడు జరిపిన కాల్పుల్లో 8 మంది గాయపడినట్లు పోలీసులు తెలిపారు. గాయపడిన వారిలో నలుగురు పిల్లలు ఉండగా.. 21 ఏళ్ల యువతి పరిస్థితి విషమంగా ఉందని, మిగిలిన వారి పరిస్థితి స్థిరంగా ఉందని పోలీస్ కమిషనర్ జెస్సికా టిస్చ్ వెల్లడించారు. కానో ఐలాండ్ బోర్డ్ వాక్ కు కేవలం ఒక బ్లాక్ దూరంలో ఉన్న ఒక అపార్ట్ మెంట్ భవనం ప్రాంగణంలో శనివారం రాత్రి ఈ కాల్పుల కలకలం రేగింది.

## పెరూ అధ్యక్ష ఎన్నికల్లో
# కైకో విజయం



- నాలుగో ప్రయత్నంలో గట్టెక్కిన వైనం
- ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపిన కైకో

**లిమా, జులై 6:**
దక్షిణ అమెరికా దేశమైన పెరూలో అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికలలో కన్సర్వేటివ్ అభ్యర్థి కైకో ఫుజిమోరీ విజయం సాధించారు. వారాల తరబడి జరిగిన ఓట్ల లెక్కింపులో ఆమె స్వల్ప మెజారిటీతో గెలుపొందారు. 2011, 2016, 2021 ఎన్నికలలో ఓటమి చవిచూసిన కైకో ఫుజిమోడీ తన నాలుగో ప్రయత్నంలో గట్టెక్కారు. మాజీ అధ్యక్షుడు అల్బర్టో ఫుజిమోరీ కుమార్తె అయిన కైకో జూన్ 7న జరిగిన ఎన్నికలలో విజయం సాధించారని ఎన్నికల కార్యాలయం ప్రకటించింది. ఈ ప్రకటన విడుదలైన తర్వాత కైకో ఫుజిమోరీ తనకు మద్దతు ఇచ్చిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలుపుతూ సామాజిక మాధ్యమ వేదిక ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు.

పెరూ నూతనాధ్యాయాన్ని ప్రారంభిస్తోందని ఆమె తెలిపారు. బాధ్యతాయుతంగా, వినయంగా వ్యవహరిస్తానని, కర్తవ్యాన్ని నిర్వర్తిస్తానని చెప్పారు.

పాపులర్ ఫోర్స్ పార్టీ నేత కైకో ఫుజిమోరీ తన సమీప టుగెదర్ ఫర్ పెరూ పార్టీకి చెందిన వామపక్ష అభ్యర్థి రాబర్టో సాంచెజ్‌పై 49,641 ఓట్ల స్వల్ప ఆధిక్యతతో గట్టెక్కారు. కైకోకు 50.13 శాతం ఓట్లు రాగా సాంచెజ్‌కు 49.86 శాతం ఓట్లు లభించాయి. ఈ నెల 28న కైకో దేశాధ్యక్షురాలిగా ప్రమాణస్వీకారం చేస్తారు. రాజకీయ అస్థిరత కారణంగా కైకోకు ముందు గడచిన దశాబ్ద కాలంలో పెరూకు ఎనిమిది మంది అధ్యక్షులు పనిచేశారు. వివిధ ఆరోపణలపై ఆమె తండ్రి అల్బర్టో ఫుజిమోరీ 2000లో పదవీచ్యుతుడై జైలుశిక్ష అనుభవించారు. 2023లో ఆయనకు క్షమాభిక్ష లభించింది. ఓవర్సీస్ ఓటింగ్‌లో అక్రమాలు జరిగాయని కమ్యూనిస్టు అభ్యర్థి సాంచెజ్ ఆరోపించారు. దీనిపై మానవ హక్కుల ఇంటర్ అమెరికన్ కమిషన్ (ఐఏసీహెచ్ఆర్)కు అప్పీలు చేస్తానని ఆయన చెప్పారు.

## శ్రీలకం జైల్లో ఘర్షణలు
# 25 మంది మరణం

- వంద మందికి పైగా గాయాలు

**కొలంబో, జులై 6:**
శ్రీలంకలోని ఒక జైలులో జరిగిన ఘర్షణల్లో నలుగురు గార్డులతో సహా 25 మంది మరణించగా, 100 మందికి పైగా గాయపడ్డారు. గత ఐదేళ్లలో జరిగిన అత్యంత ఘోరమైన జైలు అల్లర్ల ఘటన ఇదేనని అధికారులు సోమవారం తెలిపారు. శ్రీలంక రాజధాని కొలంబోకు ఉత్తరాన ఉన్న నెగొంబోలోని ప్రధాన జైలులో రెండు డ్రగ్ ముఠాలకు చెందిన ఖైదీల మధ్య రాత్రంతా జరిగిన ఘర్షణల అనంతరం, గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని ఆరోగ్య కేంద్రంలో 25 మృతదేహాలు ఉన్నాయని, 100 మందికిపైగా గాయపడ్డారని పేర్కొన్నారు. వీరిలో ఖైదీలతో పాటు గార్డులు కూడా ఉన్నారని ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్ పుష్ప గమ్లత్ వివరించారు.

''బాధితులలో కొందరికి బుల్లెట్ గాయాలు.. మరికొందరికి కత్తిపోట్లు, తీవ్రమైన దెబ్బలు తగిలాయి'' అని ఏఎఫ్‌పీకి టెలిఫోన్ ద్వారా గమ్లత్ తెలిపారు. వేలాది మంది ఖైదీలు ఉండే నెగొంబో జైలులో ఆదివారం సాయంత్రం నుంచి ఘర్షణలు ప్రారంభమయ్యాయని అధికారులు పేర్కొన్నారు. ఇవి జైలు మొత్తం వ్యాపించడంతో పక్క సెక్షన్‌లోని మహిళా ఖైదీలు ఆదివారం రాత్రి పైకప్పుపైకి ఎక్కి తమను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో పైకప్పులో కొంత భాగం కూలిపోవడంతో కొందరు మహిళలు గాయపడ్డారని పోలీసులు తెలిపారు. ఆదివారం రాత్రికి పరిస్థితి అదుపులోకి రాగా.. సోమవారం ఉదయం మళ్లీ ఉద్రిక్తతలు నెలకున్నాయి.

సోమవారం నాడు పోలీసు కమాండోలను పిలిపించారు కానీ వారిని జైలు లోపల మోహరించలేదు. ఆ ప్రాంతంలో వైమానిక దళం డ్రోన్‌లు, హెలికాప్టర్‌ను మోహరించగా, ఖైదీల బంధువులు పెద్ద సంఖ్యలో జైలు బయట గుమిగూడారు. తాము తుపాకీ కాల్పుల శబ్దాలు విన్నామని స్థానికులు తెలిపారు. ''రెండు డ్రగ్స్ ముఠాల మధ్య చెలరేగిన ఘర్షణలను నియంత్రించడానికి ప్రయత్నించిన నలుగురు గార్డులు మరణించారు'' అని ఒక పోలీసు అధికారి చెప్పారు. 'ఈ ఉదయం పరిస్థితి అదుపు తప్పింది.' అని ఆయన అన్నారు.

అయితే, గతంలోనూ లంక జైల్లో ఘర్షణలు జరిగిన సందర్భాలు ఉన్నాయి. దాదాపు ఐదేళ్ల కిందట కోవిడ్19 వ్యాప్తి ఉద్ధృతంగా ఉన్న డిసెంబరు 2020లో శ్రీలకంలోని ఓ జైల్లో అల్లర్లు చెలరేగి 11 మంది ప్రాణాలు కోల్పోగా.. మరో 117 మంది గాయపడ్డారు. దీంతో కిక్కిరిసిపోయిన జైళ్ల నుంచి ప్రభుత్వం వందలాది మంది ఖైదీలను విడుదల చేసింది. అధికారిక గణాంకాల ప్రకారం.. ఆదివారం నాటికి శ్రీలంక వ్యాప్తంగా ఉన్న జైళ్లలో 41,250 మంది ఖైదీలు ఉన్నారు. ఇది వాటి సామర్థ్యానికి దాదాపు నాలుగు రెట్లు ఎక్కువని తేలింది.



**శ్రీలంక రాజధాని కొలంబోకు ఉత్తరాన ఉన్న నెగొంబోలోని ప్రధాన జైలులో రెండు డ్రగ్ ముఠాలకు చెందిన ఖైదీల మధ్య రాత్రంతా జరిగిన ఘర్షణల అనంతరం, గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని ఆరోగ్య కేంద్రంలో 25 మృతదేహాలు ఉన్నాయని, 100 మందికిపైగా గాయపడ్డారని పేర్కొన్నారు. వీరిలో ఖైదీలతో పాటు గార్డులు కూడా ఉన్నారని ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్ పుష్ప గమ్లత్ వివరించారు.**
**"బాధితులలో కొందరికి బుల్లెట్ గాయాలు.. మరికొందరికి కత్తిపోట్లు, తీవ్రమైన దెబ్బలు తగిలాయి" అని ఏఎఫ్‌పీకి టెలిఫోన్ ద్వారా గమ్లత్ తెలిపారు. ఈ క్రమంలో పైకప్పులో కొంత భాగం కూలిపోవడంతో కొందరు మహిళలు గాయపడ్డారని పోలీసులు తెలిపారు. .**

## బెంగాల్‌లో రాజ్యసభకు ఉప ఎన్నికలు

- 24న మూడు స్థానాలకు ఎలక్షన్

**కలకత్తా, జులై 6 (ఎ.ఎం.ఎస్):**
పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ ఎంపీల రాజీనామాలతో మూడు రాజ్యసభ స్థానాలకు ఖాళీలు ఏర్పడ్డ సంగతి తెలిసిందే. ఎంపీలు సుఖేందు శేఖర్ రాయ్, సుస్మితా దేవ్, ప్రకాష్ చిక్ బారైక్ రాజీనామాలతో ఈ ఖాళీలు ఏర్పడ్డాయి. భారత ఎన్నికల సంఘం ఈ మూడు రాజ్యసభ స్థానాలకు సంబంధించి ఉప ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసింది.
జులై 24వ తేదీన మూడు స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపింది. జులై 7వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు వెల్లడించింది. నామినేషన్ల సమర్పణకు జులై 14 ఆఖరి తేదీ అని పేర్కొంది.



**పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ ఎంపీల రాజీనామాలతో మూడు రాజ్యసభ స్థానాలకు ఖాళీలు ఏర్పడ్డ సంగతి తెలిసిందే. ఎంపీలు సుఖేందు శేఖర్ రాయ్, సుస్మితా దేవ్, ప్రకాష్ చిక్ బారైక్ రాజీనామాలతో ఈ ఖాళీలు ఏర్పడ్డాయి.**

## కీలక పురోగతి సాధించిన ఎన్.ఐ.ఏ

- పహల్గామ్‌పై ఛార్జిషీట్ దాఖలు
- హాఫీజ్ సయిూద్‌ను బాధ్యుడంటూ వెల్లడి

**న్యూఢిల్లీ, జులై 6(ఎ.ఎం.ఎస్) :**
ఉగ్రవాద నిర్మూలన చర్యల్లో నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ కీలక పురోగతి సాధించింది. గతేడాది ఏప్రిల్ 22న జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి వెనుక ప్రధాన సూత్రధారి పాకిస్థాన్ కేంద్రంగా పనిచేసే నిషేధిత ఉగ్రవాద సంస్థ లష్కరే తొయిబా చీఫ్ హాఫీజ్ సయీద్ ప్రధాన సూత్రధారి అని పేర్కొంటూ అనుబంధ ఛార్జ్‌షీట్‌ను ఎన్ఐఏ దాఖలు చేసింది. ఆదివారం జమ్మూ ఎన్ఐఏ కోర్టులో ఈ మేరకు ఛార్జ్‌షీట్‌ను జాతీయ దర్యాప్తు సంస్థ సమర్పించింది. లష్కరే తొయిబా, దాని అనుబంధ సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ వ్యవస్థాపకుడిగా మాత్రమే కాకుండా.. వ్యక్తిగతంగానూ హాఫీజ్ సయీద్‌ను ఈ దాడికి బాధ్యుడిగా ఎన్ఐఏ వివరించింది. పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో 25 పర్యాటకులు, ఒక టూరిస్ట్ గైడ్ సహా 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు.

ఎన్ఐఏ సమర్పించిన ఛార్జ్‌షీట్‌లోని వివరాల ప్రకారం.. ఈ దాడికి సంబంధించిన మొత్తం కుట్ర సరిహద్దు అవతలి (పాకిస్థాన్) నుంచే జరిగినట్టు ఆధారాలు స్పష్టం చేస్తున్నాయి. పాకిస్థాన్ నుంచి హాఫీజ్ సయీద్ స్వయంగా ఉగ్రవాదులకు దిశానిర్దేశం చేశాడని, ఈ దాడికి కుట్రపన్ని, అమలు జరిగేలా నిరంతరం పర్యవేక్షించాడని తెలిపింది. అతడిపై భారతీయ న్యాయ సంహిత 2023, చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం (ఉపా చట్టం 1967) సహా పలు చట్టాల్లోని వివిధ సెక్షన్ల కింద హాఫీజ్‌పై కేసు నమోదుచేశారు.

# వరంగల్ | ఖమ్మం | నల్లగొండ – ఉమ్మడి జిల్లాల వార్తలు

## "ఏక్ పెడ్ మా కే నామ్" వాల్ పోస్టర్ ఆవిష్కరణ

### ప్రతి విద్యార్థి అమ్మ పేరుతో మొక్క నాటాలని కలెక్టర్ పిలుపు



**సూర్యాపేట, జులై 6, వుదయం ప్రతినిధి**

పర్యావరణ పరిరక్షణ, హరితహారం విస్తరణ, విద్యార్థుల్లో ప్రకృతి పట్ల బాధ్యతను పెంపొందించే లక్ష్యంతో తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్ మరియు జిల్లా విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న "ఏక్ పెడ్ మా కే నామ్ (అమ్మ పేరుతో మొక్కను నాటడం) – 2026" జాతీయ విద్యార్థి పర్యావరణ పోటీ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి తన తల్లి పేరుతో ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. "ఏక్ పెడ్ మా కే నామ్" కార్యక్రమం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు ప్రకృతి పట్ల ప్రేమ, బాధ్యతాభావం పెరుగుతుందని తెలిపారు. ప్రతి పాఠశాలలో కనీసం 10 పండ్ల మొక్కలు మరియు ఇతర మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ జాతీయ స్థాయి పర్యావరణ పోటీని తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, కళాశాల విద్యా ర్థులు, పరిశోధకులు, సాధారణ పౌరు లు మొక్కలు నాటడం, సీడ్ బాల్స్ తయారీ, పర్యావరణ అవగాహన కార్యక్రమాలలో పాల్గొని తమ ఫోటోలను అప్‌లోడ్ చేయడం ద్వారా పోటీలో పాల్గొనవచ్చని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో పెద్ద ఎత్తున మొక్కల నాటడం చేపట్టి "హరిత సూర్యాపేట" నిర్మాణానికి అందరూ సహకరించాలని అధికారులు కోరారు. విద్యాశాఖ చర్యలు జిల్లా విద్యాశాఖాధికారి అశోక్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు ఈ కార్యక్రమంలో విస్తృతంగా పాల్గొనేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణను విద్యార్థుల దైనందిన జీవితంలో భాగంగా మార్చేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.హరి సింగ్, డిఆర్ఓ ప్రేమ్ రాజ్, జడ్.పి. సిఇఓ శిరీష, హౌసింగ్ పిడి సిద్ధార్థ్, డిపిఓ యాదగిరి, సిపిఓ కిషన్, డీఎఓ శ్రీధర్ రెడ్డి, డిఎఫ్ ఓ దామోదర్ రెడ్డి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం గురించి మరింత సమాచారానికి ఎన్జిసి జిల్లా కోఆర్డినేటర్ లామ్ దేవరాజుని సంప్రదించగలరు.

## రూ. 13 కోట్లతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన



**హనుమకొండ/ఎల్కతుర్తి, జులై 06(వుదయం ప్రతినిధి) :**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం అభివృద్ధి పథంలో వేగంగా దూసుకుపోతోంది. రవాణా సౌకర్యాలను మెరుగుపరచడమే లక్ష్యంగా, మడిపల్లి నుండి ఎల్కతుర్తి జంక్షన్ వరకు రూ. 13 కోట్ల వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో కుడా (KUDA) చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, మార్కెట్ కమిటీ చైర్మన్ సంతాజీలతో కలిసి మంత్రి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.మెరుగైన కనెక్టివిటీ, ఈ రహదారి నిర్మాణం పూర్తికావడం ద్వారా మండలంలోని గ్రామాలకు, మండల కేంద్రానికి మధ్య రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని మంత్రి పేర్కొన్నారు. ఎల్కతుర్తి అభివృద్ధిలో భాగంగా త్వరలోనే కోర్టు, విద్యుత్ ఉపకేంద్రం, తహసీల్దార్ కార్యాలయాలు అందుబాటులోకి రానున్నాయని ఆయన వెల్లడించారు.అధికారుల పర్యవేక్షణ, నిర్మాణ పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అలాగే, ఎల్కతుర్తి నుండి దామెర వెళ్లే ప్రధాన రహదారిని పరిశీలించి, ప్రజలకు రాకపోకల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి ఈ కార్యక్రమంలో భాగంగా, స్వాతంత్య్ర సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మంత్రి పొన్నం ప్రభాకర్ పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులను మంత్రి శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కుడా సీపీవో అజిత్ రెడ్డి, హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, ఈఈ భీమ్ రావు, తహసిల్దార్ ప్రసాదరావు, ఎల్కతుర్తి సర్పంచ్ లావణ్య, ఉప సర్పంచ్ రాజు, వివిధ గ్రామాల సర్పంచులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## ప్రజావాణి వినతుల పరిష్కారంలో జాప్యానికి తావులేదు: కలెక్టర్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 6 (వుదయం ప్రతినిధి):**

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పించే ప్రతి వినతిని అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి, నిర్దేశిత గడువులోగా పరిష్కారం చూపేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వేణుగోపాల్, విద్యాచందన, జిల్లా రెవెన్యూ అధికారి పద్మావతితో కలిసి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల వినతులు, ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా భూ వివాదాలు, రెవెన్యూ సమస్యలు, సంక్షేమ పథకాల అమలు, ఉపాధి, మౌలిక వసతులు, సామాజిక భద్రత తదితర అంశాలకు సంబంధించిన వినతులను కలెక్టర్ పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ నిర్ణీత గడువులో పరిష్కరించాలని ఆదేశించారు. తక్షణ పరిష్కారం సాధ్యమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని, మిగిలిన వాటిపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు.ప్రజావాణి ప్రజలకు ప్రభుత్వాన్ని చేరువ చేసే విశ్వసనీయ వేదిక అని పేర్కొన్న కలెక్టర్, వినతులను కేవలం నమోదు చేయడం కాకుండా వాటి పరిష్కారానికి స్పష్టమైన కార్యాచరణతో పనిచేయాలని అధికారులకు సూచించారు. శాఖల మధ్య సమన్వయంతో వ్యవహరిస్తే సమస్యల పరిష్కారం మరింత వేగవంతమవుతుందని తెలిపారు.ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం, జాప్యానికి ఏమాత్రం తావు లేకుండా ప్రతి అధికారి బాధ్యతతో పని చేయాలని స్పష్టం చేశారు. ప్రజలు వినతులతో పాటు సంబంధిత ఆధార పత్రాలు సమర్పిస్తే సమస్యల పరిష్కారం మరింత వేగంగా జరిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.ప్రజావాణిలో సుజాతనగర్ మండలం సింగభూపాలెం గ్రామానికి చెందిన సంఘం నాగేశ్వరరావు భూ వారసత్వ మార్పిడి, టేకులపల్లి మండలం రాజు తండాకు చెందిన అజ్మీర రవి జాతీయ రహదారి విస్తరణలో నష్టపరిహారం, ఇల్లందు మండలం ఇందిరానగర్‌కు చెందిన పోతరాజు రమేష్ వికలాంగుల పింఛన్, బూర్గంపహాడ్ మండలం ఎదుళ్ల చెరువు గ్రామానికి చెందిన దుర్గాల వెంకటేశ్వర్లు పోడు భూమి సాగుకు అనుమతి కోరుతూ సమర్పించిన వినతులను కలెక్టర్ సంబంధిత అధికారులకు తదుపరి చర్యల కోసం ఎండార్స్ చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ అమలు చేసే వరకు ఆందోళనలు: గార్లపాటి కృష్ణారెడ్డి



**నల్గొండ:**

జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో 75 శాతం ఫీజు రాయితీ కల్పించే వరకు దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి హెచ్చరించారు. సోమవారం టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఆధ్వర్యంలో నల్గొండ కలెక్టరేట్ ఎదుట ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజుల కారణంగా జర్నలిస్టులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఫీజులు చెల్లించలేక కొందరు విద్యార్థులు చదువును మధ్యలోనే నిలిపివేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోందన్నారు.ఈ అంశంపై గతంలో జిల్లా విద్యాశాఖాధికారికి, కలెక్టరేట్‌లో వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పిస్తూ సర్క్యులర్లు జారీ చేసిన నేపథ్యంలో, నల్లగొండజిల్లాలో కూడా 75 శాతం ఫీజు రాయితీ అమలు చేసేలా వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించిన అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడి జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ అమలు చేసే అంశాన్ని పరిశీలించాలని ఆదేశించారు.ఈకార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి పులిమామిడి మహేందర్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు పరమేష్, ప్రధాన కార్యదర్శి దోటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మాదారి యాదగిరి, అశ్వక్ అహ్మద్, చిన్న పత్రికల సంఘం జిల్లా అధ్యక్షుడు ఆబ్బోజు మదనచారి, ప్రధాన కార్యదర్శి పిట్టల రామకృష్ణ, గంగాధర వెంకటేశ్వర్లు, వీడియో గ్రాఫర్స్ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.కే. సలీం, జర్నలిస్టులు ఎండి సయ్యద్, జిల్లా యాదయ్య, కత్తుల యాదగిరి, చంద్రశేఖర్, ఊర రమేష్, గుడిపాటి శ్రీనివాస్, సందీప్, సోమశేఖర్, అశోక్ కుమార్, డి.ఎస్. యాదవ్, బందేల స్వామి, బజరంగ్, ఖుద్దూస్, ఎండి షరీఫ్, ఎండి ఆసిఫ్, చింతయాదయ్య, కొండస్వామి, శంకర్, తరకొప్పుల శంకర్, ఎండి జుబేర్, బోగారి రామకృష్ణ, అబ్దుల్ రహీం, దేవరాపల్లి మహేందర్ రెడ్డి, దశరథ, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పార్థివ దేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చ



**దమ్మపేట జూలై 6 (వుదయం ప్రతినిధి):**

అశ్వారావుపేట ( నియోజకవర్గం), దమ్మపేట(మండలం), మందలపల్లి (గ్రామం)లో ప్రముఖ సీనియర్ పాత్రికేయులులచ్చయ్య దొర మాతృమూర్తి అడపా పుష్పావతి పరమపదించడంతో వారి పార్థివదేహానికి నివాళులర్పించి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని మెచ్చ నాగేశ్వరరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దేవరపల్లి అజయ్ కుమార్, బుడే ,మద్దెల పుల్లారావు,వెలుగోటి మహేష్ ,కొల్లి శేఖర్,దండాబత్తుల కాంతారావు ,నాగరాజు, నడిపల్లి పోలయ్య,చెన్నారావు,సుబ్బారావు, తదితరులున్నారు.

## ఏజెన్సీలో గర్భిణీల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

### సీజనల్ వ్యాధుల నియంత్రణకు సమగ్ర కార్యాచరణ అమలు చేయాలి – వైద్యాధికారులకు ఏడీఎంహెచ్‌వో సైదులు ఆదేశాలు



**భద్రాచలం, జూలై 06 (వుదయం ప్రతినిధి):**

ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజన ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రతి వైద్యాధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని, మారుమూల గ్రామాల్లో గర్భిణీ స్త్రీలను ముందస్తుగా గుర్తించి సురక్షిత ప్రసవాలు జరిగేలా చర్యలు చేపట్టాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశాల మేరకు ఏడీఎంహెచ్‌వో సైదులు స్పష్టం చేశారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని మలేరియా, డెంగ్యూ, వైరల్ జ్వరాలు, విరేచనాలు వంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు నివారణ చర్యలను యుద్ధప్రాతిపదికన అమలు చేయాలని ఆయన వైద్య సిబ్బందిని ఆదేశించారు.సోమవారం భద్రాచలంలోని ఐటీడీఏ కార్యాలయంలో తన ఛాంబర్‌లో ఏజెన్సీ పరిధిలో పనిచేస్తున్న మెడికల్ ఆఫీసర్లు, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు, ఆరోగ్య సిబ్బందితో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల వారీగా ఆరోగ్య పరిస్థితులు, గర్భిణీల నమోదు, సీజనల్ వ్యాధుల ప్రబలుతున్న పరిస్థితులు, ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, మందుల నిల్వలు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. మారుమూల అటవీ ప్రాంతాల్లోని గిరిజన గ్రామాలకు వైద్య సేవలు చేరవేయడం అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని పేర్కొంటూ, ప్రతి గర్భిణీ వివరాలు ఆరోగ్య శాఖ వద్ద నమోదు అయ్యేలా చూడాలని సూచించారు. ప్రసవ సమయం సమీపిస్తున్న మహిళలను ముందుగానే గుర్తించి ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ప్రసవ సమయంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తల్లి, శిశువు ఆరోగ్యాన్ని కాపాడటమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు.గుత్తికోయ గ్రామాలు, మారుమూల గూడేలు, తండాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి ప్రతి కుటుంబానికి ఆరోగ్య పరీక్షలు చేయాలని సూచించారు. జ్వరం, దగ్గు, విరేచనాలు, వాంతులు, చర్మవ్యాధులు వంటి లక్షణాలతో బాధపడుతున్న వారిని వెంటనే గుర్తించి అవసరమైన పరీక్షలు నిర్వహించి చికిత్స అందించాలని తెలిపారు. మలేరియా అనుమానితులకు రక్త నమూనాలు సేకరించి తక్షణమే పరీక్షలు నిర్వహించాలని, డెంగ్యూ లక్షణాలు కనిపిస్తే వెంటనే ఉన్నత వైద్య కేంద్రాలకు రిఫర్ చేయాలని సూచించారు.గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, నిల్వ నీరు ఉండకుండా చర్యలు చేపట్టాలని, దోమల నివారణకు ఫాగింగ్, లార్వా నియంత్రణ కార్యక్రమాలు నిర్వహించాలని సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలని చెప్పారు. గ్రామ ప్రజలకు మరిగించిన నీరు తాగడం, ఆహార పరిశుభ్రత పాటించడం, వ్యక్తిగత శుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వడం, జ్వరం వచ్చిన వెంటనే ఆసుపత్రిని సంప్రదించడం వంటి అంశాలపై విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు.ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అత్యవసర మందులు, మలేరియా నిర్ధారణ కిట్లు, గర్భిణీలకు అవసరమైన ఔషధాలు, ఐరన్, కాల్షియం మాత్రలు, ఇతర వైద్య సామగ్రి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని సూచించారు. వైద్యాధికారులు కేవలం ఆసుపత్రులకే పరిమితం కాకుండా గ్రామాలకు వెళ్లి ప్రజల ఆరోగ్య పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించాలని పేర్కొన్నారు.ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామ పెద్దలతో సమన్వయం పెంచుకొని ప్రతి ఇంటికీ వైద్య సేవలు చేరేలా కృషి చేయాలని సూచించారు. చిన్నారుల టీకాలు, బాలింతల ఆరోగ్య పరీక్షలు, పోషకాహార కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగించాలని తెలిపారు. సీజనల్ వ్యాధులపై ప్రతిరోజూ గ్రామాల వారీగా నివేదికలు సిద్ధం చేసి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ఎక్కడైనా వ్యాధులు ప్రబలినట్లు గుర్తిస్తే వెంటనే ప్రత్యేక వైద్య బృందాలను పంపించి నియంత్రణ చర్యలు చేపట్టాలని వైద్యాధికారులను ఆదేశించారు. ప్రభుత్వం గిరిజన ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తోందని, అధికారులు, వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేస్తే సీజనల్ వ్యాధులను సమర్థంగా అరికట్టడంతో పాటు మాతా–శిశు మరణాలను కూడా గణనీయంగా తగ్గించవచ్చని ఏడీఎంహెచ్‌వో సైదులు పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఏజెన్సీ పరిధిలోని వివిధ మండలాల మెడికల్ ఆఫీసర్లు, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు, మలేరియా విభాగం సిబ్బంది, ఆరోగ్య శాఖ అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొని తమ మండలాల్లో చేపడుతున్న ఆరోగ్య కార్యక్రమాల వివరాలను వెల్లడించారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియపై బీఎల్ఏలకు దిశానిర్దేశం..

### మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్



**వరంగల్ జిల్లా నర్సంపేట ఉదయం ప్రతినిధి జూలై 6**

ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా పారదర్శకంగా పూర్తి చేయాలనే లక్ష్యంతో పని చేయాలని బీఎల్ఏలకు నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ సూచించారు. సోమవారం నాడు 25వ వార్డులో ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియపై వార్డు ఓటర్లకు ఎన్యూమరేషన్ పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీ లక్ష్మిరామానంద్ మాట్లాడుతూ ఎన్యుమరేషన్ ఫారాలను నిబంధనలకు అనుగుణంగా ఖచ్చితంగా పూర్తి చేయడం, ఓటర్ల వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా నమోదు చేయడం, అవసరమైన సవరణలు చేయడం, ప్రతి అర్హత కలిగిన ఓటరికి పూర్తి సహకారం అందించడం వంటి అంశాలపై బీఎల్ఏలకు సూచనలు చేశారు, అలాగే ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతంగా పారదర్శకంగా పూర్తి చేయాలని ప్రతి ఓటరు హక్కు పరిరక్షణలో అప్రమత్తంగా వ్యవహరిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్రయాకుబ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్, సొసైటీ డైరెక్టర్ కిసరి వెంకటేశ్వర్లు, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి రమేష్, బీఎల్ఓ చింతల మౌనిక, కాంగ్రెస్ పార్టీ నాయకులు కిసరి నరేందర్, సిలువేరు కిరణ్, కొలువుల వెంకటేశ్వర్లు, సిలువేరు రవీందర్, చింతల కార్తీక్ రెడ్డి, ఎర్రబెల్లి రమేష్, కీసరి రాజీవ్, గుడికందుల సదానందం, కొలువుల గోపి, కాటబోయిన సాంబయ్య, మెరుగు కిరణ్, మొట్ల లావణ్య, ముద్రబోయిన రాజు, కాట అఖిల్, స్వామిశెట్టి శేఖర్, కాట రాహుల్, నల్లగొండ వంశీ, కొలువుల ఎల్లయ్య, కొలువుల స్వామి, గుండు రవిరాజ్, బన్నే గణపతి, గుడికందుల శీను, అపరాధపు సుమలత, అందె వినోద, తదితరులు పాల్గొన్నారు

## పోరాడే కార్యకర్తకు అండగా ఉంటాం

### సమ్మరాజు ను అభినందించిన కేటీఆర్



**మహాదేవపూర్ జులై 06 (వుదయం ప్రతినిధి)**

అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీ నాయకులు ప్రతిపక్షంలో ఉన్న కార్యకర్తలను తమ పార్టీలోకి చేర్చుకోవడం పరిపాటే కొందరు స్వార్థం కోసం పార్టీలు మారుతుంటారు కానీ ఇక్కడ మాత్రం ఓ కార్యకర్త తన ప్రాణం పోయే వరకు ఒక్క పార్టీలోనే ఉంటానంటూ అదికార పార్టీ నాయకుల మైండ్ బ్లాస్ట్ అయ్యేలాసమాధానంఇచ్చాడు. మంథని నియోజకవర్గంలోని అన్నారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త సమ్మరాజును కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ పార్టీలో చేరాలంటూ ఒత్తిడి తీసుకురాగా తాను సచ్చినా పార్టీ మారనంటూ సమాధానం ఇచ్చాడు. తన నిబద్ధతను చాటుకున్న సమ్మరాజును కన్నెపల్లి పరిశీలనకు వచ్చిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్‌తో కలిసి ఆయనను కలిసిఅభినందించారు. పోరాడే కార్యకర్తకు అండగా ఉంటామని, రాబోయేరోజుల్లో కార్యకర్తలే పార్టీలో కీలక పాత్ర పోషిస్తారంటూ సమ్మరాజుకు కితాబిచ్చారు.ఈ కార్యక్రమంలో అన్నారం గ్రామ సర్పంచ్ నీర్ల ప్రభాకర్, కాలేశ్వరం దేవస్థానం మాజీ చైర్మన్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాసరావు, బిఆరెస్ పార్టీ నాయకులు ఆన్కారి ప్రకాష్, పోతా వెంకటస్వామి, తడకల రమేష్, కూరతోటరాకేష్, కూరతోట శ్రీహరితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## వడ్లకొండలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ ప్రక్రియను పరిశీలన

### అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా శ్రద్ధ వహించాలి: పర్వతగిరి తహసీల్దార్ టీ. వెంకటస్వామి



**పర్వతగిరి, జూలై 06 (వుదయం ప్రతినిధి):**

అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని పర్వతగిరి తహసీల్దార్ టీ. వెంకటస్వామి అన్నారు. పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రాంలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ ప్రక్రియను సోమవారం తహసీల్దార్ టీ. వెంకటస్వామి గ్రామ సర్పంచ్ డెక్క సునీత – కుమార్, ఉప సర్పంచ్ బాల్లే రాజు లతో కలిసి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా బి ఎల్ ఓ, సీ ఎచ్. రమేష్, బి ఎల్ ఏ, ఎన్. రజిత కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరిస్తూ మ్యాపింగ్, అన్‌మ్యాపింగ్ ప్రక్రియను క్షుణ్ణంగా సమీక్షించారు. అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి విడిచిపోకుండా చూడాలని, ప్రతి దరఖాస్తును ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పరిశీలించి పెండింగ్ లేకుండా త్వరితగతిన బిఎల్ఓ లు సక్రమంగా వ్రాసి పూర్తి చేయాలని సూచించారు. తహసీల్దార్ స్వయంగా ఇంటింటికీ వెళ్లి ఎస్ ఐ ఆర్, ప్రక్రియను పర్యవేక్షిస్తూ ఓటర్ల వివరాలను పరిశీలించడంతో అధికారులు, సిబ్బంది కూడా మరింత అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారని స్థానికులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి వాణి, గ్రామపంచాయతీ ఆఫీసర్ వెంకటయ్య, వార్డు సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అత్తి కుమార్ , బిఆర్ఎస్ నాయకులు కోదాటి కుమార్ రావు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


## అక్రమ ఇసుక రవాణాను అడ్డుకున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర



**జయశంకర్ భూపాలపల్లి (టేకుమట్ల) జులై 06(వుదయం జిల్లా ప్రతినిధి)**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం, బూర్గుపల్లి గ్రామంలోని మానేరు వాగులో జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాపై ప్రజలు, ప్రజాప్రతినిధుల నుంచి అందిన సమాచారం మేరకు భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి సోమవారం సంఘటన స్థలాన్ని సందర్శించారు.కొడవటంచ్చ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయ అభివృద్ధి పేరుతో అనుమతి లేకుండా వాగు నుంచి ఇసుక తరలిస్తున్న లారీలను ఆయన అడ్డుకుని అధికారులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా గండ్ర మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి పేరుతో ఇసుకను ప్రయివేట్ కాంట్రాక్టర్లకు కమిషన్లకు ఆశపడి దారాదత్తం చేస్తున్న తీరుపై మండిపడ్డారు.వాగులో నుంచి ఇసుక తవ్వకాలకు ఎవరి ప్రమేయంతో మీరు అనుమతి ఇచ్చారని తహసీల్దార్, సీఐలను ప్రశ్నించారు అనుమతి లేకుండా భారీ స్థాయిలో ఇసుక రవాణా జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దురదృష్టకరమని విమర్శించారు. ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఇసుక మాఫియా విచ్చలవిడిగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని, ఇసుక తరలిస్తున్న లారీలను సీజ్ చేసి బాధ్యులపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రజా సంపదను కొల్లగొట్టే అక్రమ ఇసుక దందాను బీఆర్ఎస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని స్పష్టం చేశారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి అక్రమాలను పూర్తిగా అరికట్టాలని కోరారు. లేకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను కలుపుకుని పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర తో టేకుమట్ల, చిట్యాల, మొగుళ్ళపల్లి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి వినతులను త్వరగా పరిష్కరించాలి– జిల్లా కలెక్టర్



**జనగాం, జులై 06 (వుదయం ప్రతినిధి):**

జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, వారిలో నమ్మకం కలిగించేలా జిల్లా అధికారులు కృషిచేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోంతో కలిసి ఆయన 'ప్రజావాణి' కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలనుంచి స్వయంగా అర్జీలను స్వీకరించి, సమస్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజల వినతులను పెండింగ్‌లో పెట్టకుండా, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి పారదర్శకంగా పరిష్కరించాలన్నారు. అర్జీదారులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని స్పష్టం చేశారు.ఈనాటి ప్రజావాణికి మొత్తం 396 వినతులు వచ్చాయి. జనగాం మండలం వెంకిర్యాలకు చెందిన రామగుండం పద్మ ఇందిరమ్మ ఇల్లు కావాలని దరఖాస్తు చేసుకున్నారు. భూమి వివరాల నమోదు: దేవరుప్పుల మండలం నిర్మలకు చెందిన అంగల మనోహర్ రెడ్డి.. సర్వే పూర్తయిన తన భూమి వివరాలను పాస్ బుక్‌లో పూర్తిగా నమోదు చేయాలని కోరారు. అంత్యోదయ కార్డు: జనగాం మండలం ఇప్పగూడెంకు చెందిన శ్రీకాంత్ అనే అంధుడు తనకు అంత్యోదయ కార్డు మంజూరు చేయాలని విన్నవించారు.

## బాధితుల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి: వరంగల్ సీపీ శ్వేత



**హనుమకొండ క్రైం, జూలై 06 (వుదయం ప్రతినిధి) :**

పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుపై అధికారులు, సిబ్బంది వెంటనే స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ ఆదేశించారు. కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం సోమవారం ఆమె తొలిసారిగా హనుమకొండ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలు, రికార్డులు, స్వాధీనం చేసుకున్న వాహనాలను పరిశీలించి కేసుల పురోగతిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. పోలీసులు ప్రజల సేవకులనే భావనతో పనిచేయాలని, బాధితులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి ఫిర్యాదు అందిన వెంటనే రసీదు ఇవ్వాలని సూచించారు. స్టేషన్‌కు వచ్చేవారిని వేచి ఉంచకుండా చూడాలని, ముఖ్యంగా రాత్రి వేళల్లో వచ్చే అత్యవసర ఫిర్యాదులపై సిబ్బంది అప్రమత్తంగా ఉండి తక్షణ చర్యలు చేపట్టాలన్నారు.

# కొయ్యూరు ఎస్ఐ మహేందర్‌కు సన్మానం



**మల్హార్, జూలై 6 (వుదయం ప్రతినిధి):**
మల్హర్ మండలంలోని కొయ్యూరు పోలీస్ స్టేషన్‌లో ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ మహేందర్‌ను తాడిచర్ల కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కేసారపు చంద్రయ్య శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కేసారపు చంద్రయ్య మాట్లాడుతూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ పారదర్శకంగా విధులు నిర్వహించాలని ఆకాంక్షించారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు గ్రామీణ ప్రాంత ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేలా సేవలందించాలని కోరారు.సన్మానానికి స్పందించిన ఎస్ఐ మహేందర్ కృతజ్ఞతలు తెలియజేస్తూ, చట్టానికి లోబడి ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించేందుకు కట్టుబడి పని చేస్తానని తెలిపారు. ప్రజల సహకారంతో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు.

# కేంద్ర విద్యాలయానికి 10 ఎకరాల భూమి కేటాయించాలి...

### నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్



**జగిత్యాల, జులై 03 (వుదయం ప్రతినిధి)**
జగిత్యాలలో ఏర్పాటు కానున్న కేంద్ర విద్యాలయానికి తెలంగాణ ప్రభుత్వం 5 ఎకరాల భూమిని కేటాయించడం స్వాగతించదగ్గ నిర్ణయమని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ తెలిపారు. అయితే విద్యార్థుల భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని భూ కేటాయింపును 10 ఎకరాలకు పెంచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి లేఖ రాసినట్లు వెల్లడించారు కేంద్ర విద్యాలయ సంఘం (కేవీస్) నిబంధనల ప్రకారం 5 ఎకరాలు కనీస అవసరమే కాగా మెట్రో నగరాల వెలుపల ఉన్న కేంద్ర విద్యాలయాలకు 10 ఎకరాలు అనువైన ప్రమాణమని ఆయన పేర్కొన్నారు. అదనపు భూమి ఉంటే విశాలమైన తరగతి గదులు ప్రయోగశాలలు క్రీడా మైదానాలు భవిష్యత్తు విస్తరణకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించే అవకాశం ఉంటుందని వివరించారు. జగిత్యాల జిల్లా విద్యార్థులకు నాణ్యమైన విద్యా వాతావరణం అందించాలనే ఉద్దేశంతో గతంలోనే 10 ఎకరాల భూమి కేటాయించాలని కోరిన విషయాన్ని గుర్తు చేసిన ఎంపీ ధర్మపురి అరవింద్ విద్యార్థుల దీర్ఘకాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని పునఃపరిశీలించి భూ కేటాయింపును 10 ఎకరాలకు పెంచాలని విజ్ఞప్తి చేశారు.

# సామాజిక న్యాయానికి ప్రతీక బాబు జగ్జీవన్ రామ్

**ధర్మపురిలో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు**

**చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన**

**మంత్రి లక్ష్మణ్ కుమార్**



**ధర్మపురి, జూలై 6 (వుదయం ప్రతినిధి):**
దేశ రాజకీయాల్లో విశిష్ట నాయకుడిగా,సామాజిక న్యాయం కోసం నిరంతరం శ్రమించిన మహోన్నత వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కొనియాడారు. బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సంద ర్భంగా సోమవారం ధర్మపురిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి మంత్రి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి, సమాన హక్కుల సాధన కోసం జగ్జీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. సమాజంలో వెనుక బడిన వర్గాలకు అండగా నిలిచి,వారి హక్కుల కోసం పోరాడిన ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమన్నారు. జగ్జీవన్ రామ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసు కుని,సామాజిక సమానత్వం,సమగ్ర అభివృద్ధి దిశగా ప్రతి ఒక్కరూ అడుగు లు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయం చైర్మన్ సంఘనబట్ల.దినేష్, మున్సిపల్ చైర్మన్ వేముల.నాగలక్ష్మి , మండల అధ్య క్షుడు చిలుముల. లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు వేముల.రాజేష్, కౌన్సిలర్లు, ఆయా గ్రామాల సర్పంచ్ లు,నాయ కులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాగి జావా ఆరోగ్యానికి ఎంతో శ్రేయస్కరం

**యువత స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకోవాలి**

**వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అంకరి కుమార్**



**మంథని, జూలై 6: (వుదయం ప్రతినిధి)**
ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండేందుకు రాగి జావా ఎంతగానో దోహదపడుతుందని వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అంకరి కుమార్ పేర్కొన్నారు. సోమవారం మంథని పట్టణం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో యువ నిరుద్యోగి గాజుల సురేష్ ఏర్పాటుచేసిన రాగిజావను వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అంకరి కుమార్ సభ్యులతో కలిసి ఘనంగా ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకొని సరికొత్త ఆలోచనలతో జీవితంలో ఎదిగేందుకు ప్రణాళికలు చేపట్టాలని పేర్కొన్నారు. యువత అనుకుంటే ఏదైనా సాధించవచ్చు అని, సొంతగా ఎదిగేందుకు పట్టుదల అవసరమని ఆయన తెలిపారు. గాజుల సురేష్ పట్టుదలతో ఏర్పాటు చేసిన జావా పంపిణీ కార్యక్రమం నిజంగా హర్షించదగ్గదని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కాళేశ్వర దేవస్థాన చైర్మన్ మోహన్ శర్మ, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పోతరాజు సమ్మయ్య, ఉపాధ్యక్షుడు బర్ల సంపత్, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు వోల్లాల విజయ్ కుమార్, గంధం ఆంజనేయులు, వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాంపల్లి రమేష్, మారం సత్యనారాయణ రెడ్డి, సిలివేరి రవీందర్, శ్రీనివాస్, దొరగొర్ల రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంచిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



**కరీంనగర్ జులై 06 (వుదయం ప్రతినిధి):**
గన్నేరువరం మండలానికి చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కింద మంజూరైన చెక్కులను మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డా. కవ్వంపల్లి సత్యనారాయణ సోమవారం పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు ఆయన స్వయంగా చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఆపద సమయంలో అండగా నిలిచేందుకే ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం అందిస్తున్నామని చెప్పారు.గన్నేరువరం మండలానికి 26వ విడతలో భాగంగా 50 మంది లబ్ధిదారులకు రూ.18,66,500 మంజూరు కాగా, లబ్ధిదారులకు ఇప్పుడు చెక్కుల రూపంలో అందజేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలు, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. అనారోగ్యం, ప్రమాదాలు వంటి వైద్య చికిత్స కోసం అప్పుల పాల వకుండా, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందని చెప్పారు.ప్రజా సమస్యల పరిష్కారానికి, సంక్షేమ పథకాల అమలుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గన్నేరువరం ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, తహశీల్దార్ ఇప్ప నరేందర్, బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొడ్డు సునిల్, మాజీ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, పార్టీ నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, అలువాల కోటి, జె.మన్మోహన్ రావు, మాతంగి అనిల్, చింతల శ్రీధర్ రెడ్డి, రాజేశ్వరి, న్యాత జీవన్, మాదరి శ్రీనివాస్, మార్కం మల్లేశ్, మల్ రెడ్డి, తిరుపతి, సంగు వేణు, డి.మల్లేశం, సంతోష్ తోపాటు వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ గ్రామశాఖల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రూ.100 కోట్ల ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణం వెంటనే ప్రారంభించాలి

**ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన**

**స్వచ్ఛంద సంఘాల ఐక్యవేదిక**



**పెద్దపెల్లి, జూలై 6 (వుదయం కరెస్పాండెంట్):**
రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో 100 పడకల ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం 2018లోనే సుమారు రూ.100 కోట్ల నిధులు మంజూరు చేసినప్పటికీ, ఇప్పటికీ స్థల సేకరణ, నిర్మాణ పనులు ప్రారంభం కాకపోవడంతో తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతూ రామగుండం స్వచ్ఛంద సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ప్రతినిధులు మద్దెల దినేష్, దుర్గం నగేష్, గోలివాడ చంద్రకళ మాట్లాడుతూ, ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు, అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఎనిమిదేళ్లుగా ఆస్పత్రి నిర్మాణం ఆలస్యమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల అసంఘటిత రంగ కార్మికులతో పాటు లక్షలాది మంది కార్మికులు నాణ్యమైన ఈఎస్ఐ వైద్య సేవలకు దూరమవుతున్నారని పేర్కొన్నారు.దేశానికి బొగ్గు, విద్యుత్, ఎరువుల ఉత్పత్తిలో కీలక పాత్ర పోషిస్తున్న రామగుండం వంటి ప్రధాన పారిశ్రామిక ప్రాంతానికి ఇప్పటికీ పూర్తి స్థాయి ఈఎస్ఐ ఆస్పత్రి అందుబాటులోకి రాకపోవడం విచారకరమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం స్థలానికి ఆమోదం తెలిపినప్పటికీ జిల్లా స్థాయిలో జాప్యం కారణంగా నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదని ఆరోపించారు.100 పడకల ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణం పూర్తయితే వేలాది మంది కార్మికులు, వారి కుటుంబాలకు ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని, పారిశ్రామిక ప్రాంతంలో ఆరోగ్య సదుపాయాలు మరింత మెరుగుపడతాయని పేర్కొన్నారు.అందువల్ల ఆస్పత్రి నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణ ప్రక్రియను తక్షణమే పూర్తి చేసి, రూ.100 కోట్లతో చేపట్టనున్న నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ప్రజావాణి ద్వారా జిల్లా కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కంది సుజాత, కొండు రమాదేవి, వై. లెనిన్, కె. రవి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగం రాలేదని మనస్తాపంతో వివాహిత ఆత్మహత్య

**సహచరులతో పోల్చుకుని తీవ్ర ఆందోళన**

**బావిలో దూకి తనువు చాలించిన లలిత**

**ధర్మపురి మండలం గాదేపల్లిలో విషాదం**



**ధర్మపురి,జూలై 6(వుదయం ప్రతినిధి):**
తనతో పాటు చదువుకున్న వారు ఉద్యోగాల్లో స్థిరపడగా,తనకు ఉ ద్యోగం రాలేదనే మనస్తాపంతో ఓ వివాహిత బావిలో దూకి ఆత్మ హత్య చేసుకున్న విషాద సంఘ టన ధర్మపురి మండలం గాదేపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీ సులు తెలిపిన వివరాల ప్రకారం గాదేపల్లి గ్రామానికి చెందిన అర్గు ల లలిత (29) పీజీ వరకు చదువుకుంది. ఆమెకు 2020లో వివా హమైంది.పీజీ పూర్తి చేసిన లలిత ఎలాగైనా ఉద్యోగం సాధించాలనే పట్టుదలతో పలుమార్లు పోటీ పరీక్షలు రాసింది. అయితే ఎంత ప్రయత్నించినా ఉద్యోగం రాక పోవడం తో తీవ్ర నిరాశకు లోనైంది.ఇదే సమ యంలో తనతో పాటు చదువుకున్న స్నేహితులు, సహచరులు వివిధ రంగాల్లో ఉద్యోగాలు సాధించి స్థిర పడటా న్ని చూసి లలిత తీవ్ర మానసిక ఆందోళనకు గురైంది. ఎదుటివారి జీవితాలతో తనను తాను పోల్చుకుంటూ కొంతకాలంగా తీవ్ర మన స్తాపంతో గడుపుతోంది.ఈ క్రమం లోనే సోమవారం రాత్రి కుటుంబ సభ్యులం దరూ నిద్రిస్తున్న సమ యంలో లలిత తీవ్ర నిర్ణయం తీసుకుంది.ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి, నివాసానికి సమీపంలోనే ఉన్న ప్రభుత్వ మంచి నీటి బావిలోకి దూకి ప్రాణాలు విడిచింది.ఉదయం గమనించిన కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. మృతురాలి తల్లి లింగవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై జి.మహే ష్‌కేసు నమోదు చేసుకుని,మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి దర్యాప్తు జరుపుతున్నారు. ఉన్నత చదు వులు చదివి, ఉజ్వల భవిష్యత్తు ఉన్న యువతి ఇలా అనంత లోకాలకు వెళ్లడంతో గాదేపల్లి గ్రామం లో విషాద ఛాయలు అలముకున్నాయి.

# ప్రజావాణిలో 80 దరఖాస్తులు స్వీకరణ

**అర్జీలను సత్వరమే పరిష్కరించాలి:**

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**



**కామారెడ్డి, జూలై 6 (వుదయం ప్రతినిధి):**
ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన 80 దరఖాస్తులను స్వీకరించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారులను కలెక్టర్ స్వయంగా వారి సమస్యలను తెలుసుకున్నారు. అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులకు పంపిస్తూ, వాటిని ప్రాధాన్యతతో పరిశీలించి నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం పెండింగ్ దరఖాస్తులపై ఆరా తీశారు. తహసీల్దార్ లు, ఆయాశాఖల అధికారులు ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులతో పాటు, ఆయా సంక్షేమ, అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని, ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం ఉండరాదని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు విక్టర్, ఎన్వి గిరి, పీడీసీ రవితేజ, డిఆర్వో పాండు, జడ్పీ సీఈఓ చందర్, జిల్లా స్థాయి అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు అడుగులు వేయాలి

**ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్**

**కామారెడ్డి, జూలై 6 (వుదయం ప్రతినిధి):**
రాష్ట్రంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు రైతులు సంప్రదాయ పంటలతో పాటు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పిలుపునిచ్చారు.కామారెడ్డి జిల్లాలోని తన సొంత వ్యవసాయ క్షేత్రంలో వరి సాగు చేస్తున్న 12 ఎకరాల భూమిలో వరి పంటను నిలిపివేసి ఆయిల్ ఫామ్ సాగును ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. రైతులకు కేవలం సూచనలు ఇవ్వడం మాత్రమే కాకుండా, తానే ఆచరించి చూపాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నానని చెప్పారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ, రాష్ట్రంలో భూగర్భ జలాల పరిరక్షణ, నీటి వినియోగం తగ్గింపు, రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా ప్రభుత్వం ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహిస్తోందన్నారు. ముఖ్యంగా ఆయిల్ ఫామ్ వంటి వాణిజ్య పంటలకు భవిష్యత్తులో మంచి మార్కెట్‌తో పాటు స్థిరమైన ఆదాయం లభించే అవకాశాలు ఉన్నాయని వివరించారు.ప్రస్తుతం వరి సాగులో సాగునీటి వినియోగం అధికంగా ఉండటంతో పాటు ఉత్పత్తి వ్యయం కూడా పెరుగుతోందని, మారుతున్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని రైతులు నీటిని ఆదా చేసే పంటల సాగుపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఆయిల్ ఫామ్ సాగు ద్వారా దీర్ఘకాలికంగా అధిక ఆదాయం పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా మార్కెట్ అవసరాలకు అనుగుణంగా పంటల వైవిధ్యాన్ని పెంచుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు కూడా రైతులకు శాస్త్రీయ సలహాలు అందిస్తూ ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పించాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, వ్యవసాయాన్ని మరింత లాభదాయకంగా మార్చేందుకు అవసరమైన ప్రోత్సాహకాలు, సాంకేతిక సహకారం అందిస్తోందన్నారు. రైతులు ప్రభుత్వ సూచనలను సద్వినియోగం చేసుకుని అధిక దిగుబడులు, మెరుగైన ఆదాయం సాధించాలని ఆకాంక్షించారు.రైతుల్లో విశ్వాసం పెంపొందించడమే తన లక్ష్యమని, అందుకే ముందుగా తన వ్యవసాయ క్షేత్రంలోనే పంట మార్పు చేపట్టానని షబ్బీర్ అలీ తెలిపారు. రైతులు కూడా భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆయిల్ ఫామ్ వంటి ప్రత్యామ్నాయ పంటలను పరిశీలించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ నిధులతో నిర్మించిన ప్రెస్ క్లబ్ అందరూ జర్నలిస్టులదే

**అన్ని జర్నలిస్టు సంఘాలకు సమాన అవకాశాలు కల్పించాలి**

**కలెక్టర్‌కు టీయూడబ్ల్యూజే (హెచ్-143) వినతి**



**వేములవాడ, జూలై 06 {వుదయం ప్రతినిధి}:**
వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ నిధులతో నిర్మించిన ప్రెస్ క్లబ్ భవనాన్ని అన్ని జర్నలిస్టు సంఘాల సభ్యులు సమానంగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ టీయూడబ్ల్యూజే (హెచ్-143) వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొలిపాక నరసయ్య, ప్రధాన కార్యదర్శి సయ్యద్ అలీ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలోజిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వేములవాడ ప్రెస్ క్లబ్ భవనం ప్రభుత్వం కేటాయించిన స్థలంలో ప్రభుత్వ నిధులతో నిర్మించబడిన జర్నలిస్టుల అందరి ఆస్తి అని పేర్కొన్నారు. ఈ భవనం ఏ ఒక్క జర్నలిస్టు సంఘానికి మాత్రమే పరిమితం కాకుండా,వేములవాడ ప్రాంతంలోని అన్ని జర్నలిస్టుల వృత్తిపరమైన అవసరాలు, సమావేశాలు,శిక్షణా కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాల నిర్వహణ కోసం ఏర్పాటు చేయబడిందని వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రభుత్వ నిధులతో నిర్మించిన ప్రెస్ క్లబ్ భవనాన్ని ఏ ఒక్క సంఘానికే పరిమితం చేయకుండా, గుర్తింపు పొందిన వేములవాడ ప్రాంతంలోని అన్ని జర్నలిస్టు సంఘాల సభ్యులు ఎలాంటి వివక్ష లేకుండా వినియోగించుకునేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. జర్నలిస్టుల ఆస్తుల నిర్వహణలో పారదర్శకత, సమానత్వం, వివక్ష రహిత విధానం అమలయ్యేలా జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టాలని టీయూడబ్ల్యూజే (హెచ్-143) విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ సభ్యులు జితేందర్, ఉపాధ్యక్షులు సిహెచ్.దేవరాజు, విష్ణు, జబ్బార్, పంపరి నాగరాజు,ఫాహద్, జిల్లా రమేష్, కముటాల విజయ్, చౌటుపల్లి వెంకటేష్, షబ్బీర్, ఇమ్రాన్, అజర్ లు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డేలో 32 ఫిర్యాదుల స్వీకరణ

**బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యం: ఎస్పీ మహేష్ బి. గితే**



**రాజన్న సిరిసిల్ల, జూలై 06 : {వుదయం ప్రతినిధి}:**
ప్రజల సమస్యలను సత్వరంగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలనే లక్ష్యంతో ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డేలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి మొత్తం 32 ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం ఆయా పోలీస్ స్టేషన్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడిన ఎస్పీ, ఫిర్యాదులను చట్టపరంగా త్వరితగతిన విచారించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలకు పోలీస్ సేవలను మరింత చేరువ చేయడంతో పాటు వారి సమస్యలను వేగంగా పరిష్కరించడమే పోలీస్ శాఖ లక్ష్యమన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి వినతులు, ఫిర్యాదులను స్వీకరించి అవసరమైతే క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి చట్ట ప్రకారం న్యాయం జరిగేలా చూడాలని సూచించారు.గ్రీవెన్స్ డేలో స్వీకరించిన ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో నమోదు చేసి, వాటి పరిష్కార ప్రక్రియను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని తెలిపారు.

ప్రజలు నేరుగా తమ సమస్యలను పోలీస్ అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా వీలైనంత త్వరగా వాటికి పరిష్కారం చూపేలా చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ మహేష్ బి. గితే పేర్కొన్నారు.

# ప్రజావాణికి 131 ఫిర్యాదులు



**నిజామాబాద్, జూలై 06 :**
ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 131 ఫిర్యాదులు అందాయి. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్, భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీఆర్ఓ గీత, జిల్లా పరిషత్ సీఈఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్, డీఆర్డీఓ సాయన్న, నిజామాబాద్ ఏసీపీ ప్రకాష్‌లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలి: జిల్లా కలెక్టర్



**నిర్మల్ జిల్లా 6 జూలై, (వుదయం ప్రతినిధి)**
ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయన స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను కలెక్టర్ కు సమర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ, ఉద్యోగులందరూ తప్పనిసరిగా ప్రతి రోజూ ముఖ గుర్తింపు హాజరు నమోదు చేయాలని ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## క్షిపణుల తయారీలోకి అదానీ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్

అదానీ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్.. మధ్యప్రదేశ్‌లోని శివపురిలో దక్షిణాసియాలోనే అతి పెద్ద ప్రైవేటు క్షిపణుల తయారీ వ్యవస్థను తీసుకురాబోతోంది. ఇందుకోసం రూ.2,500 కోట్ల పెట్టుబడులు పెడుతోంది. ఇక్కడ ముడి పదార్థాల నుంచి, పూర్తి స్థాయి వ్యవస్థల వరకు క్షిపణుల తయారీకి సంబంధించిన పూర్తి వాల్యూ చెయిన్ ఉంటుందని తెలుస్తోంది. మన దేశంలో ప్రైవేటు రంగంలో రాబోతున్న తొలి క్షిపణుల కేంద్రం ఇదే. దేశంలో రక్షణ పరికరాల ఉత్పత్తి పెంచడం, వేలమందికి ఉద్యోగాలు సృష్టించడం లక్ష్యంగా ఈ ప్రాజెక్టు ఉంది. మూడేళ్లలో ఈ ప్రాజెక్టులో రూ.2,500 కోట్లు పెట్టుబడి పెట్టనున్నట్లు అదానీ గ్రూప్ డైరెక్టర్ జీత్ అదానీ తెలిపారు.




# టాటా స్టీల్ రూ.20,000 కోట్ల పెట్టుబడులు




టాటా స్టీల్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2026-27)లో సుమారు రూ.20,000 కోట్ల పెట్టుబడులు పెట్టాలని యోచిస్తోంది. ఇందులో 60% దేశీయ వ్యాపార కార్యకలాపాలకు వినియోగించనుంది. 2025-26లో సంస్థ వెచ్చించిన రూ.14,559 కోట్ల మూలధన వ్యయం కంటే ఇది సుమారు 38% అధికమని టాటా స్టీల్ సీఈఓ, ఎండీ టీవీ నరేంద్రన్, కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ముఖ్య ఆర్థిక అధికారి (సీఎఫ్ఓ) కౌశిక్ ఛటర్జీ వెల్లడించారు. టాటా స్టీల్ వార్షికంగా 36 మిలియన్ టన్నులకు (ఎంటీపీఏ) పైగా ఉక్కు ఉత్పత్తి సామర్థ్యం కలిగి ఉంది. మనదేశంలో 27.35 మిలియన్ టన్నులు (ఎంటీ), నెదర్లాండ్స్‌లో 7 ఎంటీ, థాయ్‌లాండ్‌లో 1.7 ఎంటీ కేంద్రాలున్నాయి. పరివర్తన దశలో ఉన్న యూకేలోని 3.2 ఎంటీ ఇందులో కలప లేదు. దీర్ఘకాలంలో తమ సామర్థ్యాన్ని 50 ఎంటీలకు పైగా పెంచుకోవాలన్నది కంపెనీ లక్ష్యం. మన దేశంలో 12 ఎంటీలకు పైగా సామర్థ్యాన్ని అదనంగా చేర్చ డానికి కంపెనీ ప్రణాళికలు రూపొందించింది.

మన దేశంలో కంపెనీకి జంషెడ్‌పూర్‌లో 11 ఎంటీపీఏ సామర్థ్యం కలిగిన ఉక్కు ప్లాంటు ఉన్నాయి. జార్ఖండ్‌లోని గమ్హరియాలో 1 ఎంటీపీఏ సామర్థ్యం గల ప్లాంటు ఉంది. ఒడిశాలోని కళింగనగర్‌లో కంపెనీకి 9 ఎంటీపీఏ ఉత్పత్తి సామర్థ్యం ఉంది. ఇందులో దివాలా పరిష్కార ప్రక్రియ ద్వారా స్వాధీనం చేసుకున్న నీలాచల్ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (ఎన్ఐఎన్ఎల్) కూడా భాగంగా ఉంది. ఒడిశాలోని మెరమండలిలో 5.6 ఎంటీపీఏ సామర్థ్యం కలిగిన ప్లాంటును కూడా టాటా స్టీల్ నిర్వహిస్తోంది.

# నాలుగో రోజు లాభాల్లోనే.. సెన్సెక్స్



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. చమురు ధరలు తగ్గుముఖం పట్టడం, క్యూ1 ఫలితాలపై ఆశావహ దృక్పథం పాజిటివ్ సెంటిమెంట్‌కు కారణమైంది. ముఖ్యంగా ఆటో, రియల్టీ, ఆయిల్ అండ్ గ్యాస్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు రాణించాయి. ఈ క్రమంలో వరుసగా నాలుగో రోజూ సూచీలు లాభాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 521 పాయింట్లు లాభపడగా.. నిఫ్టీ 24,400 పాయింట్ల పైకి ఎగబాకింది. నిఫ్టీ 159.50 పాయింట్ల లాభంతో 24,430.35 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ 30 సూచీలో హెచ్‌డీఎఫ్‌సీ, మహీంద్రా అండ్ మహీంద్రా, బీఈఎల్, రిలయన్స్, ఐసీఐసీఐ, మారుతీ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. కోటక్, టీసీఎస్, బజాజ్ ఫిన్‌సర్వ్ లిమిటెడ్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, అదానీ పోర్ట్స్, హెచ్‌సీఎల్ టెక్ షేర్లు నష్టాలను చవిచూశాయి. డాలరుతో పోలిస్తే రూపాయి విలువ 95.38గా ఉంది. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 71.50 డాలర్ల వద్ద కొనసాగుతోంది. బంగారం ఔన్స్ ధర 4,148.34 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## 9 కీలక ఖనిజ బ్లాకుల వేలం రద్దు

పెట్టుబడిదార్ల నుంచి తక్కువ స్పందన రావడం, అర్హత గల బిడ్డర్ల కొరత కారణంగా చూపుతూ.. ప్రభుత్వం9 కీలక, వ్యూహాత్మక ఖనిజ బ్లాకుల వేలాన్ని రద్దు చేసింది. ఏడో విడత వేలంలో ఈ బ్లాకులను ఉంచారు. దేశ ఇంధన



భద్రత, స్వచ్ఛ సాంకేతిక తయారీ, దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించుకోవడం వంటి లక్ష్యాలపై చేస్తున్న ప్రయత్నాలకు ఇది ఇబ్బంది కలిగించే అంశమే. సాంకేతిక సంక్లిష్టతలు, అధిక మూలధన వ్యయాలు, నియంత్రణ అనిశ్చితులే, బిడ్డింగ్‌పై ఆసక్తి తగ్గించాయని చెబుతున్నారు. ఖనిజ ఆస్తుల్లోకి ప్రైవేటు పెట్టుబడులను ఆకర్షించడంలో ఉన్న సవాళ్లనూ ఇది ఎత్తి చూపింది. గతం లో కూడా ప్రభుత్వం అనేక కీలక, వ్యూహాత్మక ఖనిజ బ్లాకుల వేలం ప్రక్రియలను రద్దు చేసింది. మొదటి విడత లో 13, రెండో విడత లో 14, మూడో విడతలో 3, నాలుగో విడతలో 11, అయిదో విడతలో 5, ఆరో విడతలో 11 బ్లాకులు ఇలానే అయ్యాయి. తాజా విడతలో ఎటువంటి బిడ్లూ దాఖలు కానందున.. రెండు ఖనిజ బ్లాకుల వేలం ప్రక్రియ రద్దు చేస్తున్నట్లు గనుల మంత్రిత్వ శాఖ తెలిపింది. మజౌలి టైటానియం, వెనేడియం అండ్ అల్యూమినస్ లాటరైట్ బ్లాక్, ఆర్‌పీఎంబీ దేగానా టంగ్‌స్టన్, లిథియం, అనుబంధ ఖనిజాల బ్లాక్‌లు ఇందులో ఉన్నాయి. ఈ రెండు బ్లాకులు మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో ఉన్నాయి. సాంకేతికంగా అర్హత కలిగిన బిడ్డర్ల సంఖ్య మూడు కంటే తక్కువగా ఉండటంతో, మరో 7 ఖనిజ బ్లాకుల వేలం ప్రక్రియను రద్దు చేసినట్లు ప్రభుత్వం పేర్కొంది.

# స్వల్పంగానే ఆగస్టులో చమురు ఉత్పత్తి పెంపు



ఆగస్టులో ముడిచమురు ఉత్పత్తిని స్వల్పంగా పెంచేందుకు చమురు అధికంగా ఎగుమతి చేసే ఒపెక్+ దేశాలు అంగీకరించాయి. వచ్చే నెలలో తమ రోజువారీ ఉత్పత్తిని అదనంగా 1,88,000 బ్యారెళ్ల మేర పెంచాలని సౌదీ అరేబియా, రష్యా నేతృత్వంలో సమావేశమైన 7 ప్రధాన దేశాలు నిర్ణయించాయి. కొన్ని సంవత్సరాల క్రితం విధించుకున్న ఉత్పత్తి కోతలను పూర్తిగా ఎత్తివేయాలనే ఒపెక్+ ప్రణాళికలో భాగంగానే తాజా నిర్ణయం తీసుకున్నారు. ఇరాన్ యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు ఒపెక్+ తమ కోటాను రోజుకు 9,40,000 బ్యారెళ్ల మేర పెంచాయి. ప్రపంచ చమురు డిమాండ్‌లో ఇది 1 శాతానికి సమానం. 2023లో ధరలను స్థిరంగా ఉంచడం కోసం ఉత్పత్తి కోతలను చేపట్టగా, గిరాకీ పెరిగాక.. ఉత్పత్తి పెంచుతూ వస్తున్నారు. సెప్టెంబరులో మరోసారి పెంపుతో ఉత్పత్తి కొవిడ్ ముందుస్థాయికిచేరుతుంది. అమెరికా – ఇరాన్ మధ్య కుదిరిన తాత్కాలిక శాంతి ఒప్పందం విజయవంతంగా కొనసాగితే, రాబోయే రోజుల్లో మార్కెట్‌లోకి మరింత చమురు సరఫరా అందుబాటులోకి రానుంది.

# త్వరలో మొబైల్ రీఛార్జ్‌లు భారం..

ఫోన్ రీఛార్జ్ ప్లాన్ ధరలను మరోసారి పెంచేందుకు టెలికాం కంపెనీలు సిద్ధమవుతున్నాయి. మొబైల్ టారిఫ్‌లు 12–15 శాతం పెంచే అవకాశం ఉందని సెంట్రమ్ ఇన్‌స్టిట్యూషనల్ రీసెర్చ్ వెల్లడించింది. టెలికాం మార్కెట్‌లో పోటీ తగ్గడంతో పెంపునకు అనుకూల పరిస్థితులు నెలకొన్నాయని అభిప్రాయపడింది. రానున్న 3–4 నెలల్లో ఈ పెంపు ఉండొచ్చని అంచనా వేసింది. 5జీ నెట్‌వర్క్ విస్తరణ కోసం చేసిన ఖర్చును తిరిగి రాబట్టడానికి టెలికాం కంపెనీలు త్వరలో ఛార్జీలు పెంచొచ్చని ఇప్పటికే అంచనాలున్నాయి. ఈ క్రమంలో సెంట్రమ్ కూడా ఇదే తరహా అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. దేశీయ టెలికాం మార్కెట్‌లో రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్ కంపెనీలు తమ హవాను కొనసాగిస్తున్నాయి. ప్రతి నెలా కొత్త సబ్‌స్క్రైబర్లను ఆకర్షించడంలో ముందు వరుసలో ఉంటున్నాయి. మరో ప్రైవేటు టెలికాం కంపెనీ వొడాఫోన్ ఐడియా కూడా కొత్త యూజర్లను చేర్చుకుంటున్నప్పటికీ.. జియో,




ఎయిర్‌టెల్‌తో పోల్చినప్పుడు ఈ అంతరం ఎక్కువగా ఉంటోంది. త్రైమాసిక ప్రాతిపదికన చూసినప్పుడు జియోకు కొత్తగా సగటున 70 లక్షల మంది చందాదారులు చేరొచ్చని, భారతీ ఎయిర్‌టెల్‌ను 50 లక్షల మంది ఎంచుకోవచ్చని పేర్కొంది. వొడాఫోన్ ఐడియాలో 2 లక్షల సబ్‌స్క్రైబర్లు చేరొచ్చని నివేదిక తెలిపింది. దేశంలోని 90 శాతానికి పైగా జిల్లాల్లో జియో, ఎయిర్‌టెల్ 5జీ నెట్‌వర్క్‌ను అందిస్తున్నాయి. వొడాఫోన్ ఐడియా కూడా దాదాపు 100 నగరాల్లో తన 5జీ సేవలను విస్తరించింది. వినియోగదారులు 2జీ నుంచి 4G, 5G నెట్‌వర్క్‌లకు మారుతుండడం, పోస్టుపెయిడ్ యూజర్లు పెరుగుతుండడంతో టెలికాం కంపెనీల సగటు ఆదాయం (ARPU) కూడా మెరుగు కానుందని నివేదిక పేర్కొంది. జూన్ త్రైమాసికంలో ARPU 1–1.5% పెరుగుతుందని అంచనా వేసింది. 4జీ, 5జీ వినియోగం పెరుగుతుండటంతో డేటా వినియోగం గణనీయంగా పెరగనుందని తెలిపింది.




## ముగిస్తారా అజేయంగా!



టీజీ20లో లీగ్ దశ చివరికొచ్చింది. అన్ని జట్లూ ఆరేసి మ్యాచ్‌లాడాయి. హైదరాబాద్ ఈ ఛాంపియన్స్ బరిలో దిగిన అన్ని మ్యాచ్‌ల్లోనూ గెలిచి టోర్నీలో ఓటమెరుగని ఏకైక జట్టుగా నిలిచింది. పాయింట్ల పట్టికలో అగ్రస్థానంతో పాటు క్వాలిఫయర్–1లో చోటు ఖాయం చేసుకుంది. ఇప్పుడు అజేయంగా లీగ్ దశను ముగించాలని ఉత్సాహంగా ఉంది ఈ ఛాంపియన్స్. అయితే ప్లే ఆఫ్స్‌లో మిగతా మూడు స్థానాలు ఇంకా ఖరారు కాకపోవడంతో మిగిలిన నాలుగు లీగ్ మ్యాచ్‌లు ఆసక్తి రేపుతున్నాయి. ఈ నేపథ్యంలో సోమవారం ఈ ఛాంపియన్స్‌ను నల్గొండ నైట్స్ (2వ స్థానం) ఢీకొననుంది. టాప్–4లో చోటు దక్కించుకోవాలంటే నైట్స్ (6 మ్యాచ్‌ల్లో 8 పాయింట్లు)కు ఈ మ్యాచ్ కీలకం. ఖమ్మం ఏసెస్ 8 పాయింట్లతో మూడో స్థానంలో ఉండగా.. కరీంనగర్ డైమండ్స్, రంగారెడ్డి రైజర్స్ చెరో 6 పాయింట్లతో వరుసగా 4, 5 స్థానాల్లో ఉన్నాయి.

# మూడో టీ20లో రవి బిష్ణోయ్‌పై వేటు..

యూకే పర్యటనలో టీమ్‌ఇండియాకు ఇప్పటి వరకు ఒక్క విజయం కూడా రాలేదు. శ్రేయస్ నాయకత్వంలో భారత్ నాలుగు మ్యాచులు ఆడింది. ఐర్లాండ్‌తో రెండు టీ20ల్లోనూ ఓటమి తప్పలేదు. ఇక ఇంగ్లాండ్‌తో ఒక మ్యాచ్ రద్దు కాగా.. మరొక దాంట్లో పరాజయం ఎదురైంది. ఈ క్రమంలో మంగళవారం రాత్రి 10 గంటలకు మూడో టీ20 జరగనుంది. ట్రెంట్ బ్రిడ్జ్ వేదికగా తలపడే ఈ మ్యాచ్‌లో తుది జట్టు ఎంపిక అత్యంత కీలకం కానుంది. మరీ ముఖ్యంగా గత మ్యాచ్‌లో ఘోరంగా విఫలమైన రవి బిష్ణోయ్‌ను తప్పించడం ఖాయంగానే కనిపిస్తోంది. మూడో టీ20కి వేదిక ట్రెంట్ బ్రిడ్జ్. ఈ పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలం. అలాగే పేస్ బౌలర్లకు ఆరంభంలో సహకారం లభించనుంది. దీంతో అదనంగా ఉన్న స్పిన్నర్ రవి బిష్ణోయ్‌ను తప్పించి.. మరో ఫాస్ట్ బౌలర్ లేదా పేస్ ఆల్‌రౌండర్‌కు ఛాన్స్ ఇచ్చే అవకాశాలు ఎక్కువగా కన్పిస్తున్నాయి. ఫాస్ట్ బౌలింగ్ రేసులో ప్రిన్స్ యాదవ్‌తో (Prince Yadav)పాటు ప్రసిద్ధ్ కృష్ణ ఉన్నాడు. కానీ, ప్రసిద్ధ్ ఐర్లాండ్‌పైనే తేలిపోయాడు. ప్రిన్స్ కాస్త మెరుగైన ప్రదర్శన చేశాడు. దీంతో మేనేజ్‌మెంట్ ప్రిన్స్ వైపు మొగ్గు చూపే అవకాశం ఉంది. మరోవైపు బ్యాటర్ కమ్ పేసర్ అయిన సూర్యాంశ్ షెడ్గేని పరిగణనలోకి తీసుకున్నా ఆశ్చర్యపోనక్కర్లేదు. లోయర్ ఆర్డర్‌లో దూకుడుగా బ్యాటింగ్ చేయగలడు. అలాగే నాలుగు ఓవర్ల కోటా లేదా కనీసం రెండు ఓవర్లను సంధించగలడు. మరోవైపు శివమ్ దూబే రూపంలోనూ భారత్‌కు మరొక మీడియం పేసర్ అందుబాటులో ఉన్నాడు. మిగతా బౌలింగ్ యూనిట్ నుంచి పెద్దగా సమస్యల్లేవు. ట్రెంట్ బ్రిడ్జ్ బౌలింగ్‌తోపాటు బ్యాటర్లకూ స్వర్గధామమే. అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగు పెట్టిన వైభవ్ సూర్యవంశీ నుంచి పెద్ద ఇన్నింగ్స్‌ను అభిమానులు ఆశిస్తున్నారు. అందుకు ఇదే సరైన వేదిక అయ్యే అవకాశం ఉంది. కాసేపు క్రీజ్‌లో నిలదొక్కుకుంటే.. భారీ స్కోరు ఖాయమే. ఇషాన్ కిషన్ నుంచి ఇంకాస్త దూకుడును అభిమానులు కోరుకుంటున్నారు. గత మ్యాచ్‌లో శ్రేయస్, తిలక్ వర్మ వేగంగా ఆడటం సానుకూలాంశం. సిరీస్ రేసులో నిలవాలంటే మూడో మ్యాచ్‌లో గెలవడం టీమ్‌ఇండియాకు అత్యంత కీలకం.

అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీ, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), తిలక్ వర్మ, శివమ్ దూబే, అక్షర్ పటేల్, హర్షిత్ రాణా, వరుణ్ చక్రవర్తి, అర్ష్‌దీప్ సింగ్, ప్రిన్స్ యాదవ్/సూర్యాంశ్ హెడ్జే.




# వైభవ్ సూర్యవంశీ కేవలం ట్రైలర్ మాత్రమే చూపించాడు..: అశ్విన్

భారత్ తరఫున జాతీయ జట్టులో అరంగేట్రం అతిపిన్న వయస్కుడిగా వైభవ్ సూర్యవంశీ ఘనత సాధించిన సంగతి తెలిసిందే. కేవలం 15 ఏళ్ల 99 రోజుల వయసులోనే డెబ్యూ చేశాడు. ఇంగ్లాండ్‌పై రెండో టీ20లో 10 బంతుల్లో 14 పరుగులు చేశాడు. విల్ జాక్స్ బౌలింగ్‌లో ముందుకొచ్చి ఆడబోయి స్టంపౌట్ అయి పెవిలియన్‌కు చేరాడు. అయితే, అతడు కేవలం ట్రైలర్ మాత్రమే చూపించాడని భారత మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ వ్యాఖ్యానించాడు. ''జోఫ్రా ఆర్చర్, జోష్ టంగ్ బౌలింగ్‌లో వైభవ్ సూర్యవంశీ దూకుడుగా ఆడటం నాకు బాగా నచ్చింది. వైభవ్ తన ఉద్దేశం ఏంటో ట్రైలర్‌లోనే చెప్పేశాడు. అంతర్జాతీయ వేదికపై ఎలాంటి బెరుకు లేకుండా ఆడాడు. అతడి ముఖంలో ఏమాత్రం భయం, ఒత్తిడి కనిపించలేదు. అతడు వేగంగా ఆడేందుకు మాత్రమే ఇక్కడ ఉన్నాడు. అందులో ఎలాంటి సందేహంలేదు. ఇక్కడ నాకొక ఆసక్తికర విషయం ఏంటంటే.. ఈ కుర్రాడు ఇప్పుడే ప్రయాణాన్ని మొదలుపెట్టాడు. సుదీర్ఘమైన కెరీర్‌గా ఎలా తీసుకెళ్తాడనేది చూడాలి. అయితే, అతడికి ఆ సత్తా ఉంది. వైభవ్‌ను ఎవరితోనూ పోల్చొద్దు. ఫస్ట్ వైభవ్ సూర్యవంశీగానే ఉండనివ్వండి. అంతేకానీ.. రెండో బ్రాడ్‌మన్ లేదా రెండో సచిన్‌ను మాత్రం చేయొద్దు. అతడి జర్నీని చూద్దాం.. నిరంతరం నేర్చుకుంటూ ముందుకు సాగాలని కోరుకుందాం'' అని అశ్విన్ తెలిపాడు. ''టీ20 ప్రపంచ కప్, 2028 లాస్ ఏంజెలెస్ ఒలింపిక్స్‌కు ఇంకా రెండేళ్ల సమయం ఉంది. ఇప్పుడే వైఫల్యాల గురించి ఏమాత్రం కంగారు అవసరం లేదు. మనం విమర్శలను అమ్మితే.. బయట వాటిని కొంటారు.



## హిమతేజ సెంచరీ.. మెదక్ ఫాల్కన్స్ టార్గెట్ 191

టీజీ20 లీగ్ 2026లో ఖమ్మం ఏసెస్ – మెదక్ ఫాల్కన్స్ జట్లు తమ చివరి లీగ్ మ్యాచ్ ఆడుతున్నాయి. టాస్ నెగ్గిన బ్యాటింగ్ ఎంచుకున్న ఖమ్మం ఏసెస్ నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 190 పరుగులు చేసింది. హిమతేజ కొడిమెల (103; 57 బంతుల్లో 11 ఫోర్లు, 4 సిక్స్‌లు) శతకం బాదాడు. ప్రతీక్ రెడ్డి (32; 29 బంతుల్లో 2 ఫోర్లు) ఫర్వాలేదనిపించాడు. మికిల్ జైస్వాల్ (15), వాఫి కచ్చి (14), సీవీ మిలింద్ (14) పరుగులు చేశారు. మెదక్ బౌలర్లలో రవితేజ 2, మధుకర్, అర్జున్ చెరో వికెట్ తీశారు.



టీజీ20 లీగ్‌లో ఖమ్మం ఏసెస్ – మెదక్ ఫాల్కన్స్ జట్లు తమ చివరి లీగ్ మ్యాచ్‌లో బరిలోకి దిగాయి. టాస్ నెగ్గిన ఖమ్మం ఏసెస్ బ్యాటింగ్ ఎంచుకుంది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో ఉన్న ఖమ్మం.. ఇందులో విజయం సాధిస్తే రెండో స్థానంలోకి దూసుకెళ్తుంది. మరోవైపు మెదక్ ఫాల్కన్స్ ఇప్పటికే టోర్నీ నుంచి నిష్క్రమించింది. మెదక్: శ్రంజిత్ రెడ్డి, నమన్ అగర్వాల్, రవి తేజ (కెప్టెన్), సూర్య తేజ, విక్రమ్ నాయక్ గగులోత్, సాయి వరుణ్ ఎర్రమ్, ఇషాన్ శర్మ, అర్జున్ గొర్రవల్లి, శశాంత్ బుద్ధి, కార్తికేయ కాక్, మధుకర్ మన్నె అన్విత ఖమ్మం ఏసెస్: వఫీ కచ్చి, అనంత్ ప్రతీక్ రెడ్డి, జీఎస్‌కే రెడ్డి, హిమతేజ కొడిమెల, మికిల్ జైస్వాల్, చామా మిలింద్ (కెప్టెన్), సహీంద్ర మల్లు, యలమంచిలి హర్షిత్ సాయి, విద్యానంద రెడ్డి, వేద్‌రెడ్డి, షేక్ అజహర్.

## స్వర్ణయుగంలో మహిళా క్రికెట్: ఐసీసీ ఛైర్మన్ జైషా

టీ20 ప్రపంచ కప్ విజేతగా ఆస్ట్రేలియా ఏడోసారి నిలిచింది. ఫైనల్‌లో ఇంగ్లాండ్‌ను చిత్తు చేసింది. ఐసీసీ ఛైర్మన్ జైషా చేతుల మీదుగా ఆసీస్ కెప్టెన్ సోఫీ మోలినెక్స్ కప్పును అందుకొంది. ఈ సందర్భంగా జైషా సోషల్ మీడియా వేదికగా ఆస్ట్రేలియాకు శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా మహిళా క్రికెట్ ఇప్పుడు స్వర్ణయుగంలో ఉందని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా సచిన్ కూడా ఆసీస్‌కు కంగ్రాట్స్ చెబుతూ పోస్టు పెట్టారు. ''క్రికెట్ ఆస్ట్రేలియాకు శుభాకాంక్షలు. ఏడోసారి ఐసీసీ మహిళల టీ20 ప్రపంచ కప్‌ను అందుకొన్నారు. ఫైనల్‌కు చేరుకున్న ఇంగ్లాండ్‌కూ అభినందనలు. మహిళల క్రికెట్‌ను తప్పకుండా ఎందుకు చూడాల్సిందో ఈ టోర్నీ మనకు చెబుతుంది. మహిళా క్రికెట్‌లో పోరాటం, గెలవాలనే తపనను వీక్షించాల్సిందే. ఆరంభం నుంచి చివరి వరకూ శక్తి, పట్టుదల, అద్భుతమైన ప్రతిభ వెలుగులోకి వచ్చాయి.






# వుదయం సినిమా

## 'అమీర్ లోగ్' టీజర్ లాంచ్ ఈవెంట్‌లో వంశీ నందిపాటి



**వుదయం సినిమా :** అవ్వల్ నంబర్ ప్రొడక్షన్స్ ఎల్ఎల్పి బ్యానర్ పై మాధవి రెడ్డి సోమ నిర్మాణంలో రమణా రెడ్డి సోమ దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా 'అమీర్ లోగ్'. ఎంసీ హరి, మనోజ్, శశిధర్ హీరోలుగా నటించిన ఈ చిత్రంలో వేద జలంధర్ , రావణ్ నిట్టూరు, విశ్వేందర్ రెడ్డి, సాయియోగి పలువురు కీలక పాత్రలు పోషించారు. ఈ క్రమంలో నిర్మాత వంశీ నందిపాటి మూవీ టీజర్‌ను రిలీజ్ చేశారు.

## 'లెనిన్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో కింగ్ నాగార్జున




**వుదయం సినిమా :** అఖిల్ అక్కినేని, భాగ్యశ్రీ బోర్సే జంటగా అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో మనం ఎంటర్‌ప్రైజెస్ ఎల్ఎల్పి, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ల పై అక్కినేని నాగార్జున, సూర్యదేవర నాగవంశీ నిర్మించిన చిత్రం 'లెనిన్'. ఈ మూవీకి మురళి కిషోర్ అబ్బూరు దర్శకత్వం వహించారు. ఈ చిత్రాన్ని జూలై 10న వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ రిలీజ్ చేయబోతోన్నారు. ఈ క్రమంలో ఆదివారం నాడు తిరుపతిలో ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా

**కింగ్ నాగార్జున మాట్లాడుతూ ..** 'నందు ముందుగా శ్రీరామపురంలో జరిగే కథ అని చెప్పారు. నాన్న గారు శ్రీరామపురంలో అనే ఊర్లోనే పుట్టారు. నందు చెప్పిన కథ నాకెంతో నచ్చింది. ప్రతీ పాత్రలో రకరకాల కోణాలున్నాయి. సెకండాఫ్‌లో వచ్చే ట్విస్టుల్ని ఎవ్వరూ ఊహించలేరు. ప్రేమ కోసం రాజ్యాలు కూలిపోయాయి.. యుద్ధాలు జరిగాయి.. 'లెనిన్'లోనూ ఓ ప్రేమ కథ ఉంది. భారతి (భాగ్యశ్రీ బోర్సే) కోసం ఎన్ని యుద్ధాలైన చేయొచ్చు. భారతికి ఈ సినిమాకి హార్ట్ బీట్‌లాంటిది. శివాజీ, బ్రహ్మాజీ ఈ చిత్రంలో పాత్రలను పోషించడం ఆనందంగా ఉంది. సునీల్‌తో కలిసి ఎన్నో సినిమాలు చేశాను. 'లెనిన్' మీద ప్రేమతో వీరంతా చాలా కష్టపడ్డారు. మన్ మంచి మ్యూజిక్ ఇచ్చారు. లెనిన్ మాత్రమే కనిపించాడు. లెనిన్ ప్రేమను, పగను ప్రేమిస్తారు.. లెనిన్‌ను ఇంటికి తీసుకు వెళ్తారు. మనందరికీ ఆ దేవుడు వెంకటేశ్వర స్వామి.. ఈ ప్రేక్షక దేవుళ్లు సాక్షిగా చెబుతున్నాను.. జూలై 10 వస్తున్నాం.. మనవాడు కొడుతున్నాడు' అని అన్నారు.

**హీరో అఖిల్ అక్కినేని మాట్లాడుతూ ..** "'లెనిన్'తో నేను మీ (అభిమానులు) ఇంటిలో ఒకడిని అవ్వాలని ప్రయత్నం చేశాను. సీమ బిడ్డ నందు నాకు అద్భుతమైన కథ చెప్పారు. నా జర్నీ, నా పెయిన్ అంతా కూడా ఈ కథలోనే కనిపించింది. అందుకే నేను వెంటనే ఓకే చెప్పాను. వంశీ ఒక్కడే ఈ మూవీని చేయాలని అనుకున్నాడు. కానీ కథ విన్నాక ఇద్దరికీ ఓ పాజిటివ్ వైబ్ వచ్చి నాన్న గారికి చెప్పాం. అందరం కలిసి పని చేద్దామని నిర్ణయించుకున్నాం. లియోన్, నవీన్, తమన్ ఇలా అందరూ మా సినిమా కోసం చాలా కష్టపడ్డారు. భారతిగా భాగ్యశ్రీ బోర్సే చాలా కష్టపడ్డారు. బ్రహ్మాజీ గారు, సునీల్ గారు, శివాజీ గారు ఇలా మేమంతా కలిసి ఓ కుటుంబంలా సినిమా కోసం కష్టపడ్డాం. నేను 'లెనిన్' చిత్రం గురించి ఎక్కువగా మాట్లాడను. జూలై 10న సినిమానే మాట్లాడుతుంది. ఆడియెన్స్ నుంచి రియాక్షన్స్ వచ్చిన తరువాతే నేను మూవీ గురించి మాట్లాడతాను' అని అన్నారు.

## పవర్ ఫుల్ వాయిస్ ఓవర్ ఇచ్చిన ఎన్టీఆర్



**వుదయం సినిమా :** అఖిల్ అక్కినేని హీరోగా అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో మనం ఎంటర్‌ప్రైజెస్ ఎల్ఎల్పి, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించిన 'లెనిన్' మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ 'లెనిన్' కోసం వాయిస్ ఓవర్ ఇచ్చారు. సినిమా కథను, నేపథ్యాన్ని, శ్రీరామపురం గురించి ఎన్టీఆర్ తన గంభీరమైన గాత్రంతో ప్రేక్షకులకు పరిచయం చేయనున్నారు. ఇక థియేటర్లో ఎన్టీఆర్ వాయిస్ ఓవర్‌కి, ఆయన ఇచ్చే ఎలివేషన్స్‌కి బాక్సులు బద్దలయ్యేలా ఉంది. ఎన్టీఆర్ ఇచ్చే ఈ వాయిస్ ఓవర్ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని భావిస్తున్నారు. ఎన్టీఆర్‌కి నాగార్జునతో, అక్కినేని కుటుంబంతో ఎంతో అనుబంధం ఉంది. అందుకే అఖిల్ కోసం ఎన్టీఆర్ ఇలా వాయిస్ ఓవర్ ఇచ్చి 'లెనిన్'కి తన వంతుగా సపోర్ట్ చేశారు.

## లెనిన్ చిత్ర ప్రీరిలీజ్ ఈవెంట్ లో నటుడు శివాజీ



**వుదయం సినిమా :** 'లెనిన్' ట్రైలర్ లాంచ్ కార్యక్రమంలో నటుడు శివాజీ సినిమా గురించి ఎంతో భావోద్వేగంగా మాట్లాడారు. తన సినీ ప్రయాణం అన్నపూర్ణ స్టూడియోస్‌లో నాగార్జున ఇచ్చిన అవకాశంతో ప్రారంభమైందని గుర్తు చేసుకున్నారు. గత మూడు దశాబ్దాలుగా ప్రేక్షకుల ప్రేమతోనే ఈ స్థాయిలో ఉన్నానని, అందుకు నాగార్జునతో పాటు దర్శకుడు వైవీఎస్ చౌదరికి కృతజ్ఞతలు తెలిపారు.

'లెనిన్' తన హృదయానికి చాలా దగ్గరైన సినిమా అని చెప్పిన శివాజీ, ఈ చిత్రంలో పాత్రలు మాత్రమే కనిపిస్తాయని, ఆర్టిస్టులు కనిపించరని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. అఖిల్‌కు ఇది పర్ఫెక్ట్ సినిమా అని, అభిమానులు ఎలాంటి చిత్రాన్ని కోరుకుంటున్నారో అలాంటి సినిమాతో ఆయన ప్రేక్షకుల ముందుకు వస్తున్నారని అన్నారు.'లెనిన్' ఒక సామాజిక మహాభారతంలా ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని, ఈ సినిమా అక్కినేని కుటుంబానికి మరో బ్లాక్‌బస్టర్‌గా నిలుస్తుందని శివాజీ ధీమా వ్యక్తం చేశారు. తాను గతంలో నాగార్జున గారితో, నాగేశ్వరరావు గారితో నటించిన తర్వాత ఇప్పుడు అఖిల్ గారితో కలిసి నటించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. చివరగా జూలై 10న విడుదల కానున్న 'లెనిన్' ఘన విజయం సాధిస్తుందని, "కింగ్ జూనియర్ వస్తున్నాడు" అంటూ తన ప్రసంగాన్ని ముగించారు.

## చెన్నై లవ్ స్టోరీ" మా బ్యానర్‌కు కొత్త గుర్తింపునిస్తుంది



**వుదయం సినిమా :** జర్నలిస్ట్ గా కెరీర్ ప్రారంభించి కల్ట్ ప్రొడ్యూసర్ గా ఎదిగారు ఎస్ కేఎన్. టాక్సీవాలా, బేబి వంటి చిత్రాలు ప్రొడ్యూసర్ గా ఆయన అభిరుచికి నిదర్శనంగా నిలుస్తాయి. రాజీ పడకుండా కథ కోరుకున్నవన్నీ సమకూర్చి సినిమా నిర్మించడమే కాదు ఆ చిత్రాన్ని ప్రేక్షకుల దగ్గరకు తీసుకెళ్లడంలో వినూత్నంగా ఆలోచిస్తుంటారు ఎస్ కేఎన్. స్ట్రాంగ్ కంటెంట్‌తో సినిమాలు చేస్తూ బ్లాక్ బస్టర్స్ అందుకుంటున్న ఈ రైజింగ్ ప్రొడ్యూసర్.. ఇప్పుడు "చెన్నై లవ్ స్టోరీ" సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఈ చిత్రంలో హీరో కిరణ్ అబ్బవరం, శ్రీ గౌరి ప్రియ జంటగా నటించగా అమృత ప్రొడక్షన్స్, మాస్ మూవీ మేకర్స్ బ్యానర్స్ పై ఎస్ కేఎన్, సాయి రాజేష్ నిర్మిస్తున్నారు. సాయి రాజేష్ కథను అందిస్తున్న ఈ చిత్రానికి రవి నంబూరి దర్శకత్వం వహిస్తున్నారు. మెలొడీ బ్రహ్మ మణిశర్మ "చెన్నై లవ్ స్టోరీ" సినిమాకు సంగీతాన్ని అందిస్తున్నారు. ఈ నెల 24న "చెన్నై లవ్ స్టోరీ" సినిమా ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో మూవీ హైలైట్స్ తెలిపారు కల్ట్ ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్. అందుకే ఒక మంచి మూవీతోనే ఆడియెన్స్ ముందుకు రావాలని ఏడాది సమయం తీసుకున్నాం. నేషనల్ అవార్డ్ విన్నర్ సాయి రాజేష్ చెప్పిన ఈ కథ, కథనం బాగా నచ్చాయి. మా కాంబినేషన్‌లోనే ఈ సినిమా ప్రొడ్యూస్ చేయాలని అనుకున్నాం.

## 'నాగబంధం'కు విజయాన్ని ఇచ్చిన ప్రేక్షకులకు

**వుదయం సినిమా :** థియేటర్‌లో కంగా నిర్మించారు. ఈ చిత్రంలో నభా నటేష్, ఐశ్వర్య మీనన్, జగపతిబాబు, మహేష్ మంజ్రేకర్, రిషభ్ సాహ్నీ ఇతర త్నం చేశాం. ఈ ప్రయత్నానికి ఆడియన్స్ అందరూ కూడా థియేటర్‌కు వచ్చి మమ్మల్ని ప్రోత్సహిస్తున్నారు.



ప్రేక్షకుల రియాక్షన్స్ చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది. సినిమా హౌస్‌ఫుల్‌గా రన్ అవుతోంది: థాంక్స్ మీట్‌లో హీరో విరాట్ కర్ణ విరాట్ కర్ణ హీరోగా అభిషేక్ నామా దర్శకత్వంలో రూపొందిన లేటెస్ట్ బ్లాక్ బస్టర్ 'నాగబంధం'. నిక్ స్టూడియోస్ బ్యానర్‌పై కిషోర్ అన్నపురెడ్డి, నిశిత నాగిరెడ్డి ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్ తో ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. కీలక పాత్రల్లో నటించారు. జూలై 3న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదలై ఘన విజయం సాధించి, సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ థాంక్స్ మీట్ నిర్వహించారు. థాంక్స్ మీట్‌లో హీరో విరాట్ కర్ణ మాట్లాడుతూ.. "అందరికీ నమస్కారం. మేమందరం కొత్తవాళ్లం కలిసి ఇంత భారీ బడ్జెట్‌తో ఒక కొత్త ప్రయత్నం చేశాం. కొంతమంది ఆడియన్స్ అనంత పద్మనాభ స్వామి స్క్రీన్ మీద కనిపిస్తుంటే చెప్పులు తీసి సినిమా చూస్తున్నారు. ఈ వారం కూడా బ్రహ్మాండమైన కలెక్షన్స్ వస్తాయని నమ్ముతున్నాను. ముఖ్యంగా మహిళలు, పిల్లలు ఈ సినిమాను చాలా గొప్పగా ఆదరిస్తున్నారు. ఇంత గొప్ప ఆదరణ చూపిస్తున్న ప్రేక్షకులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు.


## 'ఓ..! సుకుమారి' సెన్సార్ పూర్తి- జులై 17న గ్రాండ్ రిలీజ్

**వుదయం సినిమా :** యంగ్ హీరో తిరువీర్, ట్యాలెంటెడ్ హీరోయిన్ ఐశ్వర్య రాజేష్ విలేజ్ ఎంటర్టైనర్ 'ఓ.! సుకుమారి'తో అలరించబోతున్నారు. నూతన దర్శకుడు భరత్ దర్శన్ దర్శకత్వంలో గంగా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై మహేశ్వర రెడ్డి మూలి నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్స్, టీజర్, సాంగ్స్ మంచి రెస్పాన్స్ వచ్చింది. విమర్శకుల ప్రశంసలు పొందిన తొలి సినిమా 'శివం భజే' తర్వాత ఈ బ్యానర్ లో రూపొందుతన్న చిత్రమిది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్స్, టీజర్, సాంగ్స్ మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ సినిమా సెన్సార్ పూర్తిచేసుకుంది. సెన్సార్ బోర్డ్ సర్టిఫికేట్ ఇచ్చింది. వినోదం, ప్రేమ, నవ్వులతో నిండిన ఫ్యామిలీ ఎంటర్టైనర్



## "రోమాంచకం" మూవీ గ్లింప్స్ రిలీజ్

**వుదయం సినిమా :** భద్రకాళీ పిక్చర్స్, డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కాంబోలో భారీ పాన్ ఇండియా బ్లాక్ బస్టర్స్ వచ్చాయి. ఈ కాంబోలో ఒక యంగ్ టీమ్‌తో ఫ్రెష్ లవ్ స్టోరీ మూవీ వస్తోందంటే ప్రేక్షకులు కొత్తదనం ఆశిస్తారు, స్ట్రాంగ్ కంటెంట్ ఎక్స్ పెక్ట్ చేస్తారు. ప్రేక్షకులు కోరుకునే అలాంటి కొత్తదనంతో యూనిక్ లవ్ స్టోరీగా తెరకెక్కుతోంది "రోమాంచకం" సినిమా. ఇప్పటికే రిలీజ్ చేసిన "రోమాంచకం" సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ ఆడియెన్స్ ను అట్రాక్ట్ చేసి మంచి రెస్పాన్స్ తెచ్చుకుంది .ఈ రోజు "రోమాంచకం" సినిమా గ్లింప్స్ రిలీజ్ చేశారు. సుమంత్ ప్రభాస్, అనంతిక జంట కెమిస్ట్రీ ఈ సినిమాకు హైలైట్ గా నిలుస్తోంది.



**వుదయం సినిమా :** రుత్విక్ నటన చాలా ఎక్స్‌పీరియెన్స్ ఉన్న యాక్టర్ చేసినట్లుగా అనిపిస్తోంది: ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో మైత్రి మూవీ మేకర్స్ నిర్మాత రవిశంకర్ రుత్విక్, విశాఖ ధిమాన్ 'రాజా ది రాజా' అద్భుతమైన థియేట్రికల్ ట్రైలర్ లాంచ్రుత్విక్, విశాఖ ధిమాన్ జంటగా నటించిన 'రాజా ది రాజా' చిత్రం థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. అనిల్ బోయిడపు దర్శకత్వంలో రూపొందిన ఈ పీరియాడిక్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్, ప్రేమ, వినోదం, యూత్ కు సంబంధించిన భావోద్వేగాల కలయికతో ఆకట్టుకోనుంది. ఈ సినిమా జూలై 17న ప్రేక్షకుల ముందుకు రానుంది. మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ డిస్ట్రిబ్యూషన్ రైట్స్ దక్కించుకోవడం ద్వారా, సినిమా భారీ స్థాయిలో ప్రేక్షకుల ముందుకు రానుంది. దర్శకుడు అన్నిల్ బోయిడాపు పునర్జన్మ, ప్రేమ, ఎమోషన్‌లను కలిపి రెండు కాలాల మధ్య కథను ఆసక్తికరంగా నడిపించిన తీరు బాగుంది. రొమాన్స్, మిస్టరీ, ఎంటర్టైన్‌మెంట్, ఎమోషన్స్‌తో కూడిన ప్రయాణాన్ని సినిమా అందించబోతుందనే విషయం ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. ఈ ట్రైలర్ చూస్తుంటే ఇది మొత్తం ఒక టీమ్ ఎఫర్ట్‌లా అనిపించింది. నిహారిక గారు తన తొలి సినిమాకి ఎక్కడా క్వాలిటీలో రాజీపడలేదు. ట్రైలర్ చూసిన తర్వాత టీమ్ అంతా చాలా మంచి సినిమా చేశారనే ఫీలింగ్ కలిగింది. తప్పకుండా జూలై 17న అందరం థియేటర్లలో ఈ సినిమా చూద్దాం."

## 'రాజా ది రాజా' ట్రైలర్ గ్రాండ్ విజువల్స్ తో అద్భుతంగా ఉంది



Printed, Published & Owned by Sirikonda Maria, Ashish Publications H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 4-1-47, Kothur Janda, Hanmakonda, Warangal Urban - 506001, Telangana.
Editor : Sirikonda Maria, RNI No. TELTEL/2015/65064, E-mail : voodayam2007@gmail.com, Cell : 9247698676.